ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM


హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

16-2-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 16 పేజీలు: 10+4 వెల: 6.50


మేడారం జాతరకు 6 వేల ఆర్టీసీ బస్సులు 6లో

28న లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్? 7లో



## కాళేశ్వరం ఆయకట్టు ఓ

# మహా కనికట్టు

### కంట్రాక్టర్లకు ప్రయోజనంకోసం అధికంగా చెల్లింపులు

మోటార్ పంపులకు రూ.5,525.75 కోట్లు అధిక వ్యయం

87వేల కోట్లు సమకూర్చిన బ్యాంకు కన్సార్షియంపై చర్యలకు సిఫార్సు

ఒక ఎకరా నీటి కోసం రూ.46,364 కరెంటు ఖర్చు

రాష్ట్ర రోజువారీ విద్యుత్ వినియోగం కంటే ఎక్కువ విద్యుత్ కాళేశ్వరానికి ఎలాసాధ్యం?

ప్రాజెక్టు అక్రమాలపై కడిగేసిన 'కాగ్'



ఈ ఇంజనీరింగ్ పనులు నిరర్థకం 7లో

యేటా విద్యుత్ ఛార్జీలకే రూ. 10 వేల కోట్లు

**హైదరాబాద్,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఒక కనికట్టుగా మారింది. ఆయకట్టు నుంచి మొదలు కొని ప్రాజెక్టు ప్రయోజనం విలువలు ఎక్కువ చూపి ఎండమావిలో నీళ్ళ తాగించి గుండెమంటలు ఆర్చుకొనేలా చేశారు. కరువు కాటకాలకు సర్వరోగ నివారణిగా కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ చూపుతూ ప్రజాధనంను కాంట్రాక్టర్లతో కలిసి కొల్లగొట్టారని కంట్రోలర్ అండ్ ఆడిట్ జనరల్ ఇచ్చిన నివేదిక చూస్తే అర్థం అవుతోంది. ఆయకట్టు విస్తీర్ణం, మత్స్యసంపద, పరిశ్రమలనీరు నుండి వచ్చే ఆదాయం ఎక్కువగా చూపి లాభదాయం కానీ ప్రాజెక్టును పాడిఆవుగా చూపారు. కాళేశ్వరం ప్రాజెక్టు రైతులు ప్రయోజనంకంటే కాంట్రాక్టర్లకు అనుచితప్రయోజనం కల్పించేందుకు రూ.63,355 కోట్ల నుంచి 1,02, 267 కోట్లకు వ్యయాలను పెంచి నిర్మించడం జరగిందని తెలంగాణ శాసనసభలో గురువారం >>2

'సంక్షేమం'పై ఖర్చు నామమాత్రమే 7లో

'ఆసరా'లో లోపాలు, అనర్హులకు పింఛన్లు



# 'ఎన్నికల బాండ్లు' రాజ్యాంగ విరుద్ధం

మార్చినెలాఖరుకల్లా తీసుకున్న మొత్తాలు తిరిగి ఇచ్చేయాలి

ఎన్నికల సంఘం మొత్తం వివరాలు వెల్లడించాలి: సుప్రీం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్ల చెల్లుబాటుపై సుప్రీంకోర్టు గురువారం సంచలన తీర్పు వెలువరించింది. ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. ఎన్నికల బాండ్ల జారీని భారతీయ స్టేట్‌బ్యాంకు తక్షణమే నిలిపివేయాలని సర్వోన్నత న్యాయ స్థానం ఆదేశించింది.ఈ మేరకు సిజెఐ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఏకగ్రీవ తీర్పునిచ్చింది. ఎటువంటి వివరాలు తెలియని ఎన్నికల బాండ్లను స్వీకరించడం >>2

# గురుకుల స్కూళ్లన్నీ ఒకేచోట

### 20 ఎకరాల్లో అతిపెద్ద క్యాంపస్



గురువారం హైదరాబాద్‌లో నియామక పత్రాలు అందజేస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రులు కోమటిరెడ్డి, పొన్నం ప్రభాకర్, సలహాదారు షబ్బీర్ అలీ

కొడంగల్‌లో పైలట్ ప్రాజెక్టుగా ఏర్పాటు

త్వరలో మెగా డిఎస్సీ నియామకాలు

70 రోజుల్లో 25వేల నియామకాలు చేపట్టాం

హరీష్‌రావు మరో ఔరంగజేబులా ఉన్నాడు

గురుకుల టీచర్లకు నియామక పత్రాలను అందజేసిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి15:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగ నియామకాలపై దృష్టి సారించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఉద్యోగ నియామకాల విషయంలో పదేళ్లు బిఆర్ఎస్ నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. నూతనంగా ఎంపికైన ప్రభుత్వ గురుకుల >>2

రాష్ట్రంలో 26 మంది డిఎస్పీల బదిలీ 2లో






# వడ్డీలు కట్టడానికే ఈ తిప్పలు

పన్నులు వేయకుండానే ఆదాయ మార్గాలు అన్వేషిస్తున్నాం

యేడాది పొడవునా ఉద్యోగ జాతరలు

ఎస్సీ రిజర్వేషన్లు 18 శాతం పెంపుపై త్వరలో నిర్ణయం

డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ఫిబ్రవరి 15 , ప్రభాతవార్త:** గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వాకానికి రాష్ట్రంఅప్పులపాలైందని, తీసుకున్న అప్పులపై వడ్డీలు కట్టేందుకే మళ్లీ అప్పులు చేయాల్సి వస్తోందని, ఎఫ్ఆర్‌బిఎం పరిధిలోనే అప్పులు తీసుకుంటామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టంచేశారు. పన్నులు వేయకుండానే ద్రవ్యలోటును భర్తీ చేసుకోనడంతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆదాయ మార్గాలను సాధించడం ఎలా అనే విషయాన్ని ఆలోచిస్తున్నామని వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకునేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. తమ ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి ఒంటెద్దు పోకడలు ఉండవని, పారదర్శకంగా , వాస్తవిక దృక్పథంతో ప్రజలకు జవాబుదారీ తనంతో వ్యవహరిస్తుందని భరోసా ఇచ్చారు. ఎస్సి రిజర్వేషన్లు 18 శాతానికి పెంచే విషయం త్వరలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. 2 లక్షల ఉద్యోగ నియామకాలకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. 2023- 24 కి ఆర్థికి సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టిన ఓటార్ అకౌంట్ బడ్జెట్‌పై జరిగిన చర్చ సందర్భంగా బిఆర్ఎస్, ఎంఐఎం,బిజేపి, సిపిఐ సభ్యులు అడిగిన ప్రశ్నలకు భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. దేశం, రాష్ట్రం బాగుండాలని, సమాఖ్య స్ఫూర్తిని కాపాడడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆ దిశలోనే కార్యక్రమాలు చేపడుతాయని చెప్పారు.బడ్జెట్‌లో 3.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు నిధులు కేటాయించామని, అవసరమనుకుంటే 5 లక్షల ఇళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఇళ్ల కేటాయింపులో రాజకీయాలుండవని కూడా డిప్యూటి సిఎం స్పష్టంచేశారు.ప్రతి పక్షానికి నిధులు ఇచ్చినా..,ఇది మా రాష్ట్రమే కదా! అని వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా 2 లక్షల ఉద్యోగాల భర్తీకి కట్టుబడి ఉన్నామని, టిఎస్‌పిఎస్సిని ప్రక్షాళన చేశామని, త్వరలో >>2

## రాజ్యసభకు రేణుక, అనిల్, వద్దిరాజు నామినేషన్లు దాఖలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి15:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రేణుకాచౌదరి,అనిల్‌కుమార్ యాదవ్‌లు రాజ్యసభకు గురువారం మధ్యాహ్నం నామినేషన్ దాఖలు చేశారు. టిపిసిసి చీఫ్,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి ఉపేందర్‌రెడ్డికి నామినేషన్ పత్రాలు అందజేశారు.మూడు సెట్లుగా నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు తదితరులు హాజరయ్యారు. మరోవైపు కాంగ్రెస్ అభ్యర్థుల కంటే ముందు ఉదయం బిఆర్ఎస్ అభ్యర్థిగా వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభ ఎన్నికకు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావులతో పాటు పలువురు >>2



ఢిల్లీ పరిసరాల్లో భారీ ఎత్తున ఆందోళన చేస్తున్న రైతులు 2లో

# రైతుల ఆందోళన ఉధృతం

పంజాబ్, హర్యానాలో ఇంటర్నెట్ సేవలు నిలిపివేత

బాష్పవాయుగోళాలు, రబ్బరు బుల్లెట్లు ప్రయోగిస్తున్న పోలీసులు

హర్యానాలో రైతులతో ముగ్గురు కేంద్రమంత్రుల చర్చలు



ఖతార్‌లోని దోహాలో ప్రధాని మోదీ భద్రతా దళాల నుంచి గౌరవవందనం స్వీకరిస్తున్న దృశ్యం

# గురుకుల స్కూళ్లన్నీ ఒకేచోట

>> ఉపాధ్యాయులకు ఎల్బీ స్టేడియంలో గురువారంనాడు నియామక పత్రాలను ఆయన అంద జేశారు. ఉద్యోగ నియామకాలు చేపట్టకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. 'బిఆర్ఎస్ కుటుంబం ఉద్యోగాలు ఊడగొట్టినందుకే మీకు ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. 30లక్షల మంది నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం నియామకాలు చేపడుతున్నామని, యుపిఎస్సీ తరహాలో టిఎస్‌పిఎస్సీలో నియామకాలు చేపట్టేలని నిర్ణయించామన్నారు. మా ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుంటే, మామా అల్లుళ్లు మమ్మల్ని తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నారన్నారు. గత ప్రభుత్వ అన్యాయాలను ప్రజలు గుర్తించి బిఆర్ఎస్‌ను గద్దె దించారు. 3650 రోజులు అధికారంలో ఉన్న కెసిఆర్కు ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు సమయం దొరకలేదన్నారు. దోచుకున్నది.... దాచుకోవడంపైనే దృష్టి పెట్టారన్నారు. మేడిగడ్డ పేక మేడలా కూలిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. సాగునీటి ప్రాజెక్టులపై రూ.1.81లక్షల కోట్లు ఖర్చు పెట్టారని. లక్ష ఎకరాలకు కూడా నీళ్లివ్వలేదన్నారు. కాగ్ నివేదికను సభలో పెట్టామని, ప్రాజెక్టులపై చర్చ పెడితే అసెంబ్లీకి రాకుండా పారిపోయారన్నారు. నువ్వు రాజీనామా చేయ్ తాను చేసి చూపిస్తానంటున్నారు హరీశ్‌రావు అంటున్నారని, హరీశ్‌రావును చూస్తుంటే ఆయన మరో బౌరంగజేబులా కనిపిస్తున్నారని, అధికారం కోసం సొంత వాళ్లనైనా కర్కశంగా ప్రవర్తించిన చరిత్ర ఔరంగజేబుది అని గుర్తు చేశారు. పదేళ్ల మంత్రిగా ఉండి హరీశ్‌రావు ఏం చేశారు? అని ప్రశ్నించారు. త్వరలో గ్రూప్-1 పరీక్ష నిర్వహిస్తామని, ఉద్యోగ నియామకాల చిక్కుముడులు విప్పుతున్నామన్నారు. అధికారం చేపట్టిన 70 రోజుల్లోనే 25వేల ఉద్యోగ నియామకాలు చేపట్టాం, ఇది మీకళ్లకు కనిపించడంలేదా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం విద్యపై ఖర్చు చేసింది కేవలం 6శాతం మాత్రమే. దాన్ని 10 నుంచి 12 శాతానికి పెంచి గురుకుల పాఠశాలలను బలోపేతం చేస్తామని సిఎం తెలిపారు. ప్రాజెక్టుల విషయంలో తన సలహాలు తీసుకోవాలని కెసిఆర్ చెబుతున్నారని, అందుకు ఆయన సలహాలు తీసుకోవాలని అసెంబ్లీకి రమ్మని చెబుతున్నామని సిఎం పేర్కొన్నారు. మేడిగడ్డపై చర్చకు అసెంబ్లీకి రమ్మంటే రాకుండా పారిపోయింద్రు, కెసిఆర్ దశ బాగోలేకనే ఫాంహౌస్‌కు వెళ్లాల్సి వచ్చిందని, దశ బాగుంటే ఏకతో పనిలేదన్నారు.

బిఆర్ఎస్ పాలనలో తండాలు, మారుమూల ప్రాంతాల్లో ఉన్న 6,450 సింగిల్ టీచర్ పాఠశాలలు మూసేసారన్నారు. పేదలకు విద్యను దూరం చేయాలనే కుట్రతోనే గత ప్రభుత్వం పాఠశాలలు మూసేసిందన్నారు. ఆరునెలలు పైగా పాఠశాల హేతుబద్దీకరణ పేరుతో కెసిఆర్ మూసేశారని, అన్ని పాఠశాలను మళ్లీ తెరిపిస్తామని, త్వరలో మెగా డిఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టి పేదలకు విద్య అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

గురుకుల పాఠశాలలన్నీ ఒకే గొడుకు కిందకు తీసుకొస్తామన్నారు. 20 ఎకరాల్లో ఒకే క్యాంపస్‌లో అన్ని రకాల గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. ఒకే క్యాంపస్‌లో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ గురుకులాలు ఉండేలా ఏర్పాటు చేస్తామని, కొడంగల్‌లో దీన్ని పైలట్ ప్రాజెక్టుగా చేపడుతున్నామన్నారు. ఈ మోడల్‌ను అన్ని నియోజకవర్గాల్లో ఆచరణలోకి తీసుకొస్తామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో ఇందుకు కావాల్సి న స్థలాలను సేకరించాలని అధికారులకు ఆదేశిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి పేదవాడికి విద్యనుహక్కుగా మార్చిందే కాంగ్రెస్ పార్టీనే అని తెలిపారు. కెసిఆర్ రూ.వేల కోట్ల ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు పెట్టారని, వనపర్తిలో ఫీజులు కట్టలేక విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్,సిఎస్ శాంతికుమారి,ప్రభుత్వ సలహాదారు షబ్బీఆర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆందోళన ఉధృతం

## బాష్పవాయుగోళాలు, రబ్బరు బుల్లెట్లు ప్రయోగిస్తున్న పోలీసులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** ఢిల్లీ సరిహద్దుల్లోకి చేరుకున్న రైతులు తమ ఆందోళనను మరింత ఉధృతంచేస్తున్నారు. కనీస మద్దతు ధరపై చట్టబద్ధత కల్పించాలని ప్రధాన డిమాండ్‌తో పాటు ఉద్యమంలో రైతులపై పెట్టి నకేసులు ఎత్తివేయాలని, అలాగే పంజాబ్, హర్యానా రాష్ట్రాల రైతులపై పెడుతున్న దగ్గరకేసులు ఎత్తివేయాలన్న డిమాండ్లతో రైతులు పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లనుంచి భారీ సంఖ్యలో ఢిల్లీశివార్లకు చేరుకుంటున్నారు. వీరందరిని ఎక్కడికక్కడ కట్టడిచేస్తూ ఢిల్లీపోలీసులు భారీ ఎత్తున బారికేడ్లు ఏర్పాటుచేసినా రైతులు అవేమీ లక్ష్యపెట్టడంలేదు. ఇదిలా ఉంటే తాజాగా ఢిల్లీ చల్లోకు మద్దతుగా పంజాబ్‌లో రైతులు రైలు పట్టాలపై కూర్చుని నిరసనలు తెలిపారు. దీనితో రెండురోజులు రద్దుచేసి మారే ఆరింటిని దారిమళ్లించినట్లు అంబాలా రైల్వే డివిజన్ అధికారులుప్రకటించారు. అలాగే టోల్‌ప్లాజాలవద్దకూడా రైతులు ఆందోళనలు చేపట్టారు. దీనితో టోల్ వసూళ్లకేంద్రాలవద్ద భారీ ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ స్తంభనతో రహదారులు అస్తవ్యస్తంగా మారాయి. ఇప్పటికే హర్యానాప్రభుత్వం ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది. ఇదిలా ఉంటే ఢిల్లీ మార్చ్ కొనసాగుతుండగానే కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాల నేతలతో మూడోదశ చర్చలకు సిద్ధం అయ్యారు. నిరసనల రైతుసంఘాల నాయకులతో కేంద్ర మంత్రులు అర్జున్‌ముండా, పియూష్‌గోయల్, నిత్యానంద్ రాయ్‌లు గురువారం చర్చలుజరిపారు. మా డిమాండ్లు నెరవేరేంతవరకు వెళ్లుమన్నారని నిలి పివేసే ఆలోచన లేదని రైతునేతలుప్రకటించారు. ఇనుప ముళ్లకంచె లను ఏర్పాటుచేసినా వాటిని తొలగించేందుకు రైతులు ప్రయత్నించారు. దీనితో వారిపై పోలీసులు బాష్పవా యుగోళాలు, రబ్బరు బుల్లెట్లను ప్రయోగించారు. ఆందోళన క్రమంలో కేంద్ర మంత్రులు ఛండీగఢ్‌లో రైతు నేతలతో చర్చలు జరుపుతున్నారు. కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ ప్రధాన కారనయదర్శి శర్వాన్‌సింగ్ పసంధేర్ మాట్లాడుతూ కేంద్రం తమ డిమాం డ్లను అంగీకరించాలని, లేదంటే శాంతియుత నిరసనకు అనుమతించాలని డిమాండ్‌చేసారు.

# ఆయకట్టు ఓ మహా కనికట్టు

>> ప్రవేశపెట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వహణపై కాగ్‌ఆడిట్ నివేదిక వెల్లడించింది. కాళేశ్వరం నిర్మాణ వ్యయాలు పొరధరతో వేశామని రూ.81,911.01 కోట్ల అంచనా వ్యయాలతో కేంద్ర జలసంఘానికి సమర్పించింది. తెలంగాణ ప్రభుత్వం ప్రాజెక్టు అంతటికి కలిపి పరిపాలన అనుమతులు ఇవ్వకుండా ఒక్కొపనికి విడివిడిగా అనుమతులు ఇవ్వడం వల్ల ప్రాజెక్టు వ్యయం రూ 1,02,267.99కోట్లు పెరిగింది.కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు 73 పరిపాలన అనుమతులు ఇచ్చారు. ఇంకా చేపట్టాల్సిన పనులు, మిగిలిన భూసేకరణ,పునరావాసం, నిర్మాణసమయంలో చెల్లించాల్సిన వడ్డీలు మొదలైన వాటిని కూడా పరిగణలోకి తీసుకుంటే కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం రూ. 1,47,427.41 కోట్లకు మించిపోయే అవకాశం ఉందని కాగ్ నివేదిక పేర్కొంది. సాగునీటిపై అయ్యే మూలధన వ్యయం ఒక్కో ఎకరానికి రూ.6.42 లక్షల అవుతుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల కలిగే లాభాలను గోరంతలు కొండంతలు చేసి చూపారని కాగ్ ఆందోళన వ్యక్తం చేసింది. ఒక టిఎంసి నీటిని పదిలేల ఎకరాలకు మాత్రమే ఉపయోగించగలమని రాష్ట్రంలోని ఇతర ప్రాజెక్టుల ఆయకట్టు పారకం గణాంకాలు వివరిస్తుంటే కాళేశ్వరం ప్రాజెక్టు ఒక టిఎంసి నీటితో 17,668 ఎకరాలకు ఆయకట్టు కల్పించగలమనే కనికట్టు ను ఆనాటి తెలంగాణ ప్రభుత్వం ప్రదర్శించింది. ఈ ప్రాజెక్టు కింద కేటాయించిన 169 టిఎంసిల నీరు వానాకాలంకు మాత్రమే ఉపయోగపడుతాయని యాసంగి సాగుకు నీరు అందకపోవచ్చుని కాగ్ అభిప్రాయ పడింది. విద్యుత్ ధరలు కూడా తగ్గించి చూపారు. ఈ ప్రాజెక్టుకు ఉపయోగించిచే విద్యుత్ ధర యూనిట్‌కు 6.40 రూపాయలు ఉండగా మూడు రూపాయలకు యూనిట్ ధరగా పేర్కొన్నారు.ప్రభుత్వం చూపిన రూ.81,911.01 కోట్ల వ్యయంతో కాళేశ్వరం లిఫ్ట్ఇరిగేషన్ ప్రాజెక్టు "ప్రయోజన-వ్యయ" నిష్పత్తి 0.75గా( ప్రభుత్వం ప్రయోజన-వ్యయనిష్పత్తి 1.51గా చూపింది) నమోదైంది.కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభం నుంచి లాభదాయకం కాదని సూచిస్తోంది. తాజాగా పెరిగిన ప్రాజెక్టు అంచనా వ్యయం 1,47,427.41 కోట్ల రూపాయలు పరిగణలోకి తీసుకొంటే ప్రయోజన-వ్యయ నిష్పత్తి 0.52గా తేలింది. అంటే ఈ ప్రాజెక్టుపై పెట్టిన ప్రతి రూపాయలో కేవలంలో 52పైసల విలువ కలిగే లబ్ధి కలుగుతుంది. విద్యుత్ విషయం కొస్తే వానాకాలంలో పంపులన్నీ ఒకేసారి నడిస్తే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రోజువారి విద్యుత్‌సగటు విద్యుత్ వాడకం 196.06 మిలియన్ యూనిట్ల కంటే అధికంగా 203.2 మిలియన్ యూనిట్లు విద్యుత్‌ఛక్తి అవసరం అవుతుంది. కాళేశ్వరంకు లిఫ్ట్ ఇరిగేషన్ కరెంటు చార్జీలు ఏటా రూ. 10374.56 చెల్లించాలి. అదనంగా వార్షిక నిర్వహణ ఖర్చులు మరో 272.70 కోట్ల రూపాలయు అధనంగా చెల్లించుకోవాలి అంటే ప్రాజెక్టు కరెంటు వినియోగం,నిర్వహణ ఖర్చులు కలిపి 10,674.26కోట్లు ఖర్చుచేస్తే కానీ నీళ్ళు ఎత్తిపోయడం సాధ్యం కాదు. ఇది కాకుండా ప్రాజెక్టు తరుగుదలను ఏటా రూ.2,272.70 కోట్లుగా నిర్ధారించారు. డిపిఆర్‌లో సాగునీటి కోసం ఎలాంటి రుసుము వసూలు చేయమని పేర్కొన్నారు. అంటే పారిశ్రామిక నీరు, తాగునీరు, మత్స్యసంపద ఆదాయం నుంచి వచ్చే ఆదాయం నుంచి నిర్వహణ ఖర్చులు ఋణాల అప్పులు చెల్లించాల్సి వుంటుంది. అయితే అది కూడా వాస్తవానికి భిన్నంగా ఎక్కు చేసి చూపడంతో అలాంటి ఆదాయం చాలా తక్కువగా వస్తుంది. ప్రాజెక్టు మొత్తం భారం కాళేశ్వరం లిఫ్ట్ఇరిగేషన్ స్కీమ్ కార్పొరేషన్ మాత్రమే భరించాల్సి వుంటుంది. బాహుబలి మోటర్ల ధరను అధికంగా చేసి రూ.5,525.75 కోట్లకు అధిక చెల్లింపులు జరిపారని కాగ్‌పేర్కొంది. కాళేశ్వరం అంచనాలో 17,653.71 పంపులు,మోటార్ల, అనుబంధ పరికారల కోసం 17,653.71 కోట్లు మొత్తాలను చేర్చింది. మెస్సర్స్ భారత్‌హెవి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ నుంచి వాస్తవ ధర పరిశీలించగా రూ.1,686.59 కోట్లు ఉండే మోటార్లకు 7,212.34 కోట్లు ధర చెలించారు గుత్తేదారులకు రూ2,684.73 కోట్లు అనుచిత లబ్ధి కలిగించారని కాగ్ ఆక్షేపించారు. ఒప్పొందాలు పూర్తి అయిన తరువాత ధరలుసదర్దుబాటు చేసినివారించదగని ఖర్చునురూ.1342.48కోట్లకు చెల్లింపు లు చేశారు గుత్తేదారులకు 612.51 అదనపు ప్రయోజనం ఇతర పరిరకాలలోకలిగించార అదేవిధంగా బ్యాంకులు రుణాలు మంజూరు చేయడం వెనుక ఉన్న మతలబు ప్రశ్నించింది. ఆక్షేపించింది.







గురువారం హైదరాబాద్‌లో రాజ్యసభ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేసిన రేణుక, అనిల్, వద్దిరాజు. చిత్రంలో సిఎం రేవంత్, మంత్రులు తుమ్మల, మాజీ మంత్రి కెటిఆర్ తదితరులు

## రాజ్యసభకు రేణుక, అనిల్, వద్దిరాజు నామినేషన్లు దాఖలు

>> బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు,నేతలు పాల్గొన్నారు. గురువారం నామినేషన్ల దాఖలు గడువు ముగిసింది. 16న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. 20వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుంది. ముగ్గురు అభ్యర్థులకు మించి పోటీ ఉన్న పక్షంలో 27న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ ఉంటుంది. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఫలితాలు ఉంటాయి. ఖాళీ అయిన 3రాజ్యసభ స్థానాలకు అసెంబ్లీలో ఎమ్మెల్యేల సంఖ్య ఆధారంగా కాంగ్రెస్ 2, బిఆర్ఎస్ ఒకస్థానం గెలుచుకోనున్నాయి. కాగా,శ్రమజీవి పార్టీజాజుల భాస్కర్, భోజరాజు కోయాల్కర్, ఇండిపెండెంట్ అభ్యర్థిగా కిరణ్ రాథోడ్ కూడా నామినేషన్ వేశారు.

# వడ్డీలు కట్టడానికే ఈ తిప్పలు

>> నోటిఫికేషన్లు విడుదల చేస్తామని, ఏడాది పొడవునా ఉద్యోగ నియామకాలు ఉంటాయని కాంగ్రెస్ సభ్యుల హర్షధ్వానాల మధ్య భట్టి విక్రమార్క ప్రకటించారు. 6 గ్యారంటీలలో భాగంగా ఇప్పటికే రెండు గ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తున్నామని, మిగతా గ్యారంటీలను కూడా త్వరలో అమలు చేస్తామని, ఈ కార్యక్రమాలకు గానూ బడ్జెట్‌లో రూ.53,196 కోట్లు కేటాయించామని చెప్పారు. పూర్తి స్థాయి బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు పెరుగుతాయని బిఆర్ఎస్ సీనియర్ సభ్యుడు కడియం శ్రీహరి లేవనెత్తిన అంశంపై మంత్రి వివరణ ఇచ్చారు గ్రామసభల ద్వారా గ్యారంటీలకు దరఖాస్తులు తీసుకున్నామని, త్వరలో ఇంటింటికి వెళ్లి వివరాలు తెలుసుకుని వాటి అమలుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.మెట్రో రైలును ఎంజిబిఎస్ నుంచి పాతబస్తీ వరకు పొడిగింపుపై సిఎం ఎ రేవంత్‌రెడ్డితో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అదే విధంగా 2018-19 ఆర్థిక సంవత్సరం నుంచి ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ విద్యార్థుల ఫీజులు రీయింబర్స్ మెంట్ చేయలేదని ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని దశలవారిగా చెల్లిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఫీజులు చెల్లించనందున విద్యాసంస్థలు ఒరిజినల్ సర్టిఫికెట్లను ఇవ్వక పోవడంతో ఉండే బాధ చెప్పలేమని, గత ప్రభుత్వం ఫీజు రియింబర్స్ చేయకపోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు. ఉద్యోగం చేసే భార్య, భర్తలను (స్పౌజ్ )బదిలీలను చేసే విషయం పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. బజార్‌ఘట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో చనిపోయిన వారికి రూ. 5 లక్షల పరిహారాన్ని త్వరలో చెల్లిస్తామని ఎంఐఎం పక్ష నాయకుడు అక్బరుద్దీన్ ఓవైసీ కోరిన మీదట హామీ ఇచ్చారు.

ధరణి పోర్టల్ రాష్ట్రానికి గుదిబండగా మారిందని, అని ఉంచితే నష్టమేనని, లేదా సరిచేయనపోతే కూడా నష్టమేనని భట్టి విక్రమార్క ఆందోళన వ్యక్తం చేశారు. ధరణి పోర్టల్‌ను ప్రక్షాళన చేసేందుకు ఇప్పటికే నిపుణులతో కమిటీని వేశామని ఆ కమిటీ నివేదిక తర్వాత మార్పులు చేర్పులపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. విద్య, వైద్యరంగాలకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, విద్యా సంస్థలకు పక్కా భవనాలను నిర్మించే విషయమై చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ (డిడిఆర్‌సి ) లు గత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో ఉండేవని, కెసిఆర్ సర్కార్ వచ్చిన తర్వాత తీసివేసిందని, డిడిఆర్‌సిల ఏర్పాటును ప్రభుత్వం పరిశీలిస్తుందని అన్నారు.

## 'ఎన్నికల బాండ్లు' రాజ్యాంగ విరుద్ధం

>> అంటే సమాచారహక్కును ఉల్లంఘించడమేనని ధర్మాసనం తెలిపింది. నల్లధనాన్ని అరికట్టేందుకు ఇదొక్కటే మార్గం కాదని, ఆ కారణంతో సహ చట్టాన్ని ఉల్లంఘించడం సమంజసం కాదని అభిప్రాయపడింది. విరాళాలు ఇచ్చిన పేర్లు రహస్యంగా ఉంచడం తగదని, ఇది ఆదాయపు పన్ను చట్టాన్ని కూడా ఉల్లంఘించినట్లు అవుతుందని అవుతుందని ధర్మాసనం తెలిపింది. సంస్థల నుంచి అపరిమిత రాజకీయ విరాళాలను అనుమతించే 'కంపెనీల చట్టం'లో చేసిన సవరణలు ఏకపక్షంగా, రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని, కంపెనీలు ఇచ్చే విరాళాలు పూర్తిగా క్విడ్ ప్రోకో ప్రయోజనాలకు అనుకూలంగా ఉండడంతో పారదర్శకత లోపించిందని, అందువల్ల ఎన్నికల బాండ్ల ద్వారా వచ్చే విరాళాలను తప్పనిసరిగా బహిర్గతం చేయాల్సిందేనని స్పష్టం చేసింది. 2019 ఏప్రిల్ 12 నుంచి ఇప్పటి వరకు రాజకీయ పార్టీలకు వచ్చిన ఎన్నికల బాండ్ల వివరాలను మార్చి 6వ తేదీలోగా కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించాలని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు సుప్రీం ఆదేశాలు జారీచేసింది. మార్చి 13లోగా ఆ వివరాలను వెబ్‌సైట్‌లో ప్రచురించాలని ఈసీని ఆదేశించింది. రాజకీయ పార్టీలకు అందే నిధుల్లో పారదర్శకత తీసుకువచ్చే ప్రయత్నాల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని 2018 జనవరి 2న అమల్లోకి తెచ్చింది. ఈ పథకాన్ని సవాల్ చేస్తూ ఎడిఆర్, కాంగ్రెస్ నాయకురాలు జయా ఠాకూర్, సిపిఎం, మరో పిటిషనర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. 2024 సార్వత్రిక ఎన్నికల కోసం ఎన్నికల బాండ్లను విజ్ఞప్తిని సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఈ క్రమంలోనే గతేడాది అక్టోబరులో విచారణ జరిపిన న్యాయస్థానం అప్పుడు రిజర్వుచేసిన తీర్పును తాజాగా గురువారం వెలువరించింది. ఎన్నికల బాండ్లు ఒక ప్రామిసరీ నోట్ లాంటివి. ఇవి స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో లభ్యం అవుతాయి. వ్యక్తులు, కంపెనీలు వీటిని కొనుగోలు చేయవచ్చు. అలా కొనుగోలు చేసిన వాటిని నచ్చిన రాజకీయ పార్టీలకు విరాళంగా ఇవ్వొచ్చు. రాజకీయ పార్టీలు తమకు వచ్చిన బాండ్లను నగదుగా మార్చుకొని పార్టీ కార్యక్రమాల కోసం వినియోగించుకుంటాయి. రాజకీయ పార్టీల విరాళాల విషయంలో పారదర్శకత తీసుకురావాలనే ఉద్దేశంతో కేంద్రంలోని అధికార బిజెపి ప్రభుత్వం 2018లో ఈ ఎన్నికల బాండ్ల పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. అంతేకాకుండా రాజకీయ పార్టీలు తాము స్వీకరించిన విరాళాల గురించి బహిర్గతం చేయాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం ఆర్థిక చట్టం-2017లో సవరణలు చేసింది. దాంతో ఎన్నికల బాండ్ల విధానంలో పారదర్శకత లోపించిందవిమర్శలు వెల్లువెత్తాయి. సార్వత్రిక ఎన్నికలకు ముందు మళ్లీ బాండ్లను విడుదలచేసే ప్రమాదం ఉన్నందున ఈ పథకంపై తక్షణమే ఒకనిర్ణయం ప్రకటించాలని పిటిషనర్లు ఈ పథకాన్ని పిటిషనర్లు సవాల్ చేసారు.

## వారం - వర్జ్యం

తేది : 16-02-2024, శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
సప్తమి ఉ.8.55, భరణి ఉ.8.46
వ.రా.8.46-10.22,దు.ఉ.9.02-9.48
2) మ.12.53-1.39, ధనిష్ట కార్తె
శుభసమయం ఉ.9.40-10.20
రాహుకాలం-ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** వృత్తి,ఉద్యోగ వ్యాపారాల పరంగా సందర్భోచితమైన నిర్ణయాలు తీసుకుని లాభపడతారు

**వృషభం :** సంతాన పురోభివృద్ధి బాగుంటుంది. మంచి సమాచారం అందుకుంటారు.

**మిథునం :** శ్రమకు అదృష్టం తోడవుతుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి.

**కర్కాటకం :** కుటుంబ వాతావరణం ఉత్సాహ పూరితంగా ఉంటుంది. వస్తు కొనుగోలు.

**సింహం :** ఉన్నత స్థాయి వ్యక్తులతో స్నేహాలు మరింత బలపరచుకునే యత్నాలు చేస్తారు.

**కన్య :** నేర్పుగా వ్యవహరించి సానుకూల ఫలితాలు సాధిస్తారు. దేవాలయ సందర్శనం చేసుకుంటారు.

**తుల :** కార్యాలయంలో అధికారుల మెప్పు పొందుతారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**వృశ్చికం :** భవిష్యత్తు బంగారు బాటగా కనబడుతుంది. మానసిక ప్రశాంతత పొందుతారు.

**ధనుస్సు :** వ్యాపార లావాదేవీలు బాగుంటాయి. పొదుపు పథకాలు ముందడుగులో ఉంటాయి.

**మకరం :** ఓర్పు సహనం అధికంగా కలిగి ఉంటారు. సంతాన పురోగతి బాగుంటుంది.

**కుంభం :** నూతన వ్యక్తులతో పరిచయాలు దీర్ఘకాలిక మిత్రత్వానికి దారి తీస్తాయి.

**మీనం :** శ్రమకు తగిన ప్రతిఫలాలను అందుకుంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

## జాతీయ చలన చిత్ర అవార్డులకు ఇందిరాగాంధీ పేరు తొలగింపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** జాతీయ చలన చిత్ర అవార్డులకు దేశ వ్యాప్తంగా ఎంతో గుర్తింపు ఉంది. అయితే ఈ జాతీయ అవార్డుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ చలన చిత్ర అవార్డులకు దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, ప్రముఖ బాలివుడ్ నటి నర్గీస్ దత్‌ల పేర్లు ఉండగా, వాటిని తొలగిస్తూ గురువారం కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇప్పటి వరకూ ఉత్తమ తొలి చిత్రం అవార్డును ఇందిరాగాంధీ పేరిట, జాతీయ సమగ్రతకు సంబంధించి వచ్చే చిత్రాల్లో ఉత్తమ చిత్రానికి నర్గీస్ దత్ పేరిట అవార్డులు ఇచ్చేవారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నియమించిన కమిటీ ఇటీవల కేంద్రానికి నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో కమిటీ చేసిన సిఫార్సులను పరిగణనలోకి తీసుకున్న ప్రసార మంత్రిత్వ శాఖ జాతీయ చలన చిత్ర అవార్డులకు ఈ రెండు పేర్లను తొలగించినట్లు తెలియవచ్చింది.

## 26 మంది డిఎస్పీల బదిలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి15:** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ శాఖలో గడిచిన వారం రోజుల్లో 225 డిఎస్పీలను బదిలీ చేశారు. తాజాగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 26 మంది డిఎస్పీలను బదిలీ చేస్తూ డిజిపి రవి గుప్తా గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. పార్ల మెంట్ ఎన్నికల నేపథ్యంలో పిఐఎస్ అధికారుల నుంచి అన్ని హోదాలలో ఉన్న పోలీస్ అధికారులను బదిలీ చేసినట్లు తెలుస్తున్నది. గత మూడేళ్లుగా ఒకే చోట పనిచేస్తున్న,సొంత జిల్లాల్లో పని చేస్తున్న అధికారులను బదిలీ చేయాలని ఎన్నికల కమిషన్ డిసెంబర్‌లో ఆదేశించిన విషయం తెలిసిందే. ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రభుత్వం అధికారులకు స్థానచలనం కల్పిం చినట్లు పోలీస్ శాఖ ఉన్నతాధికారులు వివరిస్తున్నారు. కాగా, రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఎస్ఐ,ఏఎస్ఐ,హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ అధికారులను అసెంబ్లీ సమావేశాల అనంతరం మూకుమ్మడిగా బదిలీ చేసేందుకు ఆయా జిల్లాల పోలీస్ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:15/02/24

DAY - SINGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 669172
2nd Prize Rs.7000/- 91987
3rd Prize Rs.3500/-
01890 03282 22416 29995 30640
49683 54876 56272 63948 76101
4th Prize Rs.200/-
0688 0780 1780 3437 3480 5203 5284
6215 6414 8684
5th Prize Rs.100/-
0200 0942 1176 1202 2605 2648 8085
8105 8462 8751
6th Prize Rs.50/-
0181 1796 3432 4803 5664 7436 8916
0188 1808 3472 4886 5883 7688 8924
0279 2049 3474 4978 5967 7703 8932
0302 2082 3496 4988 5992 7945 9036
0432 2166 3550 5048 6050 7982 9119
0490 2405 3625 5055 6337 8092 9214
0564 2490 3886 5064 6416 8464 9565
0582 2536 3936 5086 6582 8465 9686
0674 2601 4048 5143 6649 8468 9755
0954 2941 4390 5245 6673 8520 9998
1066 3014 4427 5328 7141 8548
1264 3053 4466 5399 7168 8585
1269 3068 4491 5430 7247 8683
1363 3360 4544 5514 7258 8766
1400 3380 4748 5608 7333 8839

DAY - KUIL SERIES Dr No:226
1st Prize Rs.100000/- 721584
2nd Prize Rs.7000/- 27642
3rd Prize Rs.3500/-
17559 21079 34055 45082 56785
65670 65732 78479 98502 99246
4th Prize Rs.200/-
1372 2803 2898 3308 4318 5798 5949
8338 8542 9083
5th Prize Rs.100/-
0448 0627 2245 3839 3971 4932 6087
6266 7135 8528
6th Prize Rs.50/-
0080 2091 3504 5057 6248 7166 9121
0408 2261 3749 5094 6249 7247 9254
0545 2263 3764 5108 6255 7296 9286
0812 2287 3777 5128 6275 7298 9418
1061 2332 3796 5190 6283 7325 9598
1167 2336 3909 5202 6450 7677 9607
1235 2416 4041 5289 6460 7690 9646
1280 2514 4497 5368 6546 8001 9653
1500 2556 4531 5390 6657 8114 9768
1507 2623 4610 5417 6698 8195 9825
1690 2888 4620 5562 6772 8506
1806 2963 4668 5684 6786 8583
1839 3240 4713 5704 6896 8632
1842 3316 4859 6122 6990 8934
1947 3486 4987 6184 7018 9046

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:15/02/24

DAY - ROSA SERIES Dr No:226
1st Prize Rs.100000/- 342640
2nd Prize Rs.7000/- 81464
3rd Prize Rs.3500/-
01352 02594 02706 03287 04712
39401 61100 64356 81626 91399
4th Prize Rs.200/-
0303 0637 1911 4002 4220 8512 9447
9586 9615 9717
5th Prize Rs.100/-
1016 2367 2635 2973 3181 4791 5003
5199 8505 8821
6th Prize Rs.50/-
0152 1968 4066 5359 6704 7689 9181
0236 2076 4222 5421 6814 7974 9259
0631 2126 4346 5435 6905 7992 9297
0929 2287 4385 5519 6967 8000 9493
0941 2392 4409 5575 6989 8044 9507
1170 2613 4422 5653 7010 8059 9578
1255 2666 4450 5692 7022 8143 9619
1315 2668 4788 5785 7156 8417 9726
1400 2863 4845 5891 7161 8534 9896
1427 2864 4860 5975 7260 8620 9909
1497 2895 4915 6087 7317 8630
1658 3394 4930 6139 7440 8699
1739 3734 5021 6624 7530 8819
1793 3773 5113 6655 7592 9068
1798 3890 5285 6702 7647 9078

DAY - DEAR SERIES Dr No:226
1st Prize Rs.100000/- 882351
2nd Prize Rs.7000/- 22538
3rd Prize Rs.3500/-
18198 23459 31872 32796 58137
67363 67884 77142 81469 97001
4th Prize Rs.200/-
0501 1132 6134 7461 7824 7969 9089
9165 9872 9998
5th Prize Rs.100/-
1577 3145 3758 4091 4599 6166 7855
7886 8511 9699
6th Prize Rs.50/-
0079 1490 2821 3984 4988 7064 9010
0222 1545 2830 4027 5280 7145 9030
0459 1578 2879 4149 5466 7260 9133
0505 1585 2893 4226 5647 7649 9297
0642 1614 3023 4358 5652 7678 9359
0866 1687 3137 4411 5776 7680 9382
0879 1863 3140 4476 5973 7764 9383
0964 1927 3222 4478 6269 7848 9407
1148 1960 3272 4541 6529 7857 9589
1165 2352 3453 4578 6580 7970 9625
1204 2390 3490 4664 6587 8223
1222 2391 3558 4733 6720 8442
1268 2405 3703 4779 6962 8577
1317 2638 3949 4783 7022 8639
1418 2768 3958 4864 7032 8831

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:15/02/24

DAY - THANGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 447849
2nd Prize Rs.7000/- 34744
3rd Prize Rs.3500/-
10887 21749 31260 36417 50448
53815 54451 57603 93442 97321
4th Prize Rs.200/-
0418 1018 1107 3191 3590 4676 7665
7959 8993 9914
5th Prize Rs.100/-
0639 1743 1904 2502 3797 4877 4925
5980 7150 8814
6th Prize Rs.50/-
0018 1976 3440 5213 6763 8252 9474
0163 2240 3688 5413 6854 8258 9513
0217 2286 3802 5459 6897 8260 9547
0328 2399 3818 5478 6975 8486 9572
0893 2497 3884 5515 6987 8640 9661
0986 2555 3937 5518 7176 8673 9840
1040 2603 4052 5529 7330 8980 9888
1060 2681 4079 5554 7394 8986 9931
1070 2784 4139 5632 7420 9007 9965
1112 2803 4191 5729 7434 9118 9983
1148 2961 4324 5922 7570 9135
1291 2998 4374 6134 7601 9214
1337 3065 4622 6318 7773 9350
1706 3237 4798 6493 7803 9382
1846 3305 4888 6585 7836 9464

DAY - VAIRAM SERIES Dr No:85
1st Prize Rs.50000/- 583543
2nd Prize Rs.7000/- 41925
3rd Prize Rs.3500/-
01476 11819 30251 38304 83617
85380 86676 90569 93381 93658
4th Prize Rs.200/-
0809 0853 1130 2167 2727 2825 4124
7302 7621 8470
5th Prize Rs.100/-
0492 0902 1577 1651 2134 2663 3830
5072 9132 9895
6th Prize Rs.50/-
0066 1608 3085 4844 6404 7939 9480
0266 1781 3236 5101 6484 8064 9641
0282 1937 3334 5327 6511 8313 9651
0319 2169 3392 5414 6592 8406 9710
0421 2170 3747 5422 6597 8462 9730
0503 2321 3945 5463 6621 8491 9746
0742 2324 4105 5556 6705 8511 9826
1045 2407 4148 5666 6892 8672 9906
1194 2425 4307 5737 6952 8824 9912
1243 2445 4324 5874 6967 8848 9982
1293 2520 4343 6009 6992 8903
1403 2657 4434 6112 7678 8935
1454 2899 4474 6188 7747 8972
1526 2964 4582 6208 7875 8974
1556 2999 4589 6217 7878 9173

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:15/02/24

DAY - NALLANERAM SERIES Dr No:226
1st Prize Rs.50000/- 118397
2nd Prize Rs.7000/- 28411
3rd Prize Rs.3500/-
20816 35628 39191 66073 68505
69343 69554 75745 80926 82906
4th Prize Rs.200/-
2127 2579 2804 3244 4685 4762 5937
6116 8264 8382
5th Prize Rs.100/-
0463 0681 0862 1192 2825 3003 5301
6459 7746 8735
6th Prize Rs.50/-
0000 2871 4182 5473 6370 7723 9380
0367 2896 4183 5500 6385 7945 9437
0405 2920 4202 5503 6419 8006 9444
0798 3144 4776 5550 6571 8015 9657
1152 3194 4904 5616 6635 8052 9712
1171 3389 4951 5619 6735 8094 9719
1295 3487 4959 5791 6742 8125 9757
1585 3597 4978 5941 6820 8148 9812
1712 3644 5017 6037 7075 8194 9872
1865 3778 5022 6050 7084 8280 9887
1966 3796 5170 6108 7162 8374
2142 3830 5181 6141 7305 8514
2401 3892 5201 6143 7399 8765
2746 4028 5459 6180 7425 9118
2767 4059 5465 6233 7602 9247

DAY - MANI SERIES Dr No:85
1st Prize Rs.50000/- 237599
2nd Prize Rs.7000/- 85853
3rd Prize Rs.3500/-
02734 07696 17862 28977 30503
41530 78066 82170 82307 86700
4th Prize Rs.200/-
0181 1312 1370 3408 3532 4850 5087
5893 7452 7900
5th Prize Rs.100/-
1925 2644 3509 3908 3962 4916 6112
7591 8449 9144
6th Prize Rs.50/-
0030 1803 3167 4159 6003 8077 9416
0161 1820 3240 4280 6122 8212 9438
0214 1832 3256 4495 6154 8402 9497
0271 1941 3269 4556 6437 8473 9617
0282 1973 3363 4930 6438 8562 9715
0336 2029 3398 4998 6539 8599 9739
0397 2325 3440 5079 6728 8647 9879
0750 2646 3457 5108 6909 8689 9926
1173 2714 3505 5161 7188 8692 9968
1234 2729 3535 5172 7449 8834 9990
1296 2738 3630 5237 7519 8841
1450 2889 3716 5307 7550 8947
1524 2965 3928 5407 7642 9025
1638 3133 3998 5617 7698 9162
1787 3153 4089 5677 7727 9192

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:15/02/24

DAY - KUMARAN SERIES Dr No:226
1st Prize Rs.50000/- 926620
2nd Prize Rs.7000/- 52423
3rd Prize Rs.3500/-
09595 27652 30907 36689 38082
51469 60684 73452 75254 89429
4th Prize Rs.200/-
0814 1653 3288 4579 5716 7283 7679
8349 8625 9871
5th Prize Rs.100/-
0960 1535 3114 3623 4169 4685 7364
8314 8424 9643
6th Prize Rs.50/-
0058 1728 3945 5514 6264 7594 9040
0237 1765 4006 5568 6374 7701 9111
0491 1829 4309 5634 6382 7978 9139
0522 1922 4778 5723 6550 8052 9192
0556 2209 4913 5732 6665 8127 9417
0635 2703 4982 5805 6752 8234 9441
0746 2713 5078 5848 6786 8325 9533
0799 2881 5127 5979 6799 8428 9631
0808 2998 5197 5992 6819 8433 9722
0884 3146 5202 6131 6864 8639 9986
0952 3252 5266 6156 7161 8786
1048 3537 5270 6165 7389 8861
1085 3578 5428 6202 7522 8906
1140 3674 5430 6214 7533 8908
1274 3887 5473 6226 7565 8941

DAY - VISHNU SERIES Dr No:226
1st Prize Rs.50000/- 452494
2nd Prize Rs.7000/- 72265
3rd Prize Rs.3500/-
10900 42492 42604 49994 54258
54711 80916 86711 91184 97926
4th Prize Rs.200/-
0873 1083 4025 4602 4810 8479 8726
9073 9748 9971
5th Prize Rs.100/-
1342 1629 2178 3060 6347 6450 8189
8212 9569 9840
6th Prize Rs.50/-
0148 1689 2567 4270 5602 7209 9135
0265 1764 2685 4307 5613 7225 9309
0425 1815 2904 4308 5677 7346 9345
0439 1926 2914 4553 5723 7468 9379
0500 1932 2921 4567 5951 7487 9456
0533 1966 2930 4635 6189 7494 9673
0535 2019 3174 4789 6493 7550 9703
0778 2056 3287 4834 6614 8083 9791
0797 2073 3347 4898 6814 8356 9933
0806 2248 3638 4911 6914 8754 9987
1123 2272 3703 5108 6920 8838
1204 2334 3724 5176 6986 9023
1349 2388 3950 5237 7145 9045
1497 2472 4023 5474 7176 9129
1566 2497 4202 5476 7183 9130

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:15/02/24

SWARNALAXMI SERIES Dr No:226
1st Prize Rs.50000/- 351490
2nd Prize Rs.7000/- 84978
3rd Prize Rs.3500/-
16617 27806 38712 49433 49920
51887 62523 73361 84173 95371
4th Prize Rs.200/-
0563 1731 1757 2125 4194 6074 7317
7681 7812 8839
5th Prize Rs.100/-
0396 0523 0903 1173 3045 5008 6304
6876 8736 9187
6th Prize Rs.50/-
0013 1449 3374 5023 5938 7176 8992
0128 1509 3403 5055 6031 7510 8997
0165 1510 3530 5111 6202 7538 9211
0178 1823 3545 5123 6214 7637 9337
0180 1910 3765 5248 6226 7677 9343
0423 1969 3784 5287 6350 7891 9387
0456 2274 3963 5507 6378 7899 9564
0539 2319 4082 5578 6587 7970 9829
0590 2476 4104 5616 6648 8105 9996
0660 2531 4338 5620 6676 8119 9998
0809 2569 4476 5683 6810 8233
0897 2969 4869 5694 6845 8472
0938 3118 4908 5795 6929 8686
1135 3154 4952 5799 6998 8885
1381 3157 4980 5813 7151 8906

DAY - LION SERIES Dr No:85
1st Prize Rs.50000/- 126956
2nd Prize Rs.7000/- 59222
3rd Prize Rs.3500/-
15377 26337 37442 48345 48908
59412 61823 72335 83688 94372
4th Prize Rs.200/-
1196 1285 1913 2169 3027 6704 7309
8342 8830 9951
5th Prize Rs.100/-
0102 2085 2188 2817 3075 4105 5180
5981 7439 9375
6th Prize Rs.50/-
0235 1090 3138 4913 6700 7939 8916
0270 1200 3207 4959 6779 7966 9233
0386 1232 3310 5066 6797 7989 9299
0415 1360 3700 5119 6824 8064 9345
0476 1693 3727 5193 6901 8132 9407
0498 1888 3770 5695 6902 8243 9449
0537 2368 3922 5807 6954 8297 9453
0605 2453 4241 5811 7209 8308 9502
0757 2508 4243 6101 7271 8375 9528
0769 2646 4323 6160 7273 8557 9677
0803 2702 4384 6277 7290 8558
0879 2738 4459 6495 7504 8663
0934 2858 4551 6527 7554 8686
0975 2997 4686 6563 7744 8730
1013 3098 4856 6664 7878 8792

# రాయ్‌బరేలీ ప్రజలకు సోనియా భావోద్వేగ లేఖ!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** ఢిల్లీలో మా కుటుంబం అసంపూర్ణంగా ఉంది. రాయ్‌బరేలీకి వచ్చి మిమ్మల్ని కలవడం ద్వారా దీనికి సంపూర్ణత ఏర్పడింది. ఈ సన్నిహిత సంబంధం ఎంతో పాతది. నా అత్తమామల నుండి నాకు అదృష్టంలా వచ్చింది అని సోనియా గాంధీ ఆ లేఖలో రాశారు. రాయ్‌బరేలీతో మా కుటుంబ సంబంధాలు చాలా లోతుగా ఉన్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగిన తొలి లోక్‌సభ ఎన్నికల్లో మీరు నా మామగారైన ఫిరోజ్ గాంధీని ఇక్కడి నుంచి గెలిపించారు. ఆయన తర్వాత నా అత్తగారు ఇందిరాగాంధీని కూడా ఇలాగే ఢిల్లీకి పంపారు. నా జీవితంలోని ఒడిదొడుకులలో మీ ప్రేమ, ఉత్సాహం దొరికింది. నా అత్తగారిని, నా జీవిత భాగస్వామిని కోల్పోయిన తరువాత, నేను మీ వద్దకు వచ్చాను. మీరు నా కోసం ఆప్యాయంగా చేతులు చాచారు. గత రెండు దఫాల ఎన్నికల్లో మీరు నాకు అండగా నిలిచిన సంగతి మరచిపోలేను. ఈ రోజు నేను ఈ స్థితిలో ఉన్నానంటే అది మీ కారణంగానే అని గర్వంగా చెబుతాను. మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి నిరంతరం ప్రయత్నించాను. ఇప్పుడు నా ఆరోగ్యం, పెరుగుతున్న వయసు కారణంగా నేను రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు. ఈ నిర్ణయం తీసుకున్నాక నేను మీకు సేవ చేసే అవకాశాన్ని పొందలేను. నా మనసులో ఈ వేదన అలానే ఉంటుంది. అయితే నా ప్రాణం ఎప్పుడూ ఇక్కడే ఉంటుంది. ఇప్పటి వరకు నన్ను మీరు ఆదుకున్నట్లే ఇకపై నన్ను, నా కుటుంబాన్ని ప్రతి కష్టంలోనూ మీరు ఆదుకుంటారని నాకు తెలుసు. పెద్దలకు నమస్కారాలు, పిల్లలకు ప్రేమాభివందనాలు, త్వరలోనే కలుస్తానని వాగ్దాం చేస్తున్నాను అని సోనియా ఆ లేఖలో పేర్కొన్నారు.

# భారతీయ రైల్వేలో సమూల మార్పులు

## బుల్లెట్‌రైల్, వందేభారత్ వంటి అధునాతన రైళ్లు ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ప్రధాని మోడీ

## 500 యేళ్ల తర్వాత అయోధ్యలో కొలువు దీరిన బాలరాముడు

## మధ్యప్రదేశ్ సిఎం మోహన్‌యాదవ్

**కొమురవెల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** ప్రధాని మోడీ నేతృత్వంలో భారతీయ రైల్వేలో సమూల మార్పులు చోటు చేసుకుంటున్నాయని బుల్లెట్ రైల్, వందే భారత్ వంటి అధునాతన రైళ్లు ప్రజలకు అందుబాటులోకి తెచ్చారని మధ్యప్రదేశ్ సిఎం డా॥మోహన్ యాదవ్ అన్నారు. సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో గురువారం రూ.250 కోట్లతో నిర్మించ తలపెట్టిన రైల్వే (హల్ట్) స్టేషన్ నిర్మాణానికి మధ్యప్రదేశ్ సిఎం డా॥మోహన్ యాదవ్, కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డిలు శ0కుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మధ్యప్రదేశ్ సిఎం డా॥ మోహన్ యాదవ్ మాట్లాడుతూ దేశ భద్రత, పరిశ్రమల అభివృద్ధికి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. 500 యేండ్ల తర్వాత ప్రధాని మోడీ నేతృత్వంలో శ్రీరాముడు అయోధ్యలో కొలువు దీరడని..అయోధ్యలోనే కాదు అరబ్ దేశంలోనూ హిందూ అలయం నిర్మాణం జరగడం గర్వకారణమన్నారు. రష్యా, ఉక్రెయిన్, ఇజ్రాయిల్, హమాస్ యుద్దాలు జరుగుతున్నా భారత్ గౌరవం, వాణిజ్యం ఎక్కడా తగ్గలేదన్నారు. రాబోయే రోజుల్లో వీలయినంత త్వరగా ఈ స్టేషన్ నిర్మాణం జరుగుతుందని మోడీ కంటే ముందు దేశంలో ఉగ్రదాడులు, దేశంలో పాకిస్తాన్ అరాచకాలు చూశామని..మోడీ హయాంలో దేశం వైపు చూడాలంటే భయపడే పరిస్థితి కల్పించాం అన్నారు. భారత దేశం కళలకు, సంస్కృతి, అధ్యాత్మికతకు కాణాచి అన్నారు. రష్యా, ఉక్రెయిన్, ఇజ్రాయిల్, పాలసీ_నా యుద్ద సమయంలో భార తీయులను సుర క్షితంగా స్వదేశానికి తీసుకవచ్చిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందన్నారు. శ్రీరాముడు చూపిన మార్గంలో మన మంతా ముందుకు నడ వాలన్నారు. దేశ అర్థికాభివృద్ధిలో రైల్వేలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. కేంద్ర సంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ నాడు కే 0ద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో తెలం గాణ రైల్వే బడ్జెట్ రూ.250 కోట్లు ఉండగా నేడు బిజెపి ప్రభుత్వ హయాంలో తెలంగాణ రైల్వే బడ్జెట్ రూ. 6 వేల కోట్లకు పెంచినట్లు తెలిపారు. కొమురవెల్లి దర్శనంకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రధాని మోడీ అదేశాలతో కొమురవెల్లిమల్లన్న పాదాల చెంత రైల్వేస్టేషన్ నిర్మించాలని సంకల్పించినట్లు తెలిపారు. అత్యంత అధునిక సౌకర్యాలతో కొమురవెల్లి రైల్వే స్టేషన్ నిర్మించడం జరగుతుందన్నారు. కాగా మల్లన్న అలయ అభివృద్ధికి రూ.100 కోట్ల నిధులు కేటాయించాలని అలయ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపి లక్ష్మణ్, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్, మాజీ ఎంపి నర్స య్యగౌడ్, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, మాజీ ఎమె ్మల్యే రఘునందన్‌రావు, బిజెపి జిల్లా అధ్యక్షులు మోహన్‌రెడ్డి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కొమురవెల్లిలో రైల్వే హాల్ట్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మధ్యప్రదేశ్ సిఎం మోహన్ యాదవ్, చిత్రంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే

# కెసిఆర్‌సహా బాధ్యులను అరెస్ట్ చేయాలి

## కాళేశ్వరంపై కాంగ్రెస్.. కృష్ణా నీటిపై బిఆర్ఎస్ రాజకీయాలు

## బిజెపి, బిఆర్ఎస్ పొత్తంటూ కొత్త డ్రామాలు

## తెలంగాణలో మెజారిటీ సీట్లు బిజెపి గెలుచుకుంటుంది

## బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్

## ముగిసిన ప్రజాహితయాత్ర

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వరం అవినీతి, అక్రమాలపై కెసిఆర్‌తో సహ బాధ్యులను వెంటనే అరెస్ట్ చేయాలని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. బండి సంజయ్ చేస్తున్న ప్రజాహిత యాత్ర తొలిదశ ముగింపు సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కాంగ్రెస్, బిజెపి పార్టీలు డ్రామాలాడుతూ ప్రజలను దారి మళ్లిస్తు న్నాయని ఆరోపించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో కెసిఆర్ ప్రభుత్వ వైపల్యముందని డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. దీంతో పాటు విజిలెన్స్ కూడ నివేదిక ఇచ్చిందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ కాళేశ్వరం, కృష్ణా నది నీటిపై అసెంబ్లీ వేదికగా డ్రామాలాడుతూ ప్రజలకిచ్చిన హామీల అమలుపై మాట్లాడడం లేదని విమర్శించారు. బిఆర్ఎస్ చేసిన మోసాలను బయటకు రాకుండా ఆ పార్టీ నేతలు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ గత అక్టోబర్‌లో సందర్శించి 20 అంశాలపై వివరణ అడిగితే కనీసం రాష్ట్ర ప్రభుత్వం స్పదించలేదన్నారు. నవంబర్ 1న కేంద్రం కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై నివేదిక రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి పంపిందన్నారు. మేడిగడ్డ బ్యారేజీలోని ఒక బ్లాక్‌లో తలెత్తిన సమస్య వల్ల మొత్తం బ్యారేజీ సక్రమంగా పని చేయని దుస్థితి నెలకొందన్నారు. ఈ సమస్య పరిష్కారమయ్యే వరకు మొత్తం బ్యారేజీని ఉపయోగంచడానికి అవకాశమే లేదని ఆ నివేదికలో పెర్కొన్నారని బండి సంజయ్ తెలిపారు. దేశ వ్యాప్తంగా మోడీ హవా కొనసాగుతుందని 400 సీట్లు బిజెపి గెలుచుకుంటుం దన్నారు. ఒక్క సీటు కూడ రాని బిఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకోవాల్సి న ఖర్మ మాకెందుకని సంజయ్ ప్రశ్నించారు. బిఆర్ఎస్ సీనియర్ నేతలు ఆ పార్టీని వీడి బిజెపిలో చేరుతున్నారనే సమాచారంతో కెసిఆర్ పొత్తు పేరుతో డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అంతర్గత మిత్రులేనని గతంలోనూ రెండు పార్టీలు పొత్తు పెట్టుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తాను జాతీయ ప్రధాన కార్యదర్శిగా చెబుతున్నానని ప్రజలెవరు బిజెపి, బిఆర్ఎస్ పొత్తు ప్రచారాన్ని పట్టించుకోవద్దన్నారు. అయోధ్య బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి వెళ్లని కాంగ్రెస్ పార్టీని దేశ ప్రజలు బహిష్కరించబోతున్నారని తెలిపారు. ఈ విషయం తెలిసి సోనియాగాంధీ ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండ రాజ్యసభకు వెళుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కెసిఆర్ కోవర్టులున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఎన్నికల నోటిఫికేషన్ దాకా సమయం గడుపుతున్నారని ఆరోపించారు. కొండగట్టు అంజనేయస్వామిని దర్శించుకుని ప్రజాహిత యాత్ర తొలిదశ ప్రారంబించడం జరిగిందని చివరి రోజున అగ్రహారం వద్ద ముగించినట్లు బండి సంజయ్ తెలిపారు. కేంద్రం నయాపైసా ఇవ్వలేదని అబివృద్ధి నిధులన్నీ రాష్ట్ర ప్రభుత్వానివేనని కెసిఆర్, కెటిఆర్‌లు ఇప్పటి వరకు చేసిన ప్రచారమంతా వట్టిదేనని తెలిపోయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధికార ప్రతినిధి రాణి రుద్రమ, బిజెపి జిల్లా అద్యక్షులు ప్రతాప రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.



ప్రజాహిత యాత్రలో బండి సంజయ్

# మార్కెట్ యార్డుల పాలకవర్గ పునర్వ్యవస్థీకరణ

## మూడున్నర వేల మంది కొత్తవారికి అవకాశం

## 193 యార్డుల్లో నియామకాలు

## కసరత్తు చేస్తున్న రేవంత్‌రెడ్డి సర్కార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** తెలంగాణలోని వ్యవసాయ మార్కెట్ యార్డుల కమిటీల నియామకంపై రేవంత్‌రెడ్డి సర్కార్ దృష్టిసారించింది. బిఆర్ఎస్ నేతృత్వంలో ప్రస్తుతం కొనసాగుతున్న పాలకవర్గాలను తాజాగా రద్దు చేసిన ప్రభుత్వం వీరి స్థానంలో కొత్త నియామకాలు చేపట్టేందుకు కసరత్తు ప్రారంభించింది. కేసీఆర్ ప్రభుత్వ హయంలో ఏర్పడిన పాలకవర్గాలను రద్దు చేసి కొత్త కమిటీలను ఏర్పాటు చేయడం ద్వారా పార్టీ నేతలు, కార్యకర్తలకు పదవులు కట్టబెట్టే అవకాశం లభిస్తోంది. పార్టీ కోసం కష్టపడిన వారికి తప్పనిసరిగా పదవులు ఉంటాయని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయకమునుపే పీసీసీ చీఫ్ హోదాలో రేవంత్‌రెడ్డి గతంలోనే హామీ ఇవ్వడంతో, అందుకు అనుగుణంగా వ్యవసాయ మార్కెట్ యార్డుల పాలకవర్గాల పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని నిర్ణయించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో దాదాపు మూడున్నర వేల మందికి గ్రామ స్థాయి నుండి పదవుల అవకాశాలు లభించనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 193 వ్యవసాయ మార్కెట్ యార్డులు ఉండగా, వీటి పాలకవర్గాల పదవీ కాలం రెండేళ్ల పాటు ఉంటుంది. ప్రతీ మార్కెట్ యార్డు పాలకవర్గాల్లో చైర్మన్, వైస్ చైర్మన్‌తో సహా మొత్తం 18 మంది సభ్యులు ఉంటారు. మార్కెటన కమిటీల పర్యవేక్షణ, రైతులు పండించిన పంటల ఉత్పత్తుల సేకరణ, కొనుగోళ్లకు సంబంధించిన ధరల నియంత్రణ, తగిన ధర లేనప్పుడు రైతులు తమ పంటల ఉత్పత్తులను నిల్వ చేసుకునునే అవకాశాలు కల్పించడం, వాటిపై రుణాలు మంజూరు చేయడం తదితర వాటిని ఈ పాలకవర్గాలు పర్యవేక్షిస్థాయి. ఇందుకు వ్యవసాయ శాఖలోని మార్కెటింగ్ విభాగం నేతృత్వంలో రైతులకు ప్రయోజనాలను కల్పించేందుకు పాలకవర్గాలు కృషి చేస్తాయి. ఇటువంటి ప్రాధాన్యత కలిగిన వ్యవసాయ మార్కెట్ యార్డు పాలకవరాల పదవులకు రాష్ట్ర వ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. ఈ నేపథ్యంలో మార్కెట్ యార్డుల పాలకవర్గాల్లో సభ్యులుగా ఎవరు ఉండాలో అనేదానిపై ఇప్పటికే సంప్రదింపులు రుగుతున్నట్లు సమాచారం. ఈ వ్యవసాయ కమిటీల్లో చిన్న, సన్నకారు రైతులు, పాడి పశువుల యజమానులు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలతో పాటు, మహిళల నుండి కూడా ప్రాతినిధ్యం ఉండేలా అన్ని చర్యలూ తీసుకుంటోంది. రాబోయే యాసంగి మార్కెట్ సీజన్‌తో పాటు, వానాకాలం పంటల సాగు సమయానికి ఈ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గాలను నియమించాలనే పట్టుదలతో రాష్ట్ర సర్కార్ వడివడిగా అడుగులు వేస్తోంది.






# తెలంగాణ అధికారిక చిహ్నం మార్పుపై మండలిలో చర్చ

## తెలంగాణ తల్లి విగ్రహం మార్పుపై కూడా..

## బడ్జెట్‌పై చర్చలో దేశపతి శ్రీనివాస్ ప్రస్తావన

## ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకే మార్పులు చేర్పులు

## మండలిలో ప్రకటించిన మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** తెలంగాణ శాసన మండలి సమావేశాలు గురువారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కాగానే బడ్జెట్‌పై చర్చను కొనసాగించారు. రాష్ట్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఓట్-ఆన్- అకౌంట్‌పై చర్చను కొనసాగించాలని బీఆర్ఎస్ సభ్యుడు తాతా మధును మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన హామీలకు అనుగుణంగా బడ్జెట్ లేదని తాతా మధు విమర్శించారు. అనంతరం బడ్జెట్‌పై సభ్యులు మాట్లాడారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా బీఆర్ఎస్ సభ్యుడు దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ అధికారిక చిహ్నం మార్పు ఎందుకోసం చేస్తున్నారని ప్రశ్నించారు. అలాగే తెలంగాణ తల్లి విగ్రహం మార్పును చేయాల్సి న అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. తెలంగాణ అధికారిక చిహ్నంలోని కాకతీయ తోరణంలో ఏమీ రాచరికపు ఆనవాళ్లు ఉన్నాయని ప్రశ్నించారు. రెండు సింహాలు పరాక్రమానికి చిహ్నమన్నారు. ఏడు కుండలు బోర్లించి ఉంటాయని అవి బోనాలకు ప్రతీకగా చూస్తారని అన్నారు. హంస.. పాలను, నీటిని వేరు చేస్తుందని.. ఇది పారదర్శకతకు చిహ్నమన్నారు. మొసలి ఉంటుందని.. మొసలి ఉందంటే నీరు పుష్కలంగా ఉందనే అభిప్రాయమన్నారు. ఇక ఛార్మినార్ చిహ్నంగా ఉండటానికి కలరా వచ్చిన సమయంలో మరణించిన వారికి గుర్తుగా.. మళ్లీ అటువంటి భయానక రోగాలు రాకుండా ఉండాలనే భావనతో గుర్తుగా నిర్మించారని చెప్పారు. వీటిలో ఏది రాజరికపు ఆనవాళ్లని దేశపతి శ్రీనివాస్ ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహం మార్పు గురించి మాట్లాడుతూ .. భూమి, నీటిని తల్లితో పోలుస్తామని, అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో ఓ ప్రొఫెసర్ తెలంగాణ తల్లి ప్రతిమను రూపొందించారని దేశపతి తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని చూస్తే ఓ సామాజికవర్గ దొరసాని గుర్తుకు వస్తుందని ప్రభుత్వ పెద్దలు చెప్పడం సమంజసం కాదన్నారు. దేశపతి శ్రీనివాస్ ప్రశ్నలకు మంత్రి శ్రీధర్ బాబు సమాధానం ఇస్తూ కాకతీయ తోరణం, తెలంగాణ తల్లి విగ్రహం విషయంలో ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తులను పరిగణనోకి తీసుకుని మార్పులు చేర్పులు ఉంటాయని మంత్రి సభకు చెప్పారు. రాష్ట్ర ప్రజల సెంటిమెంట్‌ను గౌరవిస్తామన్నారు. కాకతీయులు, మొగల్ సామ్రాజ్యంలో మంచి, చెడులు రెండు జరిగాయని.. వాటిలో చెడు మరోసారి జరగకుండా వాటిని లేకుండా చేయాలనే ప్రభుత్వ ఉద్దేశమని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి విగ్రహం రూపకల్పనపై మాట్లాడుతూ ప్రభుత్వమే విగ్రహం తయారు చేయదని.. అన్ని వర్గాల అభిప్రాయాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సింగిల్‌గా నిర్ణయం తీసుకోబోమని విగ్రహంతోపాటు ప్రభుత్వ చిహ్నం తయారీలో బీఆర్ఎస్ నేతల సలహాలు తీసుకుంటామన్నారు.


**నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
జోనల్ కార్యాలయం : # 3-6-666 బర్కాలే ఛాంబర్స్, ప్లాట్ నెం. 10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029, తెలంగాణ రాష్ట్రం, ఫోన్: 040-29701389, మొబైల్: 8885002445, 9177377174

**టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన (ఇ-టెండర్)**
హ్యాండ్లింగ్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్టర్ల నియామకం

M/s నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (NFL), ఒక ప్రధానమైన CPSU, NFL ఎరువులకు రెగ్యులర్ హ్యాండ్లింగ్ మరియు రవాణా కాంట్రాక్టర్ నియామకానికి ఈ క్రింద పేర్కొన్న రేక్ పాయింట్‌ల వద్ద 2 సంవత్సరాల కాలానికి ఉద్దేశ్యం కలిగి ఉంది. ప్రతి రేక్ పాయింట్‌కోసం టెండర్ వివరాలు వెబ్‌సైట్ www.nationalfertilizers.com మరియు URL : https://gem.gov.in/ నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

| రాష్ట్రం | రేక్ పాయింట్‌లు | చివరి తేది |
|---|---|---|
| ఆంధ్ర ప్రదేశ్ | కడప మరియు నంద్యాల, | 08.03.2024 |
| | రెడ్డిపాలెం మరియు తాడేపల్లిగూడెం | 16.03.2024 |
| తెలంగాణ | DPWM Logistics-Hyd. Rkpt (Erst-తిమ్మాపూర్ Rkpt) | 08.03.2024 |
| | సనత్‌నగర్ న్యూ గూడ్స్ మరియు నిజామాబాద్ | 16.03.2024 |

ఇ-టెండర్లు మాత్రమే అంగీకరించబడతాయి. ఈ టెండర్‌కు సంబంధించి ఏదైనా సవరణ/చేర్పులు పై వెబ్‌సైట్‌లలో మాత్రమే ప్రదర్శించబడతాయి. జోనల్ మేనేజర్


## రేవంత్‌రెడ్డితో నీలం మధు ముదిరాజ్ భేటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో చేరిన నీలం మధు ముదిరాజ్ సిఎం రేవంత్‌రెడ్డిని అసెంబ్లీలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీలో సిఎం ఆశిస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి ప్రతిమ, పుష్పగుచ్ఛం ముఖ్యమంత్రికి అందించి ఘనంగా సత్కరించారు. నీలం మధు చేరికను రేవంత్ స్వాగతించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషిచేయాలని రేవంత్ నీలం మధును ఆదేశించారు. నీలం మధు మీ ఆదేశాలమేరకు ఒక సైనికుడిలా పనిచేస్తానని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపిగా గెలిచి కాంగ్రెస్ జెండాను ఎగరవేసి రాహుల్‌గాంధీకి బహుమతిగా ఇస్తానని పేర్కొన్నారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్చి దీపాదాస్ మున్షీ గాంధీభవన్‌లో పలువురుని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. ఇందిరాశోభన్‌కు పార్టీ కండువా కప్పారు.

వార్త

అంతరాయాలు కలుగుతున్న కొద్దీ సంకల్పాన్ని దృఢతరం చేసుకుంటూ పోవాలి.

- శ్రీ రమణ మహర్షి

# క్విడ్‌ప్రోకో ఎన్నికల బాండ్లకు చెల్లుచీటీ...!

రాజకీయ పార్టీలకు విరాళాలుగా వస్తున్న ఎన్నికల బాండ్లచెల్లుబాటుపై సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం ప్రకటించి ఇప్పటికయినా పార్టీల్లో పారదర్శకతను పెంపొందించుకోవాలని హితవు చెప్పింది. ఈ బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని ఐదుగురు న్యాయమూర్తుల విస్తృత ధర్మాసనం తేల్చి చెప్పింది. రాజ్యాంగంలోని 19(1) అధికరణం ప్రకారం సమాచార హక్కుచట్టానికి కూడా ఇవి విఘాతం కలిగిస్తున్నాయని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ఆధ్వర్యంలోని రాజ్యాంగధర్మాసనం వివరించింది. స్వాతంత్ర్యానంతరం రాజకీయ పార్టీలు తమ మనుగడ కోసం, ఆర్థిక పరిపుష్టికోసం, ఎన్నికల వ్యయాలు, ప్రచారం ఇతరత్రా వాటికోసం విరాళాలు సేకరిస్తూ వస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా పారిశ్రామిక రంగంనుంచి ఈనిధులు ఎక్కువగా అందు తున్నాయి. కార్పొరేట్లు, ప్రభుత్వంనుంచి ఎక్కువప్రోత్సాహ కాలు ఆశించేవారే స్వతహాగా ఎక్కువ విరాళాల రూపంలో అందిస్తారన్నది జగమెరిగిన సత్యమే. తద్వారా వారి సొంతప్రయోజనాలు, పారిశ్రామికప్రయోజనాలను కూడా నెరవేర్చుకునేందుకు ఎక్కువ సౌలభ్యం ఏర్పడు తుందనేది ప్రజాస్వామ్య వాదుల వాదన. సుదీర్ఘకాలంగా నడుస్తున్న ఈతతంగానికి ఎన్నికల బాండ్లు కొంత పారదర్శకతను తెచ్చినా ఎంతమాత్రం సరిపోదని నేటి సుప్రీం కోర్టు తీర్పు తేటతెల్లంచేసింది. ఎంతమొత్తం విరాళాలచ్చినా ఇప్పటివరకూ అత్యంత గోప్యంగా నడిచేది. ఇకపై పూర్తి పారదర్శకత ఉండాలనికూడా హితవు పలికింది. వాస్తవానికి ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఎడిఆర్ ఇతర పౌరహక్కులసంఘాలు దాఖలుచేసిన ఈ పిటిషన్లపై విచారణను గత ఏడాది నవంబరులోనే పూర్తిచేసి తీర్పును రిజర్వుచేసింది. గురువారం ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఏకగ్రీవంగా ఈ బాండ్లురాజ్యాంగ వ్యతిరేకమని స్పష్టంచేసింది. ఒకవిధంగా ఈ బాండ్ల సేకరణ అనేది ప్రాథమిక హక్కుల ఉల్లంఘనకిందకే వస్తుందని నల్లధనం నిర్మూలనకు ఎలక్టోరల్ బాండ్లు ఒక్కటే మార్గం కాదని వెల్లడిస్తూనే రాజకీయ పార్టీలకు విరాళాలు ఇవ్వడం అనేది క్విడ్‌ప్రోకోకు దారితీస్తుందని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. విరాళాలు అందచేసిన వారి వివరాలు రహస్యంగా ఉంచడం సమంజసం కాదని రాజకీయ పార్టీలకు ఎవరెవరు విరాళాలు ఇస్తున్నారో తెలియాల్సిన ఆవశ్యకతను కూడా ధర్మాసనం తేల్చిచెప్పింది. ఈపథకాన్ని వెంటనే నిలిపివేయాలని, ఎన్నికల బాండ్లరూపంలో సేకరించిన విరాళాలను మొత్తం తిరిగి ఇచ్చివేయాలనికూడా రాజకీయ పార్టీలకు ఝలక్ ఇచ్చింది. ఎన్నికల కమిషన్లు, సెబీలు ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచాలని వచ్చే నెలాఖరునాటికి ఈ బాండ్ల పూర్తి వివరాలను వెల్లడించాలని ఆదేశించింది. అంతేకాకుండా ఈ బాండ్లరూపంలో ఇస్తున్న విరాళాల మొత్తానికి ఆదాయపు పన్ను చట్టం కూడా ఉల్లంఘించినట్లవుతుందని, సంస్థలనుంచి అపరిమిత రాజకీయ విరాళాలను అనుమతించేకంపెనీల చట్టంలోచేసిన సవరణలు ఏకపక్షంగా రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని కేంద్రాన్ని తప్పుపట్టింది. కంపెనీలు ఇచ్చే విరాళాలు పూర్తిగా క్విడ్‌ప్రోకో ప్రయోజనాలకు అనుకూలంగా ఉండటం పారదర్శకత లోపించిందని అందువల్ల ఎన్నికల బాండ్లవల్ల వచ్చిన రాబడులను అన్ని పార్టీలు కూడా స్పష్టంచేయాల్సిన అవసరం ఉందని వివరించింది. అంతేకాకుండా 2019 ఏప్రిల్ 12నుంచి వచ్చిన ఎన్నికల బాండ్ల వివరాలను కేంద్ర ఎన్నికల సంఘానికి అందించాలని భారతీయ స్టేట్ బ్యాంకును సైతం ఆదేశించింది. సార్వత్రిక ఎన్నికలకు బాండ్లసేకరణకుముందే ఈపథకంపై సమగ్ర విచారణ అవసరమని న్యాయవాది ప్రశాంత్‌భూషణ్‌చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టుపరిగణనలోకి తీసుకుంది. ఈ క్రమంలోనే గత ఏడాది అక్టోబరులోనే విచారణజరిపిన న్యాయస్థానం తీర్పును తాజాగా వెలువరించింది. మొత్తంగా రాజకీయ పార్టీలకు 16,500 కోట్లరూపాయలు విరాళాలు అంటే ఎన్నికల బాండ్లరూపంలో అందాయి. విరాళాల్లో అత్యధిక భాగం ఈపార్టీకే వచ్చాయి. 30విడతలుగా భారతీయ స్టేట్‌బ్యాంకు 28 వేల ఎన్నికల బాండ్లు విక్రయించింది. మొత్తం 16,518 కోట్లు వీటి విలువఅని తేల్చింది. ఒక్క బిజెపికే 6565 కోట్లు వస్తే కాంగ్రెస్ పార్టీకి 1122, టిఎంసి 1093, బిజెపికి 773కోట్లు, డిఎంకెకు 617 కోట్లు బాండ్ల రూపంలో అందాయి. మిగిలిన అన్నింటికి కూడా 500 కోట్లలోపే విరాళాలరూపంలో వచ్చాయి. గతంలో ఎవరు ఎంతమొత్తం విరాళాలు ఇచ్చారన్నది కూడా ఎంతోకొంత బయటకు తెలిసేది. ఈ ఎన్నికలబాండ్లు ఒకవిధంగా ప్రామిసరీ నోటు లాంటివి. ఎస్‌బిఐలో మాత్రమే ఇవి లభిస్తాయి. వ్యక్తులు, సంస్థలు, ట్రస్టులు, రాజకీయ పార్టీలు వీటిని కొనుగోలుచేసుకోవచ్చు. పార్టీలు తమకు బాండ్లరూపంలో వచ్చిన విరాళాలను ఎన్నికల ఖర్చులు, పార్టీప్రచారానికి వినియోగించుకుంటుంటాయి. అయితే కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం మరింత పారదర్శకత కోసమని ఎన్నికల బాండ్లపథకం అమలుకు తెచ్చింది. అయితే ఆర్థికచట్టాన్ని మాత్రం వివరాలు, విరాళాలు బహిర్గతం చేయాల్సిన అవసరం లేదని సవరణలు చేసింది. దీనితో పారదర్శకత లోపించిందన్న విమర్శలు వెల్లువెత్తినా ఎన్డీయేప్రభుత్వం వాటిని లక్ష్యపెట్ట లేదు. ప్రజాసామ్య సంస్కరణల వేదికతోపాటు కాంగ్రెస్ నేత జయాఠాకూర్ సిపిఎం, మరొక పిటిషనర్‌సుప్రీం కోర్టులో దాఖలుచేసిన వ్యాజ్యం సుదీర్ఘ విచారణ తర్వాత పార్టీలకు చెంపపెట్టు లాంటి తీర్పును వెలువరించిందనే చెప్పాలి. ప్పటికయినా రాజకీయ పార్టీలకు వేలకోట్లరూపంలో ఇచ్చే విరాళాలను పారదర్శకంగా స్వీకరిస్తే కొంతవరకూ పార్టీల్లో ఉన్న లోపాయికారీ తనాన్ని నిర్మూ లించవచ్చు. ఏది ఏమైనా లోక్‌సభ ఎన్నికలకుముందు సుప్రీం వెలువరించిన తీర్పుతో రాజకీయ పార్టీలకు పెద్ద షాక్ అనే చెప్పాలి.

విజయమే అంతిమ లక్ష్యంకాదు, అపజయం మరణమూ కాదు. రెండింటి కంటే ముఖ్యమైనది ధైర్యం.



డబ్ల్యు.ఎమర్సన్

శత్రువుని గెలవడం కన్నా, శత్రుత్వాన్ని నిర్మూలించడం క్షేమదాయకం.



స్వామి వివేకానంద

# వ్యూహ ప్రతివ్యూహాలలో పార్టీలు తలమునకలు

**రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ వంటి బిజెపిపాలిత రాష్ట్రాలలో అక్కడి ప్రభుత్వాలు కొనసాగిస్తున్న సంక్షేమపథకాలు ప్రజల మన్ననలను పొందుతున్న విషయాన్ని పలువురు ప్రస్తావిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నవేళ కూటములు తమతమ వ్యూహాలకు పదునుపెడుతూ ప్రత్యర్థి ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ ముందుకు పోతున్నాయి. అభివృద్ధి, రామమందిర నిర్మాణం, 370 ఆర్టికల్ రద్దు, దేశ భద్రత వంటి అంశాలతో విమర్శలు, ప్రతి విమర్శల మధ్య ఎన్నికల రణరంగంలో తుదకు ఎవరి జెండా ఎగురుతుందో, ఎవరి జెండా అమలవుతుందో తెలియాలంటే మరికొంత కాలం ఆగక తప్పదు**

భాస్కర్ యాలకంటి

ఏకపార్టీ పాలన నుండి సంకీర్ణ శకం ఆరంభం అయ్యాక ఏర్పడ్డ ప్రభుత్వాలు కుప్పకూలుతుండడంతో దాని నివారణ కోసం ఎన్నికలకు ముందే భారత ఎన్నికల యవనిక మీద కూటములు కట్టే సరికొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టబడింది. అందులో భాగంగానే ఇప్పటికీ సరికొత్త రాజకీయ కూటములు ఏర్పడుతూనే ఉన్నాయి. భావసారూప్యత గల పార్టీల రాజకీయ పునరేకీకరణలో భాగంగా ఆర్నెళ్ల కిందట ఆర్భాటంగా ఆవిర్భవించిన ఇండియా కూటమి ఇప్పుడు మెల్లగా బీటలు వారుతున్నది. ఇరవైఆరు ప్రతిపక్ష పార్టీలతో గత జులై నెలలో పాత యూపిఏ తన పేరు మార్చుకొని ఇండియా కూటమిగా పురుడుపోసుకుంది. ప్రారంభంలో ఈ కూటమి బాగా విస్తరించి ఎన్డీయేను ఎదుర్కొనే ధీటైన శక్తిగా జాతీయ మీడియా దృష్టిని సైతం ఆకర్షించింది. 2019 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 422 స్థానాల్లో పోటీచేసింది. అయితే రానున్న 2024ఎన్నికల్లోమాత్రం కూటమిలోని మిత్రులకు దాదాపు 300 సీట్లు ఇవ్వవలసి వస్తుందని, కొన్ని ముఖ్యస్థానాలను సైతం త్యాగం చేయవలసి ఉంటుందని పార్టీ శ్రేణులకు ముందు నుంచే కాంగ్రెస్ ఉద్బోధిస్తూ వస్తున్నది. ఇదిలా వుండగా ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు మాత్రం కాంగ్రెస్‌కు శరాఘాతంగా మారాయని చెప్పవచ్చు. కనీసం మూడు రాష్ట్రాలలో సత్తా చట్టాలని ఆశపడ్డ కాంగ్రెస్‌కు నిరాశే మిగిలింది. కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే అధికారంలోకి రాగలిగింది. దీంతో ఇండియా కూటమిలో లుకలుకలు మొదలయ్యాయి. కూటమిలోని కొన్నిపార్టీలు కాంగ్రెస్‌ను బాహాటంగా విమర్శించటమే కాకుండా ఖాతరు కూడా చేయడంలేదు. కూటమిలో విభేదాలు తారాస్థాయికి చేరడంతో కొన్నిపార్టీలు కూటమికి అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తుండగా మరికొన్ని పార్టీలు వేరే దారి వెతుక్కుంటున్నాయి. అందుకు విరుద్ధంగా ఎన్డీయే కూటమి మాత్రం తాను బలంగా లేని రాష్ట్రాలలో కొత్త పొత్తులకు తెరలేపుతున్నది. ప్రత్యర్థులకు సైతం అర్థం కాని కొత్త వ్యూహాలకు పదును పెడుతోంది. ఇండియా కూటమిలోని పార్టీలను సైతం తనవైపు తిప్పుకోవడానికి ప్రయత్నం చేస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీతో, ఉత్తరప్రదేశ్‌లో ఆరెల్డీతో కొత్త పొత్తుల దిశగా సంకేతాలు వెలువడుతుండడం చూస్తుంటే రోజురోజుకు ఎన్డీయే మరింత బలపడే అవకాశాలు కనబడుతున్నాయి. కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత జెడిఎస్‌తో పొత్తు కుదరడంతో ఎన్డీయే కూటమి బలంగా కనబడుతుంది. తమిళనాడులో అన్నామలై నేతృత్వంలో బిజెపి రోజురోజుకు బలపడుతోంది. ఇటీవల మాజీ ఎమ్మెల్యేలు, ఎంపిలు, బిజెపిలో చేరడం ఆ పార్టీలో కొత్త ఆశలు రేకెత్తిస్తున్నాయి. దక్షిణాదిన బలహీనంగా ఉన్నపార్టీకి ఇది కొంత ఊపిరిపోసినట్టు అయింది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల్లో గతంతో పోలిస్తే ఈసారి ఎక్కువ సంఖ్యలో సీట్లు, ఓట్లు, పొందడంతో కనీసం పది లోక్‌సభ సీట్లపై కన్నేసింది. ఉత్తరప్రదేశ్‌లో ప్రతిపక్ష



పార్టీలతో పొత్తు కుదిరితే తప్ప ఇండియా కూటమి బతికి బట్టకట్టే పరిస్థితి లేదని విశ్లేషకులు అంటున్నారు. ఉత్తరనప్రదేశ్ విషయానికొస్తే లా అండ్ ఆర్డర్ నియంత్రణతోపాటు అభివృద్ధి మంత్రం జపిస్తుండడంతో యోగి ఆదిత్యనాథ్ తిరుగులేని నాయకుడిగా విజయపరంపర కొనసాగిస్తున్నా డు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో రామమందిర నిర్మాణంతో ఉత్తరప్రదేశ్ కేంద్ర బిందువుగా మారింది. అత్యధిక స్థానాలను తిరిగి కైవసం చేసుకోవడం ద్వారా ఢిల్లీ పీఠంపై ముచ్చటగా మూడోసారి పాగా వేయాలని బిజెపి సన్నాహాలు చేస్తుండగా కాంగ్రెస్, సమాజ్ వాదిపార్టీలు దాన్ని నియంత్రించేందుకు తెరవెనుక మంత్రాంగం జరుపుతూనే ఉన్నాయి. దేశంలోని అన్నిశక్తులు ఏకమై మోడీని గద్దెదించాలని గర్జించే మమతా బెనర్జీమాత్రం బెంగాల్‌లో ఎవ్వరితో కలవనంటోంది. మోడీని ఎదుర్కొవడంతోపాటు కమ్యూనిస్టులతో అంటకాగుతున్న కాంగ్రెస్‌ను సైతం ఖతం పటిస్తానని బెంగాల్ దీదీ శపథం చేస్తున్నది. ఒడిశా విషయానికి వస్తే ప్రతిపక్షం ఎవరనేది నిర్ణయించుకోవాల్సిన పరిస్థితి ఉంది. చాలా ఏళ్లుగా అధికారం కోసం ఎదురుచూస్తున్న బిజెపికి ఇప్పటికీ నిరాశే మిగిలింది. నవీన్ పట్నాయక్ రూపంలో బలమైన ప్రజల మద్దతు గల నాయకుడు ఉన్నంతవరకు ఇతర పార్టీలకు అధికారం కాస్త కష్టమేనని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇక బీహార్‌లో కాంగ్రెస్, ఆర్జేడి, సిపిఐ కూటమిని దెబ్బతీసి నితీష్‌కుమార్, బిజెపితో చేతులు కలిపాడు. నితీష్‌ఆఫర్‌ను బిజెపి స్వాగతించడం వెనుక భవిష్యత్తు రాజకీయ కోణం దాగిఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో బీహార్‌లో ఏ ఒక్కపార్టీ ఒంటరిగా అధికారాన్ని చేపట్టే స్థాయిలో లేదన్నది నగ్నసత్యం. ఓట్ల బదలీకాకుండా అధికారం రాదని, పొత్తుల ద్వారా మాత్రమే అధికారాన్ని కైవసం చేసుకోవచ్చని గ్రహించిన బిజెపి నితీష్‌తో దోస్తీకి సిద్ధపడింది. లోక్‌సభ ఎనికలలో కీలకమైన స్థానాలను జెడియు మైత్రితో కైవసం చేసుకోవడంతోపాటు ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటున్నఆర్జేడి నాయకుడు తేజస్వి యాదవ్ దూకుడుకు కళ్లెం వేయడం అనివార్యమని బిజెపి గ్రహించింది. బీహార్‌లో కాంగ్రెస్‌పార్టీ ప్రభావం కొంతే అయినప్పటికీ ఓట్ల బదలీ మాత్రం కీలకం కావడంతో అది ఎవరి కొంప ముంచుతుందోనని అన్ని పార్టీలు లోలోపలే బెంబేలెత్తుతున్నాయని రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్నఎన్డీయే కూటమి ఇటీవల ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్‌లో ఎలాంటి ప్రత్యేక ప్రజాకర్షక పథకాలు ప్రకటించలేదు. ఎన్నికలవేళ అయినప్పటికీ ప్రజాకర్షణకు ప్రాధాన్యత నివ్వకపోవడం సాహసోపేత నిర్ణయమని, అది రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తామనే అధికార పార్టీ, దీమాని, దృఢ సంకల్పాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని విమర్శకులు సైతం అంటున్నారు. అలాగని పూర్తిస్థాయిలో బిజెపి పథకాలకు వ్యతిరేకం కాదు. రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ వంటి బిజెపిపాలిత రాష్ట్రాలలో అక్కడి ప్రభుత్వాలు కొనసాగిస్తున్న సంక్షేమపథకాలు ప్రజల మన్ననలను పొందుతున్న విషయాన్ని పలువురు ప్రస్తావిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నవేళ కూటములు తమతమ వ్యూహాలకు పదునుపెడుతూ ప్రత్యర్థి ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ ముందుకు పోతున్నాయి. అభివృద్ధి, రామమందిర నిర్మాణం, 370 ఆర్టికల్ రద్దు, దేశ భద్రత వంటి అంశాలతో విమర్శలు, ప్రతి విమర్శల మధ్య ఎన్నికల రణరంగంలో తుదకు ఎవరి జెండా ఎగురుతుందో, ఎవరి జెండా అమలవుతుందో తెలియా లంటే మరికొంత

# వాతావరణ ప్రతికూల మార్పులను అధిగమించలేమా?

డా.బుర్ర మధుసూదన్ రెడ్డి

గత కొన్ని దశాబ్దాలుగా విశ్వమానవాళి సాధించిన బహుముఖీన వికాసంతోపాటు భూగోళంపై వాతావరణ ప్రతికూల మార్పులు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. మానవ అభివృద్ధితోపాటు అపరిమితంగా కార్బన్‌ఉద్గారాలు పెరగడం, భూతాపం పడడం, సముద్ర మట్టం పెరగడం, ఆహార ఉత్పత్తులు ప్రభావితం కావడం, నీటి వనరులు తరగడం, హరిత కవర్ పడిపోవడంలాంటి అనారోగ్యకర మార్పులు జరుగుతూనే ఉన్నాయి. ప్రమాదకరమైన వాతావరణ మార్పులను అధిగమించడం అంతసులభమేమీకాదు. ఈ మార్పులకు కారణమైన వారికి ఆ విషయాలు ఏమీతెలియదు. తెలిసినా వాటిని కట్టడి చేయడానికి ఎలాంటి ప్రయత్నాలు చేయడంలేదు. వాతావరణ ప్రతికూల మార్పులకు కారణం పౌరులైతే వాటిని నిలువరించడం ప్రభుత్వ కర్తవ్యంగా భావించబడుతున్నది. 'తాగిన వాడే తాళ్లపన్ను కట్టాలి' మార్పులకు కారణమైనవారే వాటికి సమాధానం చెప్పాలి అనే కనీస బాధ్యత మరచిపోతున్నాం. వాతావరణ మార్పులను కట్టడిచేయడం ఒక సంక్లిష్టసమస్య. వీటిని అధిగమించడానికి సాధారణ వ్యక్తులు, వ్యవస్థలు, సంస్థలు, పౌర సమాజం, పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వాలు చేయి చేయి కలిపి నిలువవలసిందే. భారతంలాంటి పేదదేశంలోని విభిన్న జాతులు, మతాలు, అభిప్రాయాలు, ఆచారాలు పాటించే మానవ సమాజం ఏకంకావడం అసాధ్యంగానే తోస్తున్నది. ప్రతి ఒక్కరు తమతమ పరిధిలో వాతావరణ మార్పుల దిశగా సానుకూల ఆలోచనలు చేస్తూ, ఆచరణయోగ్యమైన చర్యలు చేపట్టాలి. పర్యావరణం, పౌరసమాజం, ప్రభుత్వం ఏకమైతేనే రాబోయే వాతావరణ విపత్తులను అధిగమించవచ్చు. కార్పొరేట్ వ్యవస్థలు సామాజిక బాధ్యతగా వాతావరణ ప్రతికూల మార్పులకు విరుగుడు వెతకాల్సిందే. వ్యక్తులు నెలకొల్పే కార్పొరేట్ వ్యవస్థలు స్వలాభం ఆశిస్తూ వాతావరణ ప్రతికూల మార్పులకు కారణం కావడం, ప్రభుత్వ అవినీతి వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకొని విచ్చలవిడిగా వ్యవహరించడం అనాదిగా జరుగుతూనే ఉన్నది. వాతావరణ మార్పులకు సంబంధించిన ప్రభుత్వ చట్టాలకు అవినీతి చెదలు పట్టి కాగితాలకే పరిమితమైపోతున్నాయి. కార్పొరేట్ దిగ్గజాలు పర్యావరణ విచ్ఛిన్నానికి కారణం అవుతూ, స్వచ్ఛందంగా వాటి విరుగుడుకు ఆలోచించడం లేదు. ప్రభుత్వ చొరవతో ప్రవేశపెట్టిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులను ఏవిధంగా వినియోగిస్తున్నారో పర్యవేక్షించే పటిష్ట యంత్రాంగాలులేవు. ఉన్నా కాసుల కక్కుర్తితో కళ్లు మూసుకుంటున్నాయి. ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ప్రభుత్వాలను నడిపిస్తున్నారు. వ్యవసాయరంగంలో విచక్షణారహితంగా రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడడంతో కలుషిత, విషపూరిత ఆహార ధాన్యాలు ఉత్పత్తి అవుతూనే నేల నిస్సారమై ఎడారీకరణకు దారి తీస్తున్నది. పరిశ్రమలు విడుదల చేసే కాలుష్యాలతో నేల, నీరు, గాలి, విషతుల్యం అవుతున్నది. సాధారణ పౌరుడి నుంచి ప్రభుత్వ ప్రభుత్వేతర వ్యవస్థల వరకు విచ్చలవిడిగా శిలాజ ఇంధనాలను వినియోగించడంలో కార్బన్ ఉద్గారాలు పెరిగిపోతున్నాయి. పర్యావరణహిత 'ప్రత్యామ్నాయ తరగని సాంప్రదాయేతర ఇంధనాల' వినియోగాలను ఆశ్రయించాల్సిన సమయం ఆసన్నమైంది. విద్యుత్ వాహనాలను ప్రవేశపెడుతూనే శిలాజ ఇంధన వినియోగ వాహనాల వాడకాన్ని క్రమంగా, వేగంగా తగ్గించాల్సిందే. రైతులు 'పంట మార్పిడి' పద్ధతులను ఆచరిస్తూ నేల సత్తువను పెంచడానికి ప్రయత్నించాలి. అడవుల నరికివేతను తక్షణమే యుద్ధప్రాతిపదికన ఆపివేస్తూ, అటవీ వైశాల్యాలను, సామాజిక అటవీ సంపదలను పెంచి పోషించాలి. జీవ వైవిధ్యాన్ని విచ్ఛిన్నంచేస్తున్న మనిషి 'తన గోతిని తానే తవ్వుకుంటున్నాడు' తను కూర్చున్న చెట్టు కొమ్మను తానే నరుక్కుంటున్నాడు మానవుడు. రాబోయే తరానికి జరుగబోయే ప్రమాదాలను ఊహించలేకపోతున్నాడు. సామాన్య జనాల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంచడం, రాజకీయ వ్యవస్థలపై ఒత్తిడి పెంచడం, ప్రజారవాణా వ్యవస్థలను అందుబాటులోకి తేవడం, శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించడం, కూరగాయల వినియోగాన్ని పెంచడం, స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించడం, ఆహారాన్ని వ్యర్థం చేయకపోవడం, పర్యావరణహిత దుస్తులు వాడడం, పచ్చదనాన్ని పెంచడం, పోషించడం, భూగోళ పరిరక్షణ దిశగా సుస్థిరాభివృద్ధికి పెట్టుబడులు పెంచడం, కార్బన్ ఉద్గారాలను తగ్గించడం, తరగని ఇంధనాల వినియోగాన్ని పెంచడం, కార్చిచ్చులను నియంత్రించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించడం, నీటిని పొదుపుగా వాడడం, విద్యుత్ వినియోగాన్ని తగ్గించడం లాంటి అనేకచర్యలు వాతావరణ ప్రతికూల మార్పులను కట్టడిచేస్తాయి. ఏక కణంతో ప్రారంభమైన ప్రాణి జీవితం చివరికి మట్టిలో కలిసి 'లైఫ్ సైకిల్'ను పూర్తిచేస్తూ నేల నాణ్యతను స్థిరీకరించాల్సిందే. పర్యావరణంలోని మానవహిత సూక్ష్మజీవులను కాపాడవలసిందే. వ్యక్తులు, కుటుంబాలు, పల్లెలు, పట్టణాలు, పౌర సమాజాలు, వ్యాపారులు, కార్పొరేట్లు, ప్రభుత్వ యంత్రాంగాలు ఏకతాటిపై నిలబడి వాతావరణ ప్రతికూల మార్పులకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టవలసిందే. పర్యావరణ విధ్వంసం మానవాళి మనుగడకే విధ్వంసమని కళ్లుతెరవాల్సిందే. దీపంఉండగానే ఇల్లు చక్కదిద్దుకోనప్పుడు సమీప భవిష్యత్తులో అణువిధ్వంసంతో కాని లేదా వాతావరణ ప్రతికూల మార్పుల సంక్షోభాలతో కాని విశ్వమానవాళి, సమస్త జీవకోటి, నేల నీరు, గాలి నాశనం కావలసిందే. ప్రపంచ మానవాళి నివాసమైన భూమాతను కాపాడుకుంటూ 'ధరణితో దోస్తీ' చేయడానికి కార్యోన్ముఖులు కావలసిందే. •

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఎస్.బాల్‌రాజ్

ప్రపంచవ్యాప్తంగా భూస్వామ్య, పెట్టుబడిదారి, కార్పొరేట్ శక్తులు బలపడుతూ పేద ప్రజల, కార్మికులపై మహిళా ఉద్యోగుల, రైతు కూలీలపై ప్రత్యక్ష ఆర్థిక విధానాలతో దాడులు కొనసాగిస్తూ ధనవంతులు, కోటీశ్వరులు మరింత వేగంగా ఆర్థిక అభివృద్ధి చెందుతుంటే, మరోపక్క ప్రపంచంలోని అన్ని ఖండాలలో, దేశాలలో కార్మికులు, రైతులు, రైతుకూలీలు, ఉపాధి హామీ కార్మికులు, వ్యవసాయ కార్మికులు, సామాన్య మధ్యతరగతి ప్రజలు రోజురోజుకు పేదలు మరింత పేదలుగా అవుతున్నారంటే కారణం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ఆర్థిక విధానాలే కారణం. ఐరోపా దేశాలలో పెరుగుతున్న ఆర్థిక మాంద్యం, పెరుగుతున్న ధరలు కారణంగా ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, పేద మధ్యతరగతి ప్రజలపై వ్యతిరేక విధానాలతో ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న నిరసనలు, ప్రదర్శనలు, ఆందోళనలు జరుపుతూ ఐరోపాదేశాలలో ప్రభుత్వాలను కట్టడిచేస్తూ ప్రభుత్వాలను ఊపిరి తీసుకోకుండా చేస్తున్న చర్యలు నేడు ప్రపంచ కార్మిక, కర్షక, ప్రజలకు మేలుకొలుపుగా భావించాలి. వారు చేస్తున్న పోరాటం భారతదేశ కార్మిక, కర్షక లోకానికి మార్గదర్శి కావాలి. ఐరోపా ఖండంలోని ఫ్రాన్స్, జర్మనీ, పోలాండ్, రుమేనియా, గ్రీస్, ఇటలీ, యునైటెడ్ కింగ్‌డమ్, బెల్జియం, బ్రసెల్స్, నెదర్లాండ్స్ తదితర దేశాలలో కార్మికులు, కర్షకులు, పేద మధ్యతరగతి ప్రజలు తమ డిమాండ్ల సాధనకు రోడ్లపైకి వచ్చి పోరాటాలు, ఉద్యమాలు, ఆందోళనలు, సమ్మెలు నిర్వహిస్తూ నిరసన ధర్నాలు కొనసాగిస్తూ ప్రభుత్వాలు, కార్పొరేట్ పెట్టుబడిదారులకు సబ్సిడీలు, రాయితీలు ఘనంగా ఇస్తూ కార్మికుల కర్షకులకు ఇచ్చే సబ్సిడీలకు కోతను ఆపాలని, అదేవిధంగా పన్ను రాయితీ ఇవ్వాలని ఐరోపా కార్మికులు, కర్షకులు డిమాండ్ చేస్తున్నారు. అదే విధంగా ఆర్థిక మాంద్యం ఫలితంగా కార్మికుల, కర్షకులు సామాన్య పేద, మధ్యతరగతి ప్రజలపై పన్నుల భారం పెరిగి జీవన విధానం అస్తవ్యస్తం అయింది. దానికితోడు రష్యా, ఉక్రెయిన్ యుద్ధం వలన కార్మికులకు చెల్లించే పెన్షన్‌లో భారీగా కోతలు విధిస్తుంటే, ఇక పెన్షన్ పెంచాల్సిన అసవరం ఉన్నదని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఆందోళనలు ఉధృతం చేస్తున్నారు. వ్యవసాయదారులపై ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్న ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందుల ధరలకు తట్టుకోలేక చితికిపోయిన రైతుల బతుకులపై పెరుగుతున్న ఆర్థికభారం, తగ్గుతున్న ఆదాయం, రైతుల ఆందోళనలకు మరింత తెగింపు వచ్చింది. పలు ఐరోపా దేశాలలో రైతు వ్యతిరేక విధానాలను అమలుచేస్తూ మరిఇంత ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. దానికితోడు ప్రభుత్వాలు ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించేందుకు ఆయా దేశాల ప్రభుత్వాలు కార్మికుల రైతులపై ఆర్థికభారాన్ని మోపుతున్నారు. మరో



పక్క రైతుల పంటలను దెబ్బతీసే రీతిలో ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. జర్మనీ, ఇతర దేశాలలో ప్రభుత్వాలు రైతులకు డీజిల్ సబ్సిడీలు క్రమంగా తగ్గిస్తూ వ్యవసాయ పరికరాలు, ట్రాక్టర్లపై పన్నులను భారీగా పెంచుతూ మినహాయింపులను రద్దు చేసింది. దీంతో రైతులపై ఆర్థిక భారం పెరిగింది. దీనికి ఆగ్రహం చెందిన రైతులు, తమ ట్రాక్టర్లతో ఒకేసారి హారన్ కొడుతూ నిరసన, నినాదాలు చేస్తూ బెర్లిన్‌లో ప్రవేశించారు. ఫ్రెంచ్ రైతులు తమ ట్రాక్టర్లతో అనేకచోట్ల హైవేలను దిగ్బంధం చేశారు. పెరుగుతున్న ధరలు, ద్రవ్యోల్బణం, దిగజారుతున్న పనిచేసే పరిస్థితులను వ్యతిరేకిస్తూ వేతనాలపెంపు కోరుతూ పోరాడుతున్నారు. మనదేశంలోని రైతులకు వ్యతిరేకంగా బిజెపి ఎన్డీయే ప్రభుత్వాలు మూడు రైతువ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి పంటకు మద్దతుధర, ఎరువులు, విత్తనాలు, రైతులకు సబ్సిడీలను పెంచకుండా ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకిస్తూ భారతదేశ రైతులు దేశ రాజధానిని ముట్టడించి, రోడ్లపై వంటవార్పు చేసుకొని 13నెలల నిరంతరాయంగా పోరాటాలు, ఉద్యమాలు, ధర్నాలు, నిరసన ప్రదర్శనలు ఎర్రకోటపై జాతీయ జెండా ఎగురవేసి భారత ప్రభుత్వానికి సవాలు విసురుతూ ఢిల్లీ నగర వీధులలో ట్రాక్టర్లతో భారీ ర్యాలీలు తీయడంతో దిగివచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను అమలు చేయమని కేంద్ర ప్రభుత్వం తరపున స్వయాన మోడీగారే రైతులకు హామీ ఇచ్చి నేటివరకు నోటిఫికేషన్ ఇవ్వలేదు. దేశంలో 200 రైతు సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న ఢిల్లీ చలో మార్చ్'ను అడ్డుకునే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం రైతులకిచ్చిన వాగ్దానాన్ని అమలు చేయకపోగా ఢిల్లీ ప్రధాన రోడ్లను మూసేశారు. 144వ సెక్షన్ పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఐదువేల పారామిలటరీ పోలీసులతో ఎంతకైనా తెగించేలా పోలీసులకు కేంద్ర ప్రభుత్వం ఆదేశించడం అప్రజాస్వామికం. భారతదేశ కార్మికులు స్వాతంత్ర్యానికిపూర్వం తర్వాత నాటి బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశ ప్రభుత్వాలపై పోరాటాలు, ఉద్యమాలు చేసి 44 కార్మిక చట్టాలను, కార్మికులకు ప్రయోజనం కలిగించే వేలాది సెక్షన్లతో కార్మికుల హక్కులను కాపాడింది. కేంద్రంలోని ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన పది సంవత్సరాలలో 44 చట్టాల్లోని 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు కోడ్‌లు తీసుకొచ్చి పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు మేలుచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల, ఉద్యోగులసమస్యలైన షెడ్యూల్డ్ ఎంప్లాయ్‌మెంట్‌లలో కనీస వేతనాల జి.ఓ.లను వెంటనే సవరించి వేతనాలనుపెంచాలి. 2021లో తెచ్చిన ఐదు కనీస వేతనాల జి.ఓ.లను గెజిట్ చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచి అమలు చేయాలి. ప్రభుత్వరంగసంస్థల ప్రైవేటీకరణ ఆపాలి. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసివారిని పర్మినెంట్ చేయాలి. సంవత్సరానికి 200రోజుల పనిదినాలతో ఉపాధి హామీకల్పించాలి. రోజుకు రూ.600కూలిని నిర్ణయించాలి. అంగన్‌వాడీ, మధ్యాహ్నభోజనం స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించాలి. వారికి కనీస వేతనం 26 వేలు చెల్లించాలి. పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించి జిఎస్టీని తొలగించాలి. పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలి. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి. •

# ప్రజావాక్కు



### ఇన్ని ఖాళీలుంటే ఎలా?

తెలంగాణరాష్ట్రంలో విద్యావ్యవస్థఅగమ్యగోచరంగాఉంది. రాష్ట్రంలో మొత్తం 612మండలాలుంటే కేవలం 17 మండలాలకుమాత్రమే పూర్తిస్థాయి ఎంఈవోలున్నారు. అంటే 97శాతంమండలాలకు ఇంచార్జీ ఎంఈవోలే దిక్కు. విద్యాహక్కు చట్టం 2009ప్రకారం పిల్లలకు ప్రాథమిక, ప్రాథమికోన్నతస్థాయి విద్యను ప్రాథమిక హక్కుగా రాజ్యాంగం గుర్తించింది. ఇంతటి ప్రాముఖ్యం గల పోస్టులకు గత ఇరవై ఏళ్ల నుంచి భర్తీ చేయడం లేదు. ఎంఈఒ పోస్టు ఖాళీ అయితే హైస్కూల్ హెడ్‌మాస్టర్‌కు ఇంచార్జీ ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకొంటుంది తప్ప వీటిని ఏవిధంగా పూర్తిస్థాయిలో భర్తీచేయాలో ఆలోచించడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో పేద పిల్లలకు నాణ్యమైన విద్య ఎలా అందుతుంది.

-శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామ జిల్లా

### సలహాలు, సూచనలు పాటించాలి

**రాజ్యసభకు** అధికరణ 80ప్రకారంగా కళలు, సాహిత్యం, సాంస్కృతిక క్రీడారంగాలకుచెందిన పన్నెండుమందిని రాష్ట్రపతి నామినేట్ చేసే అవకాశం ఉన్నా దానిని పూర్తిస్థాయిలో వినియోగించడం లేదు. కుల గణన ప్రజాస్వామ్యం గురించి విస్తృతంగా చర్చజరుగుతున్న సమయంలోరామ్‌జెట్ మలాని లాంటి న్యాయకోవిదులు ఎవరిని రాజ్యసభలో నామినేట్ చేయడం లేదు. ప్రస్తుత తరుణంలో విదేశాంగ విధాన నిపుణులను అలాగే ప్రపంచ సరఫరా గొలుసులు తెగిన సందర్భంలో ఆర్థిక పరిణామాలపై విస్తృతంగా చర్చ చేసి తగు సలహాలు సూచనల పాటించాలి.

-భారత అవినాష్, జనగామ

### మోడీ ట్రిక్స్

**తనపాలనలో** జరిగిన వైఫల్యాలను ఒకటి, రెండు మంచి పనులు చేసి కప్పిపుచ్చుకునే ప్రయత్నాన్ని ఎన్నికలు జరగబోయే ముందు ప్రతిసారీ చేస్తుంటారు. అంతా తనవల్లేనని తాను ప్రధానిగా ఉండటం వల్లనే సాధ్యపడిందని ప్రచారం చేసుకుంటుంటారు. మొదటిసారి కాంగ్రెస్ అవినీతి, కుంభకోణాలు, రెండోసారి పూల్వామా ఘటన, ఇక ఇప్పుడు అయోధ్యలో రాములవారి విగ్రహప్రతిష్ఠ. నలుగురు ప్రముఖులకి ఒకేసారి భారతరత్నతో తన మార్క్ రాజకీయాన్ని ప్రదర్శించారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### రాజధానికి తరలిన రైతన్నలు

డిమాండ్ల సాధన కొరకు రైతన్నలు చలో ఢిల్లీ పేరుతో ఆందోళన బాటపట్టారు. పంటకు కనీసం మద్దతు ధర చెల్లించే చట్టం తీసుకురావడం, గత ఉద్యమ సమయంలో రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయడం, ఆనాటి ఆందోళనల్లో మరణించిన వందలాది మంది అన్నదాతల కుటుంబ సభ్యులకు పరిహారం చెల్లించడం, వివాదాస్పద 2020 విద్యుత్ చట్టాన్ని రద్దు చేయడం, భూసేకరణ చట్టం 2013ను పునర్ వ్యవస్థీకరణ చేయడం రైతుల ప్రధాన డిమాండ్లు. ఈ డిమాండ్లల్లో కొన్ని గతంలో కేంద్రం రైతులతో జరిపిన చర్చల్లో ఆమోదించినవే కావడం. రైతన్నల ఆగ్రహానికి కారణం. ఆరు నెలలకు సరిపడా ఆహార ధాన్యాలు, నిత్యవసరాలు వెంట తీసుకొని రైతుల ప్రయాణం ఢిల్లీవైపునకు సాగడం ఉద్యమతీవ్రతను తెలియచేస్తుంది. ప్రధాని జోక్యం చేసుకొని రైతుల డిమాండ్లకు పరిష్కారం చూపి ఆందోళనను తక్షణమే విరమింప చేయించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### స్కూల్ ఫీజుల భారం

**తెలంగాణ** రాష్ట్రంలోని కొన్ని ప్రైవేట్‌స్కూల్స్ యాజమాన్యం వారు ప్రతి సంవత్సరం వారి ఇష్టానుసారంగా స్కూల్ ఫీజులను పెంచుతున్నారు. ప్రస్తుతం మనదేశంలో విద్యావిధానం మొత్తం వ్యాపారంగా మారింది. దీనిపై ప్రభుత్వ నియంత్రణ అనేది లేదు. పిల్లల తల్లిదండ్రులు పనిచేసి సంపాదించే సంపాదన మొత్తం విద్యకే ఖర్చు చేయాల్సి వస్తోంది. దీనివల్ల దిగువ మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా చాలా నష్టపోతున్నారు. తీసుకుంటున్న ఫీజులకు అనుగుణంగానైనా అందరికీ నాణ్యమైన విద్యను అందించడం లేదు. విద్యార్థుల్లో మానసిక ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచేవిధంగా పాఠ్యాంశాలుండాలి.

-శ్రవణ్, హైదరాబాద్

### గురుకుల లెక్చరర్స్?

**తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం గురుకుల లెక్చరర్స్ పోస్టుల ఫలితాలను కూడా విడుదల చేయాలి. పిజిటి ఫలితాలను విడుదల చేసింది. టిజిటి ఫలితాలను కూడా వెంటనే విడుదల చేయాలి. పోస్టు గ్రాడ్యుయేషన్, పిహెచ్‌డి, బి.ఎడ్ విద్యార్హత కలిగిన వారు లెక్చరర్ ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. పిజిటి సెలెక్ట్ అయినవారు తిరిగిలెక్చరర్ పోస్టుకుకూడా సెలెక్ట్ అయ్యే అవకాశం ఉంది. కనుక లెక్చరర్ పోస్టులను కూడా విడుదల చేయాలి. బిఎడ్ పూర్తిచేశారు. పి.హెచ్‌డిలు కూడా పూర్తి చేశారు.

-రాపాక రవీందర్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com



## లోక్‌సభ ఎన్నికల ముందు ఇండియా కూటమికి మరో దెబ్బ

### ఎన్నికల్లో ఫరూక్ పార్టీ ఒంటరి పోటీకే నిర్ణయం

**శ్రీనగర్,ఫిబ్రవరి 15:** ప్రతిపక్ష ఇండియ కూటమికి మరో ఎదురు దెబ్బ తగిలింది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకి దిగనున్నట్లు జమ్మూకశ్మీర్‌కు చెందిన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ప్రకటించింది. పార్లమెంట్ ఎన్నికల్లో ఇతర రాజకీయ పార్టీలతో పొత్తు లేకుండా నేషనల్ కాన్ఫరెన్స్ స్వతహాగా పోటీ చేస్తుందని ఆ పార్టీ అధినేత ఫారుక్ అబ్దుల్లా వెల్లడించారు. సీట్ల భాగస్వామ్యానికి సంబంధించినంత వరకు, నేషనల్ కాన్ఫరెన్స్ తన సొంత బలంలో ఎన్నికల్లో పోటీ చేస్తుందని నేను స్పష్టం చేస్తున్నా. దీని గురించి రెండు అభిప్రాయాలు లేవు. ఇకపై దీనిపై ఎలాంటి ప్రశ్నలు లేవు అని పేర్కొన్నారు. కాగా మూడు సార్లు జమ్మకాశ్మీర్ ముఖ్యమంత్రిగా పనిచేసిన ఫారుక్ అబ్దుల్లా ఇండియా కూటమిలో బలమైనపార్టీగా ఉంది.

ప్రతిపక్ష కూటమి అన్ని సమావేశాలకు హాజరయ్యారు. అయితే తన అనూహ్య నిర్ణయం వెనక కారణాలు అబ్దుల్లా వెల్లడించలేదు. సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలోని బిజెపిని గద్దె దించడమే లక్ష్యంగా ఏర్పడిన ప్రతిపక్ష ఇండియా కూటమి నుంచి ఒక్కోక్క పార్టీ తప్పుకుంటున్నాయి. ఈ కూటమి ఏర్పాటుకు కీలకంగా వ్యవహరించిన జెడియ చీఫ్, బీహార్ సిఎం నితీష్ యూటర్న్ తీసుకున్నారు. మహాకూటమి ప్రభుత్వం నుంచి తప్పుకున్న ఆయన, ఎన్డీయే మద్దతుతో తొమ్మిదోసారి బీహార్ సిఎంగా ప్రమాణం చేసి కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేశారు.

మరోవైపు ఢిల్లీ, పంజాబ్‌లో ఒంటరిపోటీ చేస్తామని ఆప్ చీఫ్, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. అలాగే టిఎంసి అధినేత్రి బెంగాల్ సిఎం మమతా బెనర్జీకూడా తమ రాష్ట్రంలో కాంగ్రెస్‌తో పొత్తు వుండబోదని ఇప్పటికే స్పష్టం చేశారు. గత నెలలో అబ్దులా ఇండియా కూటమి సీట్ల షేరింగ్ ఏర్పాటుపై ఏకాభిప్రాయం లేకపోవ డంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఒక ఒప్పందా నికి రావాల్సిన ఆవశ్యకత నొక్కిచెప్పారు. దేశాన్నిరక్షించాలంటే, ముందుగా విభేధాలను మరిచిపోయి దేశం గురించి ఆలోచించాలని పేర్కొన్నారు.

ఇదిలా ఉండగా.. జమ్మూ కాశ్మీర్ క్రికెట్ అసోసియేషన్‌లో జరిగిన ఆర్థిక అవకతవకలకు సంబంధించిన ఇటీవలే కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అబ్దుల్లాకు సమన్లు జారీ చేసింది. అయితే ఆయన వీటిని దాటవేశారు.

## 22వరకూ మాజీ సిఎం సోరెన్‌కు జ్యుడిషియల్ కస్టడీ

**రాంచి,ఫిబ్రవరి 15:** మనీలాండరింగ్ నిరోధక చట్టం కిందకేసులు విచారించే కోర్టు జార్ఖండ్ మాజీ సిఎం హేమంత్‌సోరెన్‌కు జ్యుడిషియల్ కస్టడీ విధించింది. భూకుంభకోణంలో భారీ ఎత్తున అవినీతి జరిగిందని, ఇందుకు అనుగుణంగానే వారికి అనేకముడుపులు ముట్టాయని, వాటిని ఇతర మార్గాలకు మళ్లించారన్న అభియోగాలపై ఇడి మాజీ సిఎం హేమంత్ సోరెన్‌పై కేసులునమోదుచేసిన సంగతి తెలిసిందే. చివరకు ఆయన్ను అదుపులోకి తీసుకున్న ఇడి అధికారులు కోర్టుకు హాజరుపరిచారు. విచారణకు సహకరించడంలేదని మరింతగా వివరాలు రాబట్టాల్సిన అవసరం ఉందని ఇడి కోర్టుకు నివేదించింది. జార్ఖండ్‌ముక్తిమోర్చా ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్‌గా హేమంత్ సోరెన్ కొనసాగుతున్న సంగతికూడా తెలిసిందే. కాంగ్రెస్, జెఎంఎం సంయుక్త కూటమిగా ఏర్పడి జార్ఖండ్‌లోప్రభుత్వం ఏర్పాటుచేసింది. సోరెన్‌ను ఇడి అధికారులు జనవరి 31వ తేదీ అరెస్టు చేసారు. అప్పటినుంచి ఇడి కస్టడీలోనే ఉన్న సోరెన్‌ను అధికారులు కోర్టుకు హాజరుపరిచారు. ఈనెల 22వ తేదీవరకూ సోరెన్‌ను జ్యుడిషియల్ కస్టడీకి పంపిస్తున్నట్లు న్యాయమూర్తి ఆదేశాలు జారీచేసారు. ఈసందర్భంగా అడ్వకేట్ జనరల్ రాజీవ్‌రంజన్ మాట్లాడుతూ తాము బెయిల్ పిటిషన్ దాఖలుచేస్తామని చెప్పారు. సోరెన్‌ను బిర్సా ముండా సెంట్రల్‌జైలుకు తరలించారు. గతనెల 31వ తేదీనుంచి ఇడి కస్టడీలో ఉన్న సోరెన్‌ను చివరకు జ్యుడిషియల్ కస్టడీకి పంపించారు. ముందు ఐదురోజులు మాత్రమే అనుమతించారు. ఆ తర్వాత మరో ఏడురోజుల పాటు పొడిగించారు.

## 'నోట్ల కంటే ఓట్లకే శక్తి ఎక్కువని రుజువైంది'

### సుప్రీం తీర్పుపై కాంగ్రెస్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమంటూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కేంద్రం, ఈసీ తీరుపై విమర్శలు గుప్పించింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దీనిపై స్పందిస్తూ, 'ఎన్నికల బాండ్లను మోడీ ప్రభుత్వం కమీషన్లకు మాధ్యమంగా మార్చేసింది. గురువారం ఇది కోర్టులో రుజువైంది' అని దుయ్యబట్టారు. 'మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఎన్నికల బాండ్ల పథకం, పార్లమెంట్ ఆమోదించిన రెండు చట్టాలను, రాజ్యాంగాన్ని ఉల్లంఘించిందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నోట్ల కంటే ఓట్లకే శక్తి ఎక్కువ అనే వాస్తవాన్ని ఈ తీర్పు బలపర్చింది. దీన్ని మేం స్వాగతిస్తున్నాం' అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ 'ఎక్స్'లో రాసుకొచ్చారు. చందాలిచ్చే దాతలకు ప్రత్యేక అధికారాలు కల్పిస్తున్న మోడీ ప్రభుత్వం అన్నదాతలకు పదే పదే అన్యాయం చేస్తోందని ఆయన దుయ్యబట్టారు. వివిప్యాట్ల సమస్యలపై రాజకీయ పార్టీలతో సమావేశమయ్యేందుకు ఇసి ప్రతిసారీ నిరాకరిస్తోందని, ఈ అంశాన్ని కూడా సుప్రీం కోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

ఓటింగ్ ప్రక్రియ అంతా పారదర్శకంగా జరుగుతుంటే, రాజకీయ పార్టీలతో సమావేశమయ్యే విషయంలో ఎందుకింత మొండితనంగా వ్యవహరిస్తున్నారని ఇసిని ప్రశ్నించారు. ఎన్నికల బాండ్ల పథకం సమాచార హక్కు, ఆదాయపు పన్ను చట్టాలను ఉల్లంఘిస్తోందని సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొంది. ఈ విరాళాలు క్విడ్ ప్రోకోకు దారితీయొచ్చని అనుమానం వ్యక్తం చేసింది. ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమని, వెంటనే ఎన్నికల బాండ్ల జారీని ఎస్‌బిఐ నిలిపివేయాలని ఆదేశించింది.

## మరో భారీ నౌకను ధ్వంసం చేసిన ఉక్రెయిన్ సముద్ర డ్రోన్!

**మాస్కో, ఫిబ్రవరి 15:** రష్యాకు చెందిన భారీ ల్యాండింగ్ నౌక 'సీజర్ కునికోవ్'ను ధ్వంసం చేసినట్లు ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ ప్రకటించింది. ఈ దాడి క్రిమియా జలాల్లో జరిగినట్లు వెల్లడించింది. ఈ మేరకు ఒక విడియోను విడుదల చేసింది. ఈ నౌకపై మాగురా-వీ5 శ్రేణి సముద్ర డ్రోన్లతో స్పెషల్ ఫోర్స్‌లోని యూనిట్-13 దాడి చేసినట్లు తెలిపింది. దీంతో ఈ నౌక మునిగిపోవడం మొదలుపెట్టింది.

ఇక్కడ రష్యా దళాలు సహాయ కార్యక్రమాల కోసం హెలికాప్టర్లను కూడా ఉపయోగించినట్లు కొన్ని కథనాలు చెబుతున్నాయి. ప్రాణనష్టం వివరాలు తెలియరాలేదు. మాస్కో మాత్రం ఈ ఘటనలపై మౌనం వహిస్తోంది. దీనిపై ప్రశ్నకు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ, ఈ విషయాన్ని రక్షణ శాఖలోని వారిని అడగాలన్నారు.

సీజర్ కునికోవ్‌ను రష్యా ప్రాజెక్ట్ 775 కింద తయారు చేసింది. ఇది 87 మంది సిబ్బందిని తీసుకెళ్లగలదు. సిరియా, జార్జియా, ఉక్రెయిన్ యుద్ధాల్లో ఇది కీలక పాత్ర పోషించింది. ఇటీవల కాలంలో రష్యాకు చెందిన చాలా ముఖ్య నౌకలు నల్ల సముద్రంలో ఉక్రెయిన్ దెబ్బకు మునిగిపోయాయి. ఒక దశలో రష్యా నల్ల సముద్ర దళంలోని నౌకలను నోవోరోస్యాక్ పోర్టు తరలించాల్సి వచ్చింది.

ఫిబ్రవరి నెలలోనే ఉక్రెయిన్ రెండు నౌకలను ముంచినట్లైంది. 1వ తేదీన జరిపిన దాడిలో ఒక మిసైల్ బోటును ధ్వంసం చేసింది. అప్పుడు కూడా మాగురా వినియోగించింది. గతంలో జెట్‌స్కీలుగా వాడిన వాటితో ఉక్రెయిన్ ఈ సముద్ర డ్రోన్లను అభివృద్ధి చేసింది. వీటిని రిమోట్ కంట్రోల్ సాయంతో విడిగా లేదా గుంపుగా కూడా వినియోగించవచ్చు. నాటో కూటమి రక్షణ మంత్రుల సమావేశానికి ముందు సెక్రటరీ జనరల్ జేన్స్ స్టోలెన్‌బెర్గ్ మాట్లాడుతూ, రష్యా నల్లసముద్ర దళం భారీగా దెబ్బతినడంతో ఉక్రెయిన్ ధాన్యం ఎగుమతుల కారిడార్ సాధ్యమైందని పేర్కొన్నారు.

# అజిత్‌పవార్‌దే నిజమైన ఎన్సీపీ!



### మహారాష్ట్ర స్పీకర్ రాహుల్ నర్వేకర్ ఉత్తర్వులు

**ముంబయి, ఫిబ్రవరి 15:** ఎన్సీపీనుంచి చీలిక వర్గం ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయలేమని, వారంతా కూడా పార్టీ అభిమతానికిఅనుగుణంగా నడుచుకున్నారని, కొత్తప్రభుత్వం ఏర్పాటుకోసం బిజెపితోను, శివసేనతోను కలిసి పనిచేసారని ఈతరుణంలో వారిపై అనర్హత వేటు వేయలేమని మహారాష్ట్ర స్పీకర్ రాహుల్ నర్వేకర్ స్పష్టం చేసారు. శరద్‌పవార్ స్థాపించిన ఎన్సీపీనుంచి ఆయన సమీపబంధువు అజిత్‌పవార్ నాయకత్వంలో 41 మంది ఎమ్మెల్యేలు శివసేన షిండే ప్రభుత్వానికి మద్దతునిచ్చిన సంగతి తెలిసిందే. అందులోభాగంగానే అజిత్‌కు డిప్యూటి సిఎం పదవిని ఇచ్చారు. ఇదే తరహాలోనే శివసేననుంచి ఒక వర్గం బ్రేక్ అయి షిండేనాయకత్వంలో బిజెపికి మద్దతివ్వడంద్వారా అప్పట్లో మహా కూటమి ప్రభుత్వాన్ని కూలదోసి కొత్తప్రభుత్వం ఏర్పాటయింది. తదనంతరం ఎన్సీపీలో కూడా చీలికను తెచ్చి అజిత్‌పవార్ నేతత్వంలో 41 మంది ఎమ్మెల్యేలు షిండేబిజెపి ప్రభుత్వానికి మద్దతుపలికారు. వీరంతా ప్రత్యేక కూటమిగా మద్దతిచ్చారని ప్రభుత్వం ఏర్పాటులో సహకరించారని స్పీకర్ అభిప్రాయపడ్డారు. కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించినట్లుగానే తాముసైతం అజిత్‌పవార్ ఆధ్వర్యంలోని ఎన్సీపీనే నిజమైన రాజకీయ పార్టీగా గుర్తిస్తున్నట్లు వెల్లడించారు. అజిత్‌పవార్‌కు శాసనసభలో 41 మంది ఎమ్మెల్యేలతో మద్దతిస్తున్నారన్నది నిర్వివాదాంశమని అందువల్ల వారిపై అనర్హత వేటు వేయాలన్న అన్ని పిటిషన్లను తిరస్కరిస్తున్నట్లు నర్వేకర్ చెప్పారు. సుప్రీంకోర్టు సైతం గతనెలలో నర్వేకర్‌కు సూచనలిస్తూ ఈనెల 15వ తేదీలోపు అనర్హత పిటిషన్లపై నిర్ణయాలను ప్రకటించాలని సూచించింది. చీలికకు ముందు ఎన్సీపీకి మొత్తం 53 మంది ఎమ్మెల్యేలున్నారు. ఆ తర్వాత 41 మంది అజిత్‌పవార్‌వైపు మళ్లారు. కేవలం 12 మంది మాత్రమే శరద్‌పవార్‌వైపు ఉన్నారు. గత వారంలోనే ఎన్నికల సంఘం అజిత్‌పవార్ వర్గాన్నే అసలైన ఎన్సీపీగా గుర్తిస్తున్నామని, పార్టీ గుర్తు, పార్టీపేరు గోడగడియారం గుర్తును అజిత్‌వర్గానికే కేటాయించామని వెల్లడించింది. అంతేకాకుండా పార్టీకి కొత్తపేరు, కొత్త గుర్తును అందచేయాలని కోరడంతో కొత్తపార్టీని నేషనలిస్టు కాంగ్రెస్‌పార్టీ శరచ్ఛంద పవార్‌గా సూచించింది.

అయితే కేంద్ర ఎన్నికల సంఘం సంఖ్యాపరమైన బలం ఆధారంగానే నిర్ణయాన్ని ప్రకటించిందని, ఇపుడు నర్వేకర్‌కూడా అదేవిధంగా వ్యవహరించారని అజిత్‌వర్గం ఆరోపిస్తోంది. ఈ చర్యలను పవార్ వర్గం ప్రజాసామ్యాన్ని హత్యచేసినట్లుగా ఉందని వ్యాఖ్యానించింది. ప్రస్తుతం ఎన్నికల సంఘం ఉత్తర్వులపై ఎన్సీపీ శరద్‌పవార్‌వర్గం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ప్రస్తుత స్పీకర్ నిర్ణయం కూడాసేన వర్సెస్ సేన అన్నట్లుగానే ఉంది. ఏక్‌నాథ్‌షిండేవర్గాన్నే నిజమైన శివసేనగా గుర్తించారు. ఉద్ధవ్‌థాకరే వర్గానికి కొత్తపేరు కొత్త గుర్తును కేటాయించింది.

## చేతిలో చేయి వేసుకుని అనంత లోకాలకు..

### డచ్ మాజీ ప్రధాని దంపతుల కారుణ్య మరణం



**డచ్, ఫిబ్రవరి 15:** నెదర్లాండ్స్ మాజీ ప్రధాని డ్రైస్ వాన్ అగ్ట్(93) ఆయన భార్య యూజినీ (93) కారణ్య మరణంతో లోకాన్ని విడిచారు. దీర్ఘకాలంగా వేధిస్తున్న అనారోగ్య సమస్యల కారణంగానే వీరు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు డ్రైస్ స్థాపించిన మానవ హక్కుల సంస్థ 'ది రైట్స్ ఫోరమ్' వెల్లడించింది. డ్రైస్ వాన్ 2019లో బ్రెయిన్ హేమరేజ్ బారినపడ్డారు. చికిత్స తీసుకున్నా దాని నుంచి పూర్తిగా కోలుకోలేకపోయారు. యూజినీ కూడా అనారోగ్యానికి గురయ్యారు. దీతో కారుణ్య మరణానికి సిద్ధమయ్యారు. ఒకరి చేతిని మరొకరు పట్టుకుని, కళ్లలోకి చూసుకుంటూ స్వస్థలమైన నిజ్మెజన్‌లో 70యేళ్ల తమ దాంపత్య జీవితానికి ముగింపు పలికారు. 1977 నుంచి 1982 వరకు డ్రైస్ ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. క్రిస్టియన్ డెమొక్రటిక్ అప్పీల్ పార్టీ నుంచి వచ్చిన తొలి ప్రధాని. ఇదిలా ఉండగా, నెదర్లాండ్‌లో కారుణ్య మరణం 2002లో చట్టబద్ధమైంది. ఆరు షరతులతో దీన్ని అమలు చేశారు. కారుణ్య మరణం కావాలనుకునేవారు అందుకు తగ్గ కారణాలు చూపించాల్సి ఉంటుంది. భరించలేని బాధలు, అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం పొందలేకపోవడం వంటివి ఇందులో ఉంటాయి. అనుమతి పొందిన వారికి వైద్యులు విషపు ఇంజెక్షన్‌ను ఇస్తారు. చట్టమైన తర్వాత నుంచి నెదర్లాండ్స్‌లో కారుణ్య మరణాల సంఖ్య పెరిగినట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. 2021లో 16 జంటలు ఏకకాలంలో ప్రాణాలు కోల్పోగా, 2022లో ఆ సంఖ్య 29కి చేరింది.



## కేన్సర్‌కి రష్యా వ్యాక్సిన్లు..

### టీకా తయారీ కీలకదశలో ఉన్నదన్న పుతిన్!

**మాస్కో, ఫిబ్రవరి 15:** కేన్సర్‌కి రష్యా శాస్త్రవేత్తలు వ్యాక్సిన్ తయారు చేస్తున్నట్లు దేశాధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తెలిపారు. ప్రస్తుతం టీకా తయారీ కీలక దశలో ఉందని, త్వరలో దీన్ని అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. మాస్కోలో భవిష్యత్తు టెక్నాలజీపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 'కేన్సర్ వ్యాక్సిన్, రోగనిరోధక శక్తిని పెంచే కొత్త మందు తయారీకి అతి చేరువలో ఉన్నాం. రాబోయే రోజుల్లో వీటిని చికిత్సల్లో ఉపయోగిస్తారని ఆశిస్తున్నాం' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాక్సిన్ ఏ విధమైన కేన్సర్లను నయం చేస్తుందనే విషయాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు. ఇప్పటికే పలు దేశాలు వివిధ రకాల కేన్సర్లను టీకాలను తయారు చేస్తున్నాయి. బ్రిటన్ ప్రభుత్వం జర్మనీకి చెందిన బయోఎన్‌టెక్ అనే సంస్థతో కేన్సర్ వ్యాక్సిన్ కోసం ఒప్పందం చేసుకుంది. 2030 నాటికి పది వేల మంది రోగులకు దీన్ని ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం పలు రకాల కేన్సర్లకు కారణమయ్యే హ్యూమన్ పాపిలోమా వైరల్ కట్టడికి, కాలేయ కేన్సర్‌కు కారణమయ్యే హైపటైటిస్-బి నివారణకు అవసరమయ్యే ఆరు వ్యాక్సిన్లకు అనుమతులు లభించాయి. భారత వైద్య పరిశోధన మండలి గణాంకాల ప్రకారం దేశంలో 2026 నాటికి 20 లక్షల మంది దీని బారిన పడే అవకాశం ఉందని అంచనా. భారత్‌లో 2019లోనే 12 లక్షల కేన్సర్ కేసులు నమోదుకాగా, 9.3లక్షల మంది మరణించారని లాన్సెట్ జర్నల్ పేర్కొంది. రష్యా వాక్సిన్ అందుబాటులోకి వస్తే, భారత్‌లో ఎంతో మందికి ఉపయోగకరంగా ఉంటుంది.

## వజ్రాల వ్యాపారికి బిజెపి రాజ్యసభ సభ్యత్వం!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** బిజెపి రాజ్యసభ అభ్యర్థుల రెండో జాబితాను విడుదల చేసింది. అయితే గుజరాత్ నుంచి జెపి నడ్డా, గోవింద్ భాయ్ డోలాకియా, మయాంక్‌భాయ్ నాయక్, శ్వంత్ సిన్హ్ జలంసింహ పర్మార్‌లను ఎంపిక చేసింది. అయితే ప్రస్తుతం గోవింద్ భాయ్ డోలాకియా ఎవరు? ఆయనను బిజెపి ఇంత ప్రాధాన్యం ఇవ్వటం ఏంటి?అని చర్చ జరుగుతోంది. రాజ్యసభ అభ్యర్థిగా ఆయన పేరును ప్రకటించిన అనంతరం గోవింద్ భాయ్ డోలాకియా మీడియాతో మాట్లాడారు. వ్యవసాయ కుటుంబంలో పుట్టిన నా ప్రయాణం వ్యాపారవేత్తగా సాగటం ఆనందం. కొన్ని గంటల ముందు నేను రాజ్యసభ అభ్యర్థిగా ఎంపిక అయినట్లు తెలిసింది. అయితే నా పేరును ఫైనల్ చేసేముందు బిజెపి అధిష్టానం ఆలోచించి ఉండాల్సిందని అన్నారు. గుజరాత్‌లోని సూరత్‌లో శ్రీరామకృష్ణా ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి సంస్థకు గోవింద్ భాయ్ డోలాకియా వ్యవస్థాపకుడు, చైర్మన్. ఇది సూరత్ కేంద్రంగా ఉన్న వజ్రాల తయారీ కంపెనీ. 1970లో ఈ వజ్రాల కంపెనీని ఆయన ప్రారంభించారు. లింక్డ్ఇన్ ప్రొఫైల్ ప్రకారం ఆయన కంపెనీలో అయిదువేల మంది ఉద్యోగులు ఉన్నారు. కంపెనీ మొత్తం ఆదాయం ప్రస్తుతానికి 1.8 బిలియన్ డాలర్లు ఉన్నట్లు సమాచారం. ఇక ఆయన ఒక ప్రముఖ ప్రజావక్త. సామాజికసేవకుడు. దేశంలో పేరుమోసిన పలు విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాల్లో వక్తగా వ్యవహరించారు. 2011లో అయోధ్యలోని రామ మందిరం నిర్మాణం కోసం రూ.11 కోట్ల భారీ మొత్తాన్ని విరాళంగా ప్రకటించారు.

2014లో తన దాతృత్వం ద్వారా ఎస్‌ఆర్‌కె నాలెడ్జ్ ఫౌండేషన్‌ని స్థాపించారు. ఆమ్రేలికి చెందిన గోవింద్ భాయ్ డోలాకియా వజ్రాల వ్యాపార రంగంలో మొదట ఒక కార్మికుడిగా తన ప్రయాణం ప్రారంభించారు. తర్వాత అంచెలంచెలుగా వజ్రాల వ్యాపారిగా ఎదిగారు. ఇక తన కంపెనీలో పనిచేసే ఉద్యోగులకు దీపావళి సందర్భంగా బహుమతులు ఇస్తూ ఉద్యోగుల్లో మంచిపేరు సంపాదించుకున్నారు. గతంలో తన కంపెనీలో పనిచేసే 300 మంది ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులను గోవింద్ భాయ్ డోలాకియా సుమారు రూ.90 లక్షల ఖర్చుతో ఒక ప్రత్యేక ఎసి రైలు బుక్‌చేసి మరీ 10 రోజులుపాటు ఉత్తరాఖండ్ పర్యటన తీసుకెళ్లి వార్తల్లో నిలిచారు. ఆ కంపెనీలో పనిచేసే ఉద్యోగులంతా కాకాజీ అని ఆప్యాయంగా పిలుచుకుంటారు.

## సందేశ్‌కాలి లైంగిక వేధింపుల ఘటనపై దర్యాప్తునకు కమిటీ

### కేంద్రం కీలక నిర్ణయం

**కలకత్తా,ఫిబ్రవరి 15:** దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించిన పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖలీ లైంగిక వేధింపుల ఘటనపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. మహిళపై లైంగిక వేధింపులు, హింసకు సంబంధించిన ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు ఆరుగురు సభ్యులతో కూడిన ప్యానెల్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి కేంద్ర మంత్రి అన్నపూర్ణదేవి నేతృత్వం వహించనున్నారు. విచారణ, దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలతో కూడిన నివేదిక బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాకు అందించనుంది. ప్రతిమా భౌమిక్, సునీతాదుగ్గల్, కవితా పటీదార్, సంగీత యాదవ్, బ్రిజ్‌లాల్ మిగతాసభ్యులుగా ఉన్నారు. పశ్చిమ బెంగాల్‌లో మహిళల వేధింపులు నిత్యకృత్యంగా మారాయని, రాష్ట్రంలో శాంతిభద్రతలు కుప్పకూలాయని జెపి నడ్డా ఆరోపించారు. ఉత్తర 24పరగణాలజిల్లా బసిర్‌హత్ సబ్‌డివిజన్ లోని సందేశ్‌ఖలీలో సుకాంత్ మంజుదార్



నేతృత్వంలో బిజెపి కార్యకర్తలు చేపట్టిన నిరసనలు ఉద్రిక్తంగా మారాయి. పోలీసులు, నిరసనకారులు మధ్య జరిగిన ఘర్షణలో మజుందార్‌కు గాయాలయ్యాయి. ఉద్రిక్త పరిస్థితుల నడుమ సందేశ్‌ఖలీతో సహా చుట్టపక్కల గ్రామాల్లో సెక్షన్ 144ను అమలు చేసింది. సుందర్‌బన్ చిన్నద్వీపం సందేశ్‌ఖలీ,బంగ్లాదేశ్ సరిహద్దుకు అతి సమీపంలో ఉంటుంది. ఇప్పుడు ఆప్రాంతం చర్చనీయాంశంగా మారింది. మహిళలపై లైంగిక వేధింపులు, దాడులు తీవ్రమయ్యాయంటూ స్థానిక మహిళల ఆరోపిస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడం కలకలం రేపింది. స్థానికంగా ఉండే టిఎంసి నేత నచ్చిన వారిని పార్టీ ఆఫీసుకు తీసుకెళ్తారని,రాత్రంతా అక్కడే ఉంచి, ఉదయం ఇంటికిపంపిస్తారని ఓ మహిళ ఏడుస్తూ చెప్పేదృశ్యాలు ప్రకంపనలు సృష్టించాయి. ఈ ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తున్న పేరు షేక్ షాజహాన్. ఆయన స్థానిక జిల్లాపరిషత్ సభ్యుడు. అత్యాచారాలు, లైంగిక దాడులు,తమ భూమలను లాగేసుకున్నారని ఆయనపై ఆరోపణలున్నాయి. తాజా పరిణామాలతో వెస్ట్ బెంగాల్‌లో రాజకీయ దుమారం చెలరేగింది. సిఎం మమతా బెనర్జీ మౌనంగా ఉండటం సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మమతా బెనర్జీ పాలనలో మహిళలకు భద్రత కరువైందని బిజెపి సభ్యులు ఆరోపిస్తున్నారు.

## ఢిల్లీ హైకోర్టుకు బాంబు బెదరింపులు..

### అప్రమత్తమైన పోలీసులు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 15:** ఢిల్లీ హైకోర్టు వచ్చిన బాంబు బెదిరింపులు కలకం రేపాయి. గుర్తు తెలియని వ్యక్తులు ఢిల్లీ హైకోర్టుకు బాంబు బెదిరింపులను ఈ మెయిల్ ద్వారా పంపారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు హైకోర్టుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేశారు. ఢిల్లీ హైకోర్టులో భారీ బాంబు పేలుడు స్తంభిస్తుందని కోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఈ మెయిల్ వచ్చింది. ఫిబ్రవరి 15న హైకోర్టులో బాంబు పేల్చుతాం. ఈ పేలుడు ఢీల్లీలోనే అది పెద్దది కానుంది. ఎంత మంది భద్రతా బలగాలైన పెట్టుకోండి. అందరినీ పేల్చివేస్తాం అని గుర్తు తెలియని దుండగులు ఈమెయిల్‌లో బెదిరింపులుకు పాల్పడ్డారు. ఇదే రోజుల మరోవైపు బీహార్ డీజీపీకి వాట్సప్ ఆడియో క్లిప్ ద్వారా బాంబు బెదిరింపులు రావడం గమనార్హం. అయితే ఈ ఘటనలో నిందితుడిని కర్ణాటకలో పట్టుకున్నామని పోలీసులు తెలిపారు. అక్కడి నుంచి అతన్ని విచారణ కోసం పట్నా తరలించారు.

## మహువా మొయిత్రాకు ఇడి సమన్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** లోక్‌సభ బహిష్కృత ఎంపి, టిఎంసి నాయకురాలు మహువా మొయిత్రాపై ఇడి దృష్టిసారించింది. విదేశీ కరెన్సీ చట్టం ఉల్లంఘించారన్న అభియోగాలపై ఇడి అధికారులు ఆమెకు సమన్లు జారీచేసారు. సోమవారం ఇడి కార్యాలయంలో హాజరు కావాలని ఇడి ఆదేశాలు జారీచేసింది. గత ఏడాది డిసెంబరులోనే తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు, లోక్‌సభ ఎంపిగా బహిష్కరణకు గురయ్యారు. నైతికనియమావళి కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా ఆమెపై చర్యలుచేపట్టారు. లోక్‌సభలోప్రశ్నలు వేసేందుకు సొమ్ములు అన్న అభియోగాలపై ఎథిక్స్ కమిటీ ఆమెను విచారించింది. అయితే ఆమె తన బహిష్కరణను సవాల్‌చేస్తూ సుప్రీంకోర్టులో అప్పీలుచేసింది. ప్రస్తుతం ఈ పిటిషన్ పెండింగ్‌లో ఉంది. ప్రశ్నలు వేసినందుకుగాను మహువామొయిత్రా రెండుకోట్లవరకూ నగదు, విలాసవంతమైన బహుమతులు స్వీకరించారని, వ్యాపారి దర్శన్ హీరానందానినుంచి ప్రశ్నలు వేసినందుకు ఈ సొమ్ములు గుంజారని ఆమెపై ఫిర్యాదులు వచ్చాయి. నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేవిధంగా ఈప్రశ్నలు ఉన్నాయని అప్పట్లో మహువాపై ఆరోపణలు గుప్పించారు. అంతే కాకుండా ఒక ఎంపిగా పార్లమెంటరీ వెబ్‌సైట్‌తో తనకు ఉన్న ఈమెయిల్ ఐడి లింకులను వ్యాపారి హీరానందానికి ఇచ్చారని, దీనివల్ల హీరానందాని నేరుగాప్రశ్నలు పోస్టుచేసేందుకు



వీలవుతున్నదని ఎథిక్స్ కమిటీ నివేదిక ఇచ్చింది. అయితే ఈ లంచాల ఆరోపణలను మహువా మొయిత్రా తోసిపుచ్చారు. తాను తనసొంత వివరాలు మాత్రమే ఇచ్చానని, ఒకప్రజాప్రతినిధిగా ఇది తనకు అవసరమని ఆమె వాదించారు.

## ఎంపి పదవికి నటి మిమి చక్రవర్తి రాజీనామా

**కోల్‌కతా, ఫిబ్రవరి 15:** తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నేత మిమి చక్రవర్తి.. ఎంపి పదవికి రాజీనామాచేశారు. తనరాజీనామా పత్రాన్ని టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీకి అందజేశారు. కానీ ఆ రాజీనామాను దీదీ అమోదించలేదని తెలుస్తోంది. జాదవ్‌పూర్ నియోజకవర్గానికి చెందిన ఎంపి మిమిచక్రవర్తి.. స్థానిక టిఎంసి నేతల మధ్య సఖ్యతకుదరడంలేదు. అయితే ఆసమస్యలను తాను పరిష్కరించనున్నట్లు బెంగాల్ సిఎం వెల్లడించినట్లు తెలుస్తోంది. జాదవ్‌పూర్ కోసం కల కన్నానని, కానీ ఎన్నో అవరోధాలను ఎదుర్కోవాల్సి వస్తోందని, ఫిల్మ్ బ్యాక్‌గ్రౌండ్‌తో వచ్చినవ్యక్తిని కించపరచడం అలవాటైపోయిందని ఎంపి మిమి ఆరోపించారు. బెంగాల్ ఫిల్మ్‌స్టార్‌గా మిమికి మంచిగుర్తింపు ఉన్నది.

# గత ప్రభుత్వ నోటిఫికేషన్లకు ఉద్యోగాలు మేమిస్తున్నాం

## మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాల నోటిఫికేషన్ల పేరుతో నిరుద్యోగులను మోసం చేసిందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన రెండు నెలల్లోనే టీఎస్పీఎస్సీని ఏర్పాటు చేసి పూర్తి స్థాయి కమిషన్‌ను నియమించామని స్పష్టం చేశారు. గురువారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నోటిఫికేషన్లు వేశామని ఎక్కడా చెప్పలేదన్నారు.
బుధవారం నిర్వహించిన పోలీస్ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించిన నోటిఫికేషన్ గత ఏప్రిల్ 22న వేశారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆగిపోయిన వాటికి ప్రభుత్వం వచ్చిన రెండు నెలల్లోనే న్యాయపరంగా ఉన్న చిక్కులను పరిశీలించి సమస్యలను పరిష్కరించామని వివరించారు. బీఆర్ఎస్ నేతలు ఇంకా అధికారంలో ఉన్నామని అనుకుని బెదిరిస్తున్నారని ఇది సరైంది కాదనీ, సభ్యులు జాగ్రత్తగా మాట్లాడాలని హితవు పలికారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కేవలం రెండు నెలలే అవుతున్నదనీ, ఇంతలోనే నోటిఫికేషన్లు వేయలేదని బీఆర్ఎస్ నేతలు విమర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన కొద్ది నెలల్లోనే పూర్తి స్థాయిలో టీఎస్పీఎస్సీని ఏర్పాటు చేశామనీ, దీని ద్వారా నోటిఫికేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు. మీ ఉద్యోగాలు పోయాయని వేరే వాళ్లకు ఉద్యోగం రాదనుకుంటే ఎలా అని ఈ సందర్భంగా పొన్నం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

# అసెంబ్లీ సభ్యులకు కొత్త నిబంధనలు

## అసెంబ్లీలో ప్రకటించిన స్పీకర్ ప్రసాద్

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** శాసనసభ సభ్యులకు కొత్తగా కొన్ని నిబంధనలు విధిస్తూ స్పీకర్ గడ్డం ప్రసాద్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు గురువారం అసెంబ్లీలో వీటిని ప్రకటించారు. అసెంబ్లీ ఆవరణలో సభ్యులు నడుచుకోవాల్సిన తీరుతెన్నులను గూర్చి కొత్తగా రూల్స్ పెట్టారు. శాసనసభ సమావేశాలు జరుగుతున్న సమయంలో అసెంబ్లీ లోపల స్పీకర్ అనుమతి చేకుండా సభ్యులెవరూ మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, వీడియోలు ప్రదర్శన చేయకూడదని స్పష్టం చేశారు. అంతేకాకుండా అసెంబ్లీ సమావేశాలు నడుస్తున్న సమయంలో ఎమ్మెల్యేలు మీడియా పాయింట్ దగ్గర మాట్లాడకూడదని రూల్ పెట్టారు. కేవలం టీ తదితర బ్రేక్ టైం లేదా సభ వాయిదా పడిన తర్వాతే మీడియా పాయింట్ వద్ద సభ్యులు మాట్లాడవచ్చని తేల్చిచెప్పారు.

## సచివాలయం ఎదురుగా రాజీవ్‌గాంధీ విగ్రహం

# ఏర్పాటుపై పునరాలోచించాలి

## తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలి

## మండలిలో పిటిషన్ సమర్పించిన ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనమండలి సమావేశాలు గురువారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కాగానే 2024-25 ఓట్- ఆన్- అకౌంట్ బడ్జెట్‌పై చర్చను కొనసాగించాలని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సభ్యులను సూచించారు. సభ్యులు బడ్జెట్‌పై మాట్లాడారు. బడ్జెట్‌పై సభ్యుల ప్రసంగాలు పూర్తి కాగానే పిటిషన్లను సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పిటిషన్ సమర్పించారు. సచివాలయం ఎదురుగా రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు. సచివాలయం ఎదురుగా అమరజ్యోతి మధ్యలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం నిర్ణయించిందని గుర్తు చేశారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహం రూపంలో మార్పులు చేయాలని భావిస్తున్న నేపథ్యంలో రూపు రేఖలు పూర్తయిన తరువాత అయినా సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అలా కాకుండా తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలనుకున్న ప్రాంతంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి బుధవారం హడావుడిగా శంకుస్థాపన చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్టు కవిత తెలిపారు. దేశానికి సేవ చేసిన మాజీ ప్రధానమంత్రి దివంగత రాజీవ్‌గాంధీ పట్ల తమకు అపారమైన గౌరవం ఉందన్నారు. కానీ తెలంగాణ తల్లి తెలంగాణకు అత్యంత ముఖ్యమన్నారు. రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు మంత్రివర్గంలో తీసుకున్న నిర్ణయమని తెలిపారు.

# మేడారం మహాజాతరకు 6 వేల ఆర్టీసీ బస్సులు

## 51 సెంటర్ల నుంచి సర్వీసులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** తెలంగాణ కుంభమేళా మేడారం మహా జాతరకు టీఎస్ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈనెల 21 నుంచి ప్రారంభమయ్యే మేడారం మహా జాతరలో వన దేవతలను దర్శించుకోవడానికి దాదాపు కోటిన్నర మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.105 కోట్లతో ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు 6 వేల బస్సులను ఈనెల 18 నుంచి 25 తేదీ వరకు ఆపరేట్ చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.
ఈ జాతర కోసం ఈసారి ఏకంగా 51 సెంటర్ల నుంచి 6 వేల ప్రత్యేక బస్సులు నడిపించనుంది. అందులో కేవలం ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే 22 సెంటర్లు నుంచి 2500 బస్సులు ఆపరేట్ చేసే అవకాశం ఉంది. ఇక వరంగల్ నగరంలోని మూడు ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు నడుపనున్నారు. వాటిలో 10 నుంచి 15 లక్షల మంది భక్తులు ఆర్టీసీ సేవలను ఉపయోగించుకునే వీలు కలుగుతుంది. ఈ మేరకు మేడారం జాతరకు వచ్చే భక్తులను క్షేమంగా గమ్యస్థానానికి చేర్చనుంది.
ఇదిలా ఉండగా, ఆర్టీసీ బస్సుల్లో మహాలక్ష్మి స్కీం మేరకు మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించనున్నారు. ఇక పురుషుల కోసం ఆర్టీసీ కిలోమీటర్లను బట్టి చార్జీలు వసూలు చేయనుంది. ఈమేరకు ఆర్టీసీ అధికారులు పురుషులకు చార్జీల వివరాలను వెల్లడించారు.

# అహంభావం వల్లే కెసిఆర్‌కు ప్రజలు బుద్ధి చెప్పారు

## మేడిగడ్డపై ఆయన వ్యాఖ్యలు అనుచితం

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** అహంభావం, అవినీతి కారణంగానే తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కి ప్రజలు బుద్ధి చెప్పారని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ అన్నారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోతే కొంపలు మునిగిపోయినట్టు రాద్ధాంతం చేస్తున్నారని కేసీఆర్ అనడం వివేకవంతుడి లక్షణం కాదన్నారు. సుమారు 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన కేసీఆర్ ఇటువంటి వ్యాఖ్యలు చేయడం పద్ధతి కాదన్నారు. పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డితో కలిసి నారాయణ గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. శాసనసభకు ఎన్నికైన తరువాత ప్రతిపక్ష నేత కె చంద్రశేఖరరావు అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకపోవడాన్ని నారాయణ తీవ్రంగా తప్పు బట్టారు. గతంలో ప్రతిపక్షంలో ఉండగా శాసనసభ సమావేశాలను బహిష్కరించిన జయలలిత, జగన్, చంద్రబాబులను కేసీఆర్ కాపీ కొడుతున్నాడని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో గెలిచి అసెంబ్లీకి హాజరుకాని వారు అసలు ఎందుకు పోటీ చేయాలని, అలాంటి వాళ్లను ఎన్నికల కమిషన్ బహిష్కరించాలని నారాయణ డిమాండ్ చేశారు. అహంభావం పనికిరాదన్నారు. గతంలో అహంభావంతో వ్యవహరించిన ఫలితం ఇప్పుడు కాల్చేస్తుందన్నారు. హరీశ్‌రావుకు ఉన్నఫళంగా సీఎం కావాలని ఉన్నట్టు ఉందని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో నిరసన తెలియజేస్తున్న రైతులపై కేంద్రప్రభుత్వ అమానుష దౌర్జన్యాన్ని నిరసిస్తూ మీడియా సమావేశానికి నారాయణ నల్లచొక్కా ధరించి హాజరయ్యారు. ఎలక్టోరల్ బాండ్‌లను రద్దు చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్టు నారాయణ తెలిపారు.

## స్పోర్ట్స్ కోటాలో అర్హత సాధించిన వారికి

# జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా ఉద్యోగం కల్పించాలి

## పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకి తమ్మినేని లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో స్పోర్ట్స్ కోటాలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పోస్టులకు అర్హత సాధించిన వారికి ఉద్యోగ నియామకాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కని సీపీఎం రాష్ట్ర తమ్మినేని వీరభద్రం కోరారు. ఈ మేరకు తమ్మినేని వీరభద్రం గురువారం మంత్రికి లేఖ రాశారు. ఉద్యోగాల భర్తీలో స్పోర్ట్స్ కోటాలో 2 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 2012 ఆగస్టు 9న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో నంబర్ 74ను జారీ చేసిందని గుర్తు చేశారు. దీని ప్రకారం రాష్ట్రంలో మిగిలి ఉన్న 172 పంచాయతీ కార్యదర్శుల పోస్టుల భర్తీ కోసం 2021 సెప్టెంబర్ 6న తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్‌ను జారీ చేసిందని తమ్మినేని లేఖలో గుర్తు చేశారు. ఇందుకు సంబంధించిన రాతపరీక్షను 2021 డిసెంబర్ 21న నిర్వహించారు.
పరీక్ష రాసి రెండేళ్లు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నేటికి పరీక్షా ఫలితాలను వెల్లడించలేదు. దీంతో పరీక్ష రాసి ఉద్యోగం కోసం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న అభ్యర్థులు నిరాశ, నిస్పృలకు గురవుతున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం సర్పంచ్‌ల కాలపరిమితి ముగిసిందని.. స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగుతోందన్నారు. ఈ నేపథ్యంలోనే గ్రామాల్లో మెరుగైన సేవలు అవసరమన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం స్పోర్ట్స్ కోటా నిర్వహించిన ఈ పరీక్ష ఫలితాలను వెంటనే ప్రకటించి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ తమ్మినేని వీరభద్రం మంత్రి సీతక్కకి లేఖ రాశారు.

# కాంగ్రెస్‌లో చేరిన నీలం మధు

## కండువా కప్పి ఆహ్వానించిన దీపాదాస్ మున్షి



నీలం మధును పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు యువనేత నీలం మధు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గాంధీ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపా దాస్ మున్షి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి మధును కాంగ్రెస్ పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. గాంధీ భవన్‌కి బయలుదేరే ముందు చిట్కుల్ లోని మల్లిఖార్జున స్వామి దేవాలయంలో నీలం మధు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలతో వందలాది కార్యకర్తలతో గాంధీభవన్‌కు బయలుదేరారు.
కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేయడానికి అవకాశం కల్పించిన అధిష్టానానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలందరికి సంక్షేమం అందించే దిశగా ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు.



# రైతులకు ప్రశ్నించే హక్కు లేకుండా అణిచివేస్తున్న ప్రధాని మోడీ

## చైనా దురాక్రమణచేసినా రాజీపడుతున్న ప్రధాని

## కాంగ్రెస్ అగ్రనేత దిగ్విజయ్‌సింగ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** భారతదేశంలో రైతులు ప్రశ్నించకుండా నరేంద్రమోడి ప్రభుత్వం అణిచివేస్తున్నదని కాంగ్రెస్ అగ్రనేత దిగ్విజయ్ సింగ్ ఆరోపించారు. గురువారం గాంధీభవన్‌లో దస్‌సాల్ అన్యాయ్‌కాల్ అనే పేరుతో దిగ్విజయ్ సింగ్ డాక్యుమెంట్ విడుదల చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేటర్లకు కొమ్ముకాస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబాని, ఆదాని లాంటి కుబేరులకు మాత్రమే లాభం కలిగించేలా కేంద్ర ప్రభుత్వం ఒప్పొందాలు చేసుకుంటున్నదని దుయ్యబట్టారు. దేశ రాజధాని సరిహద్దులో రైతులు తమ హక్కుల సాధన కోసం ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోపోగా టియర్ గ్యాస్‌తో అణిచివేతకు ఒడిగట్టారని ఆవేదనవ్యక్తంచేశారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కులగణన చేపట్టడానికి నిర్ణయించిందని ఆయనతెలిపారు. దేశంలో కులగణ చేపట్టాలని మోడీ ప్రభుత్వంను డిమాండ్ చేసినా పట్టించుకోలేదని అన్నారు. భారతదేశంలో పెరుగుతున్న విద్వేషానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్‌జోడో న్యాయ యాత్ర చేస్తున్నారనిఆయన తెలిపారు. తన యాత్రలో రాహుల్‌గాంధీ ప్రధానంగా ఐదు సమస్యలు పరిశీలించారు. దేశంలో ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీలకుమోడీ సర్కార్ అన్యాయం చేస్తోంది. మహిళలకు రక్షణ లేకుండాపోయింది. స్వతంత్ర వచ్చిన తరువాత మోడీ లాంటి దుర్మార్గపు పాలన ఎప్పుడు చూడలేదని ఆయన అన్నారు. మన దేశం భూభాగం చైనా ఆక్రమించినా మోడీ మౌనంగా రాజీపడుతున్నారని అన్నారు. దేశ అప్పు 2014లో 55లక్షల కోట్లు ఉంటే ప్రస్తుతం 185లక్షల కోట్లకు పెంచారని అన్నారు. సైనికులను అగ్నిపథ్‌పేరుతో కాంట్రాక్టు పద్ధతిననియామకాలు చేయడం దురదృష్టం అని అన్నారు. గ్యాస్‌సిలెండ్ ధరలు పెంచారు. గరిష్ఠ ఉపాదిని కూడా తగ్గించారు. ధరల స్థిరికరణ చేయలేదు. రైతుల ఆదాయం రెట్టింపు చేయకపోగావారి వ్యవసాయాన్ని సంక్షోభంలో పడేలా వివాదస్పద చట్టాలు తెచ్చారని దిగ్విజయ్‌సింగ్ ఆరోపించారు.

# వేరుశనగ రైతులకు న్యాయం చేయాలి

## మండలిలో ఎమ్మెల్సీ కవిత స్పెషల్ మెన్షన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** శాసన మండలి సమావేశాల్లో బడ్జెట్‌పై చర్చ గురువారం కొనసాగి.. ముగించారు. బడ్జెట్‌పై సభ్యుల ప్రసంగాలు ముగిసిన అనంతరం స్పెషల్ మెన్షన్లను ప్రస్తావించాలని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సూచించారు. దీంతో బీఆర్ఎస్ సభ్యురాలు కల్వకుంట్ల కవిత వేరుశనగ రైతుల సమస్యను ప్రస్తావించారు. వేరుశనగ రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలని కోరారు. వేరుశనగ పంటకు కనీస మద్దతు ధర కల్పించకపోవడంతో అచ్చంపేట, నాగర్‌కర్నూల్ వ్యవసాయ మార్కెట్‌లో రైతులు నిరసనలు చేశారని కవిత గుర్తు చేశారు. వేరు శనగకు కనీస మద్ధతు ధర రూ. 6,377 ఉండగా.. రైతుల నుంచి రూ. 4 వేల నుంచి రూ. 5 వేలకే కొనుగోలు చేస్తున్నారని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎంఎస్పీ లేకపోతే అదనంగా రూ. 500 బోనస్ ఇస్తామని ప్రకటించారనగా రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి స్పందించి తాము ధాన్యానికి అదనంగా రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పామని.. కానీ ఇతర పంటలకు ఇస్తామని చెప్పలేదని అన్నారు.

# 70 రోజుల్లో ఒక్కరోజూ మేం సెలవు తీసుకోలేదు

## రాష్ట్రంలోని అన్ని తండాలకు బిటి రోడ్లు, ప్రత్యేక పాఠశాలలు

## సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలలో సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 15:** 70 రోజుల్లో ఏ ఒక్క రోజు కూడా మేం సెలవు తీసుకోలేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బంజారా సోదరులతో సమావేశమంటే కాంగ్రెస్ కుటుంబసభ్యులను కలిసినంత ఆనందమని పేర్కొన్నారు. గురువారంనాడు బంజారా భవన్‌లో నిర్వహించిన సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో ఆయన మాట్లాడారు. 1976లో బంజారాలను ఎస్టీ జాబితాలో ఇందిరాగాంధీ చేర్చారని, రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఉద్యోగాల్లో బంజారాలు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. దామాషా ప్రకారం నిధులు కేటాయించిన ఘనత సోనియాగాంధీది అని పేర్కొనారు. 'దొరల రాజ్యం పోవాలి. పేదల రాజ్యం రావాలని మీరు నినదించారు. మీ ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది'. సేవాలాల్ జయంతిని ఆప్షనల్ హాలీడేగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ఉత్సవాల నిర్వహణకు రూ.కోటీ కాదు. రూ.2 కోట్లు విడుదల చేస్తున్నాం. తక్షణమే జీవోను విడుదల చేయాలని అధికారులను ఆదేశిస్తున్నా నన్నారు. గ్రామ పంచాయతీలుగా మారిన అన్ని తండాలకు బీటీ రోడ్లు వేసే బాధ్యత మా ప్రభుత్వానిదే అని ప్రకటించారు.

## సోదరుని కోల్పోయిన బాధలోనూ..

# సమావేశాలకు డిప్యూటీ సిఎం భట్టి హాజరు

**హైదరాబాద్, ఫిబ్రవరి 15 , ప్రభాతవార్త :** ఒకవైపు సోంత అన్నను కోల్పోయిన బాధ...మరోవైపు రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు..అంతేకాదు.. ఉప ముఖ్యమంత్రి (ఆర్థిక వ్యవహారాలు )గా ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌కు శాసనసభలో సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత...ఈ రెండింటిని సమన్వయం చేసుకుంటూ గడచిన రెండు రోజులుగా బిజీగా ఉన్నారు మల్లు భట్టి విక్రమార్క...శనివారం రాష్ట్ర ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టారు. సోమ, మంగళవారాలలో చర్చ జరిగింది. మంగళవారం ఉదయం అన్న వెంకటేశ్వర్లు చనిపోయారన్న సమాచారంతో ఒక్కసారిగా శాసనసభలోని తన ఛాంబర్‌లో కుప్పకూలారు. అక్కడి నుంచి నేరుగా ఆస్పత్రికి వెళ్లి మరో అన్న ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవితో కలిసి భౌతిక కాయాన్ని సొంత ఊరు వైరా తీసుకువెళ్లారు. బుధవారం స్వగ్రామం స్నానాల లక్ష్మీపురంలో అంత్యక్రియలలో పాల్గొన్నారు. అంతేగాక మరుసటి రోజు గురువారం శాసనసభకు వచ్చారు. ఉదయంనుంచి మధ్యాహ్నంవరకు బడ్జెట్‌పై అధికారులతో సమీక్షించారు.

# ఆ మూడు జిల్లాల పేర్లు మార్చాలి

## నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ గుప్తా

**అసెంబ్లీ మీడియా పాయింట్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం చిహ్నాలను మూర్చేందుకు చూస్తున్న సందర్భంగా హైదరాబాద్‌ను భాగ్యనగరంగా, నిజామాబాద్‌ను ఇందూర్‌గా, అదిలాబాద్‌ను ఏదులాబాద్‌గా మార్చాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే (బిజెపి ) దన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ఈమేరకు గురువారం అసెంబ్లీన మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ఇచ్చినందుకు స్పీకరనకు ధన్యవాదాలు తెలిపారు. నిజామాబాద్ ఒకప్పుడు అన్నపూర్ణగా ఉండేదని కానీ ఇప్పుడు సమస్యల వలయంగా మారిందన్నారు. గడిచిన ఎనిమిదేళ్లలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క డబుల్‌బెడ్‌రూం ఇళ్లు కూడా ఇవ్వలేదని, ప్రస్తుతం కాంగ్రెస్ 3500ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పిందన్నారు. మరో 3500 ఇండ్లతో మొత్తం 7000 ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరానని, దానికి ప్రభుత్వం



సానుకూలంగా స్పందించిందని తెలిపారు. తెలంగాణ యూనివర్సిటికీ పర్మినెంట్ విసి లేదని, ఒక్కటే హాస్టల్‌లో 800మంది విద్యార్థులు ఉంటున్నారని,మరో హాస్టల్‌ను మంజూరు చేయాలని కోరారు. అలాగే టీచర్ స్టాఫ్ నియమించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. మనబస్తీ, మనబడి అసంపూర్తిగా ఉందని, 200మందికి ఒక్కటే టాయిలెట్ ఉందన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది లేరని,వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

# భారతీయ సంగీత మూలాలను సంగీత విద్వాంసులు వెలికితీయాలి

## 'స్వరఝురి'లో ఆరెస్సెస్ చీఫ్ మోహన్‌భగవత్

## హాజరైన సంగీత దర్శకులు ఎంఎం కీరవాణి, ఎఎం రత్నం తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** భారతీయ సాంస్కృతిక పునరుజ్జీవనానికి కళలు ఎంతో దోహదం చేస్తున్నాయని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సరసంఘ్ చాలక్ మోహన్ భగవత్ అన్నారు. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పోచారం మున్సిపల్ పరధిలోని అన్నోజిగూడలో భాగ్యనగర్ మహానగర్‌లో ఏర్పాటు చేసిన స్వరఝురి కార్యక్రమం గురువారం సాయంత్రం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్‌భగవత్‌తో పాటు ఆస్కార్ అవార్డు గ్రహీత ప్రముఖ సంగీత దర్శకులు ఎంఎం. కీరవాణీ, ఎఎం. రత్నం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ చీఫ్ మాట్లాడుతూ భారతీయ సంగీత మూలమైన వాటిని వెలికితీయాలని సంగీత కళాకారులను కోరారు. సంగీతంలో భారతీయ కరుణను పెంపొందించాలని సూచించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పూర్తిగా భారతీయ రాగలతోనే సంగీత రచన చేసిందని అన్నారు. స్వరఝురి ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులను, నిర్వహకులను ప్రత్యేకంగా అభినందించారు. స్వరఝురి కార్యక్రమంలో వివిధ రకాల వాద్యాలు లయబద్ధంగా వాయించారు. కళాకారులు ఎంపిక చేయబడ్డ 81 మంది ఘెష్ వాదకుల స్వరఝురి ఆహుతులను వీనుల విందు చేసింది. శంఖ, వేణు, శృంగ, ఆనక్, పణవ, ఝుల్లరి, త్రిభుజీ వాద్యాలతో



ఘట్‌కేసర్ మండలం అన్నోజిగూడ రాష్ట్రీయ విద్యాకేంద్రంలో ఆర్ఎస్ఎస్ నిర్వహించిన స్వరఝురి కార్యక్రమానికి హాజరైన చీఫ్ మోహన్ భగవత్ తదితరులు

భారతీయ రాగాల ఆధారంగా రూపొందించిన రచనలతో కూడిన వాయిద్యాలు ప్రేక్షకులను మంత్రముగ్దులను చేశాయి. శివలింగం, త్రిశూల వ్యూహం, రామ్‌మందిరం, కోదండం, భారతనౌకాదళ నూతన చిహ్నాం, శివాజీ కాలం నాటి అష్టభుజ, యుద్ధనౌకతేజస్, విక్రమ్ ల్యాండర్, రోవర్‌లతో పాటు సంఘ్ సమత కవాతు ప్రదర్శన చేశారు. ప్రత్యేకంగా పెద్దపులి పాట, లింగాష్టకం, రామ్ సియారామ్ వంటి ప్రదర్శనలు చూపరులను అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌తో పాటు ఆస్కార్ అవార్డు గ్రహీత సంగీత దర్శకులు ఎంఎం. కీరవాణి, ఆర్ఎస్ఎస్ మధ్యక్షేత్ర సంఘ్ ఛాలక్ నాగరాజు, తెలంగాణ ప్రాంత సంఘ్‌చాలక్ సుందర్ రెడ్డి, భాగ్యనగర్ సంఘ్‌చాలక్ కృష్ణ ప్రసాద్‌లతో పాటు సంగీత విద్యాంసులు ఎం. రత్నం, ఎల్లా వెంకటేశ్వర్‌రావు, ఆర్‌పీ. పట్నాయక్, కొమందూరి రామాచారి, కేఎం. రాధాకృష్ణ, ఎంఎం. శ్రీలేఖ, ప్రముఖ సంగీత విద్యాంసులు ప్రేమ రామ్మూర్తి, వేణుగాన విద్యాంసులు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఎల్లా బాల మురళి, వనజా ఉదయ్, డాక్టర్ జయప్రదా రామమూర్తి, రమాప్రభ, ఆర్ఎస్ఎస్ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 'సంక్షేమం'పై ఖర్చు నామమాత్రమే

**రెవెన్యూ రాబడి ఎక్కువ చూపారు**
**రెవెన్యూ లోటు తక్కువ చూపి తప్పుడు లెక్కలు**
**విద్య, వైద్య రంగాల్లోనూ ఖర్చు తక్కువే**
**2032-33నాటికి రూ. 2.52 లక్షల కోట్ల వడ్డీలు, అసలు చెల్లించాలి**
**ఆర్థిక క్రమశిక్షణ లోపభూయిష్టం.. కాగ్ ఆక్షేపణ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** బడ్జెట్ కేటాయింపులతో పోలిస్తే సం క్షేమ పథకాలపై ఖర్చు నామమాత్రమేనని కాగ్ పేర్కొంది. రెవెన్యూ రాబడి ఎక్కువ చూపి రెవెన్యూ లోటు తక్కువగా చూపారని కాగ్ ఆక్షేపించింది. గురువారం శాసనసభలో కాగ్ నివేదికలను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 2022 మార్చి నాటికి రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను కాగ్ వెల్లడించింది. విద్య, వైద్యం, నీటిపారుదల రంగాలకు సంబంధించిన అంశాలను వెల్లడించిన కాగ్ రెవెన్యూ రాబడి ఎక్కువ లోటును తక్కువగా చూపించినట్లు అభ్యంతరాలు తెలిపింది. విద్య, వైద్య రంగాలలో ఖర్చుల్లో వెనుకబడి ఉందని కాగ్ తెలిపింది. మొత్తం వ్యయంలో విద్యపై 8శాతం, ఆరోగ్యరంగంపై కేవలం 4శాతమే ఖర్చు చేసినట్లు లెక్కలు చూపింది. ఏపీ, తెలంగాణల మధ్య ఆస్తుల పంపిణీపై దృష్టి పెట్టలేదని ఆరోపించింది. రూ. 1.18లక్షల కోట్ల రుణాలను బడ్జెట్‌లో గత ప్రభుత్వం పేర్కొనలేదని వెల్లడించింది. అప్పులతోనే రెవెన్యూ లోటును భర్తీ చేయాల్సి వస్తోందని, రుణాలపై 2032 33 నాటికి రూ. 2.52లక్షల కోట్ల వడ్డీలను చెల్లించాల్సి రానుందని కాగ్ ఆందోళన వెలిబుచ్చింది.

ఈ ఆర్థిక భారం ప్రభుత్వంపై గణనీయమైన ఒత్తిడికి కారణమవుతుందని తెలిపింది. రెవెన్యూ రాబడి పెరిగినా మిగులును సాధించడంలో రాష్ట్రం విఫలమైందని కాగ్ వెల్లడించింది. జీఎస్‌డీపీతో పోలిస్తే ద్రవ్యలోటు, మొత్తం తీర్చాల్సిన రుణబాధ్యతలు నెరవేర్చకపోవడం జరిగిందని తెలిపింది. వడ్డీ చెల్లింపుల బాధ్యతను నెరవేర్చలేదని పేర్కొంది. ద్రవ్యలోటు తక్కువగా చూపిందని తెలిపింది. రాష్ట్రం తీర్చాల్సిన అప్పులు రూ. 3,14,663కోట్లుకాకుండా రూ. 1,18,955కోట్ల బడ్జెటేతర రుణాలను, వాటి తప్పనిసరి ఖర్చుల వాటా రెవెన్యూ రాబడిలో 50శాతంగా, వ్యయంలో 46శాతం నమోదైందని తెలిపింది. మూలధన వ్యయాల్లో గణనీయంగా 81శాతంగా ఉందని, ఇంకా పూర్తికాని నీటి పారుదల ప్రాజెక్టులపై రూ. 1,09,612 కోట్ల భారీ మూలధన వ్యయం అయిందని తెలిపింది. బడ్జెట్ వెలుపలి అప్పులలో సింహభాగం రూ. 66854కోట్లను కాళేశ్వరం ప్రాజెక్టు కార్పొరేషన్‌వని, గరిష్ట చెల్లింపు వ్యవధి 14 ఏళ్లుకాగా, వచ్చే 14ఏళ్లలో భారం రూ. 1,45,545కోట్లని తెలిపింది. రాష్ట్రం రెవెన్యూ లోటును నమోదు చేసుకున్న నేపథ్యంలో ఆ లోటును రుణాలతో భర్తీ చేసిందని, 2032 33నాటికి రూ. 2,52,048 కోట్ల వడ్డీ అసలు చెల్లించాలని పేర్కొంది.

పన్నేతర రాబడులు, సహాయక గ్రాంట్లను వపరీతంగా పెంచుతూ అంచనా వేశారని, బడ్జెట్ అంచనాలను ఎక్కువగా నమోదు చేసి గ్రాంట్లలో కేటాయింపులు ఖర్చు చేయలేదని తెలిపింది. 2022లో రూ. 2,63,092కోట్ల అంచనాలకు నికర వ్యయం రూ. 8076కోట్లుగా, వాస్తవంగా అయిన ఖర్చు 77:శాతమేనని తెలిపింది. అంటే మొత్తం వ్యయం రూ. 1,95,818కోట్లుగా తెలిపింది.

తాత్కాలిక వేస్ అండ్ మీన్స్ రూ. 2,14,062 కోట్ల అధిక చెల్లింపులను ఇంకా క్రమబద్ధీకరించలేదని తెలిపింది. శాసనసభ చట్టం చేసిన ద్రవ్య వినియమం తప్పా సంచిత నిధినుంచి ధనాన్ని తీసుకోరాదని రాజ్యాంగంలోని 204, 205 అధికరణలకు విరుద్ధంగా వ్యవహరించిందని తప్పు పట్టింది. ఈ చర్య ఆర్థికపరమైన నియంత్రణలను బలహీనపర్చడమే కాకుండా ప్రజా వనరుల నిర్వహణలో ఆర్థిక క్రమశిక్షణా రాహిత్యాన్ని ఇది ప్రోత్సహిస్తుందని తెలిపింది.

వడ్డీలను చెల్లించాల్సి ఉందని తెలిపింది. జీఎస్‌డీపీతో పోలిస్తే అప్పుల నిష్పత్తి 37.77 శాతంగా ఉందని, ఎఫ్ఆర్‌బీఎం చట్టం ప్రకారం నిర్దేశిత 25శాతంకన్నా ఇది 12.77శాతం ఎక్కువని తెలిపింది. 15వ ఆర్థిక సంఘం నిర్దేశించిన 29.30శాతం కన్నా కూడా ఇది 8.47శాతం ఎక్కువని కాగ్ వెల్లడించింది.

రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ రాబడిని ఎక్కువ చేసి రెవెన్యూ లోటును తక్కువ చేసి రుణాలను ఆస్తులుగా ఎక్కువ చేసి చూపిందని కాగ్ వెల్లడించింది.

# 'కాళేశ్వరం'పై ప్రభుత్వాన్ని కడిగేసిన 'కాగ్'

**దానితో రూ. 765 కోట్ల నష్టం**
**డిపిఆర్ ఆమోదానికి ముందే అనుమతులు**
**అవసరం లేకున్నా మూడో టిఎంసి పనులు**
**ప్రాజెక్టు వ్యయం 122 శాతం పెరుగుదల**
**ఆయకట్టు 52 శాతమే**
**వ్యయం రూ. 63,352కోట్ల నుంచి రూ. 1,02,267 కోట్లకు పెరుగుదల**
**ప్రయోజనాలు పెంచి చూపారని మండిపడ్డ కాగ్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** కాళేశ్వరం ప్రాజెక్టుతో వ్యయం తప్పా ప్రయోజనాలు లేవని కాగ్ ఆక్షేపించింది. ఈ ప్రాజెక్టుపై కీలక అభ్యంతరాలు వ్యక్తం చేసింది. రాష్ట్ర శాసనసభలో కాగ్ నివేదికలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. గురువారం శాసనసభలో 7 నివేదికలను ప్రవేశపెట్టగా, గత ప్రభుత్వ విధానాలను కాగ్(కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) పూర్తిగా తప్పుట్టారు. ప్రధానంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై కాగ్ సంచలన కామెంట్లు చేసింది. డీపీఆర్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ. 63,352కోట్లుగా చూపి అంచనా వ్యయం రూ. 1,06,000కోట్లకు పెంచడాన్ని సీరియస్‌గా పరిగణించింది. ఈ ప్రాజెక్టు వరకు అంటే ప్రస్తుత నిర్మాణం నాటికి 14 లక్షల ఎకరాలకు ఆయకట్టు ఉందని కాగ్ తన నివేదికలో వెల్లడించింది. మొత్తం ప్రాజెక్టు పూర్తయ్యే సరికి ఈ ప్రాజెక్టు వ్యయం రూ. 1,47,427కోట్లకు పెరుగుతుందని కాగ్ అంచనా వేసింది. ప్రాజెక్టు వార్షిక ఖర్చులను తక్కువ చేసి చూపారని ఆక్షేపించింది. కాళేశ్వరం ప్రాజెక్టు నీటి అమ్మకం ద్వారానే రూ. 1019కోట్లు ఆట్ల ఆదాయం వస్తుందని అవాస్తవ అంచనాలను పేర్కొన్నారని గుర్తించింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి భారీగా రుణ సమీకరణ చేయడాన్ని కూడా కాగ్ తప్పుపట్టింది. రూ. 87వేల కోట్ల రుణ సేకరణకు 15 బ్యాంకులతో కార్పొరేషన్ పేరుతో ఒప్పందాలు చేసుకున్నారని, బడ్జెట్‌లో పేర్కొనకుండా బడ్జెటేతర రుణాలపై గత ప్రభుత్వం ఆధారపడిందని కాగ్ ఆగ్రహం వ్యక్తం చేసింది. తీసుకున్న రుణాల రీపేమెంట్లలో ప్రభుత్వం కాలయాపన చేసిందని, ఈ ప్రాజెక్టు నిర్వహణకే ప్రతీ యేటా రూ. 700కోట్లనుంచి రూ. 14,500కోట్ల వరకు ఖర్చవుతుందని ఈ ప్రాజెక్టు నిర్వహణా భారంపై కాగ్ పలు అభ్యంతరాలను వ్యక్తం చేసింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి తీసుకున్న అప్పుల రీ పేమెంట్లకు మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితులు ఉత్పన్నమయ్యాయని ఆక్షేపించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు చేసిన అప్పుల చెల్లింపుకు 2036 పట్టనుందని తీవ్ర అభ్యంతరాలను వెల్లడించింది. ప్రాణహిత ప్రాజెక్టు కింద ఇంతవరకు ఎలాంటి ఆయకట్టూ అభివృద్ధి చెందలేదని, ప్రయోజనాలకు ఇంకా చాలా ఏళ్ల పట్టవచ్చని కామెంట్ చేసింది. నాలుగేళ్లుగా ఎలాంటి పురోగతి లేదని, డీపీఆర్ రూపొందించి సీడబ్ల్యూసీకి అప్పగించేందుకు ఆరేళ్ల సమయం పట్టిందని కాగ్ తెలిపింది. ఆమోదం, మహారాష్ట్ర అనుమతి పొందడానికి, చట్టబద్ధ అనుమతులను ఇంకా పొందాల్సి ఉందని తెలిపింది.

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయం భారీగా పెరిగింది. అయినా ఈ ప్రాజెక్టుతో ఒనగూరిన అదనపు ప్రయోజనాలేవీ పెద్దగా లేవు. రీ ఇంజనీరింగ్, మార్పుల కారణంగా చేసిన పనులు వృథా అయ్యాయని తద్వారా రూ. 765 కోట్ల నష్టం వాటిల్లిందని కాగ్ తెలిపింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనుల అప్పగింతలో నీటి

## రీ ఇంజినీరింగ్ పనులు నిరర్థకం

పారుదల శాఖ అనుచిత తొందరపాటు చర్యలు తీసుకుంది. డీపీఆర్ ఆమోదానికి ముందే రూ. 25వేల కోట్ల విలువైన 17 పనులను అప్పగించింది. అవసరం లేకున్నా మూడో టీఎంసీ పనులకు ఆమోదం తెలపడం తప్పుగా అభివర్ణించింది. దీనిద్వారా రూ. 25వేల కోట్లు అదనంగా ఖర్చయిందని కాగ్ ఆక్షేపించింది. సాగునీటిపై మూలధన వ్యయం ఎకరాకు రూ. 6.42 లక్షలు అవుతోందని, ప్రాజెక్టు ప్రయోజనాలు, వ్యయ నిష్పత్తి 1.51శాతంగా అంచనా వేశారని, వాస్తవానికి ఇది 0.75శాతమేనని వెల్లడించింది. ఇది మరింత తగ్గనుందని కాగ్ ఆందోళన వ్యక్తం చేసింది. భూకంప సంబంధిత అధ్యయనాలు చేయకుండానే మల్లన్న సాగర్‌ను నిర్మించారని తెలిపింది. ప్రాజెక్టు కింద ఉద్దేశించిన లక్ష్యాలను సాధించడంలో అత్యంత కీలకమైన నీటి లభ్యత, లక్ష్యాల చేరికలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిందిని కాగ్ పేర్కొంది. అంతరాష్ట్ర సమస్యలు, నిల్వ సౌకర్యాలు వంటి ప్రాథమిక ప్రాజెక్టు అవసరాలను కూడా సరిగ్గా పరిశీలించకుండా, సమస్యలు పరిష్కరించకుండా సాగునీటి శాఖ పీసీఎస్ఎస్ ప్రాజెక్టును చేపట్టి అస్తవ్యస్తంగా ప్రారంభించిందని పేర్కొంది.

గతంలో జలయజ్ఞం ఆడిట్‌లో పీసీఎస్ఎస్ ప్రాజెక్టులో నీటి లక్ష్యతను నిర్ధారించుకోకపోవడం, సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) తయారీ, ఆమోదానికి ముందే పనులు అప్పగించినట్లు పేర్కొంది. ముంపు ప్రాంతాల విషయంలో మహారాష్ట్రతో ఉన్న అంతరాష్ట్ర సమస్యలు పరిష్కరించకపోవడం వంటి లోపాలను ఎత్తిచూపింది. 2015 మార్చిలో కేంద్ర జలసంఘం ప్రాజెక్టులో ప్రతిపాదించిన నీటి మూలస్థానం తుమ్మిడిహట్టి బ్యారేజీ వద్ద తగినంత నీరు అందుబాటులో ఉండదని పేర్కొంటూ ప్రాజెక్టులో నీటి లభ్యతను, ప్రతిపాదించిన నీటి నిల్వ సామర్థ్యాన్ని సమీక్షించాలని సూచించింది. దీని పర్యవసానంగా రీ ఇంజనీరింగ్ సమయంలో, పీసీఎస్ఎస్ ప్రాజెక్టు యొక్క మొదటి లింక్‌ను వేరు చేసి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత ప్రాజెక్టుగా పేరుమార్చారని, ఈ ప్రాజెక్టులో తుమ్మిడిహట్టి సమీపంలోని ప్రాణహిత నదినుంచి 20టీఎంసీల నీటిని తీసుకొని రెండు లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరందించాలని ప్రతిపాదించారని, ఈ ప్రాజెక్టు మిగిలిన లింక్‌లను కొన్ని మార్పులతో కొత్తగా పేర్లు మార్చి కాళేశ్వరం ప్రాజెక్టు కిందకు



చేరినట్లు తెలిపింది. ఈ ప్రాజెక్టు నీటి వనరును మరింత దిగువకు అంటే ప్రాణమిత నది మధ్యగోదావరిలో కలిసే చోట ఉన్న కాళేశ్వరం గ్రామానికి 20కికిలోమీటర్ల దిగువన ఉన్న మేడిగడ్డకు మార్చడాన్ని తప్పుపట్టింది. ప్రాజెక్టులో నిల్వ సామర్థ్యం పెంచేందుకు కొత్తగా మూడు బ్యారేజీలు, 17 రిజర్వాయర్లు ప్రతిపాదించారని, కాళేశ్వరం ప్రాజెక్టు కింద 18.26 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు అభివృద్ధి చేయాలని, ఇతర ప్రాజెక్టు కింద ఉన్న 4.71లక్షల ఎకరాలకు నీటి లోటును పూడ్చాలనే ప్రతిపాదన లక్ష్యం చేరలేదని కాగ్ పేర్కొంది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 38,500 కోట్లుకాగా, రీ ఇంజనీరింగ్ సమయంలో కాళేశ్వరం, ప్రాణహిత ప్రాజెక్టులు రెండింటికీ కలిపి రూ. 85,651కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసింది. రీ ఇంజనీరింగ్ కారణంగా ఉమ్మడి ప్రాజెక్టు వ్యయం 122 శాతంగా పెరిగిందని ఆందోళన వ్యక్తం చేసింది. అయితే నిర్దేశిత ఆయకుట్టు సాగు మాత్రం 52.22 శాతం మేర మాత్రమే పెరిగిందన్నారు. రీ ఇంజనీరింగ్ తర్వాత కూడా కాళేశ్వరం ప్రాజెక్టు పనుల విలువ ఇప్పుడు రూ. 1,47,427కోట్లకు పెరిగిందన్నారు. ఈ ప్రాజెక్టుల సంయుక్త విలువ రూ. 1,51,168కోట్లుగా ఉందన్నారు. ప్రాణహిత ప్రాజెక్టు డీపీఆర్ ఇంకా సిద్ధం కాని కారణంగా ఇది మరింత పెరగనుందని కాగ్ వెల్లడించింది.

# యేటా విద్యుత్ చార్జీలకే రూ. 10వేల కోట్లు

**కాళేశ్వరం ప్రాజెక్టుపై కాగ్ ఆక్షేపణ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** కాళేశ్వరం ప్రాజెక్టు లిఫ్టులను నడిపేందుకే భారీ మొత్తంలో విద్యుత్ వినియోగం కానుందని, ఏటా ఇందుకు రూ. 3555కోట్ల నిధులు అవసరమని కాగ్ (కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) ఆక్షింతలు వేసింది. గురువారం శాసనసబలో ప్రవేశపెట్టిన కాగ్ నివేదికలో కాళేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్టులపై సవివర అంచనాలు, వ్యయాలు, ప్రభుత్వ




తప్పొప్పులను వెల్లడించింది. లిఫ్టులను నడిపేందుకు సీపీఎస్ఎస్ అంచనాలతో పోలిస్తే వార్షిక విద్యుచ్ఛక్తి 5643 మిలియన్ యూనిట్లకు పెరుగగా, విద్యుత్ వినియోగంపై ఏటా అయ్యే ఖర్చు రూ. 3555.34 కోట్లకు పెరిగిందని వెల్లడించింది. లిఫ్టులకు 8459 మెగావాట్ల విద్యుత్ అవసరమని, ఇది రాష్ట్రం మొత్తం స్థాపిత విద్యుత్ సామర్థ్యంలో 46.82శాతమని తెలిపింది. ప్రాజెక్టు పూర్తి తర్వాత ఏటా 14,344 మిలి యన్ యూనిట్ల విద్యుత్ అవసరమవుతుందని తెలిపింది. విద్యుత్ చార్జీలకు ఏటా రూ. 10374కోట్లు ఖర్చవుతుందని తెలిపింది.

ఇదివరకటి పాత సీపీఎస్ఎస్ ప్రాజెక్టు కింద రంగారెడ్డి జిల్లాలో 2.47 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టును అభివృద్ధి చేయాలని ప్రతిపాదించగా, కాళేశ్వరం ప్రాజెక్టులో దీనిని 50వేల ఎకరాలకు తగ్గించినట్లు అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఈ విషయంలో ప్రాజెక్టు డీపీఆర్‌లో ఎటువంటి వివరణ లేదని తెలిపింది. మిగతా 1.97 లక్షల ఎకరాలలో రైతులకు ఆశించిన సాగునీటి ప్రయోజనం అందకుండా పోయిందని కాగ్ వెల్లడించింది. 2018 జూన్లఓ కేంద్ర జలసంఘం డీపీఆర్‌ను ఆమోదించడానికి ముందే సాగునీటి శాఖ ఈ ప్రాజెక్టుకు సంబంధించి రూ. 25,049కోట్ల 17 పనులను అప్పగించిందని అభ్యంతరం తెలిపింది. కేంద్రానికి సమర్పించిన డీపీఆర్‌లో ఈ ప్రాజెక్టుకు గోదావరి నదినుంచి రోజుకు 2టీఎంసీల చొప్పున నీటిని ఎత్తిపోయాని ప్రతిపాదించారని, ఆ తర్వాత అవసరం లేకున్నా పంపింగ్ సామర్థ్యం రోజుకు 3 టీఎంసీలకు పెంచడంతో రూ. 28,151 అదనపు వ్యయం అయిందని కాగ్ వెల్లడించింది. అంచనాలను పాత ధరలతో తయారు చేయడంతో ఈ మొత్తం విలువ రూ. 63,352కోట్లనుంచి ప్రస్తుతానికి రూ. 1,02,267 కోట్లకు పెరిగిందని, ఇంకా మిగిలిన పనులకు, వడ్డీలకు, భూ సేకరణకు, పునరావాసానికి చెల్లింపులతో రూ. 1,47,427కోట్లకు మించనుందని ఆందోళన వ్యక్తం చేసింది. మూలధన వ్యయం ఒక్కో ఎకరాపై రూ. 6.42లక్షలకు మించనుందని కాగ్ అభిప్రాయపడింది.

ప్రాజెక్టుతో ఒనగూరే ప్రయోజనాల విలువను ఎక్కువగా చూపడం, వార్షిక వ్యయాలను తక్కువగా చూపడం ద్వారా ప్రాజెక్టు ప్రయోజన, వ్యయ నిష్పత్తి హెచ్చుగా చూపారని తెలిపింది. ఒక టీఎంసీ నీటితో 17668 ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించాలన్న లక్ష్యంతో వ్యయ ప్రయోజనాలను లెక్కించినట్లు తెలిపింది. ఐతే రాష్ట్రంలోని ఇతర ప్రాజెక్టుల గణాంకాల ప్రకారం ఒక టీఎంసీ నీరు సగటున 10వేల ఎకరాలకే సరిపోతుందని కాగ్ తెలిపింది. ఈ ప్రాజెక్టుకింద సాగునీటికి కేటాయించిన 169 టీఎంసీల నీరు వానాకాలం పంటకు కూడా సరిపోదని అభిప్రా యపడింది. యాసంగిలో సాగునీటికి నీరు మిగలకపోయే ప్రమాదముందని తెలిపింది. ఎత్తిపోతల పథకాలకు వర్తించే విద్యుత్ చార్జీలకు యూనిట్‌కు రూ. 6.40ఉండగా, పునరావృత్త వార్షిక వ్యయం యూనిట్‌కు 3 చొప్పున తక్కువగా అంచనా వేశారని పే ర్కొంది. తక్కువగా చూపిన రూ. 81,911 కోట్ల అంచనా విలువ తో చూసినా వ్యయనిష్పత్తి 0.75శాతమేనని తెలిపింది. 50 టీఎం సీల భారీసామర్థ్యంతో నిర్మించిన మల్లన్నసాగర్ రిజర్వాయర్ ఎన్జీ ఆర్ఐ చేసిన ప్రాథమిక అధ్యయనంలో ఈ ప్రాజెక్టు నిర్మించిన స్థలం లో లోతులో నిటారుగా భూమిలో పగులు ఉన్నటుల్లఆ తేలిందని, భూకంప సంబంధిత అధ్యయనాలు చేయకుండానే రిజ ర్వాయర్ నిర్మించారని ఆరోపించింది. మొత్తం 73 పరిపాలనా అనుమతు లకు ప్రభుత్వంనుంచి ఎటువంటి ఉత్తర్వులూ లేవని అభిప్రాయపడింది.

# ఆసరాలో లోపాలు.. అనర్హులకు పింఛన్లు

**ఇసుక విధానంతో నష్టాలు**
**కోట్లల్లో పక్కదారి..నెరవేరని లక్ష్యం**
**మెట్రోదీ అదేదారి..అక్రమాలపై కాగ్ కన్నెర్ర**

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇసుక తవ్వకాల విధానం, లోటు పాట్లపై కాగ్ పలు అభ్యంతరాలు తెలిపింది. పేరుకు గిరిజన సంఘాలకు కాంట్రాక్టులు ఇచ్చి నిబంధనలకు విరుద్ధంగా ఇతరులకు బదలీ చేసిందని గత ప్రభుత్వ తీరును కాగ్ తప్పుపట్టింది. ఇసుక రీచ్‌ల కాంట్రాక్టుల లోపాలను ఎత్తిచూపింది. ప్రభుత్వం ఇసుక అక్రమాలను అడ్డుకోలేక చేతులెత్తేసిందని విమర్శించింది. అనుమతులు లేకుండా అధిక ఆసుక తవ్వకాలు జరిగాయని, అక్రమ రవాణా జరిగి ఖజానాకు భారీ నష్టం జరిగిందని కాగ్ తెలిపింది. షెడ్యూల్ ప్రాంతాలలో ఖనిజవనరుల దోపిడీ జరిగిందని పేర్కొంది. తద్వారా సర్కార్ లక్ష్యం నెరవేరలేదని, అదనపు రుసుములు చెల్లించకుండా రూ. 108కోట్లు పక్కదారి పట్టాయని గుర్తించింది. అక్రమాల కట్టడికి పలు సిఫార్సులు చేసింది. పర్యావరణ పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అభ్యంతరం తెలిపింది.

**మెట్రో జాప్యంతో నష్టం..**

మెట్రోరైల్ కారిడార్లలో ఝరారులో జాప్యంతో, మియాపూర్ డిపో భూసేకరణలో జాప్యం కారణంగా వ్యయం పెరిగిందని కాగ్ తెలిపింది. కారిడార్ 2లో ఎంజీబీఎస్, ఫలక్‌నుమా మధ్య 5.12 కిలోమీటర్ల ఆరుస్టేషన్లు పూర్తికాలేదని తెలిపింది. దీంతో ప్రాజెక్టు వ్యయం పెరుగుతుందని తెలిపింది. స్టేషన్లు, పార్కింగ్ ప్రాంతాల ఏర్పాటులో అజాగ్రత్తతో గుత్తేదారుడు రూ.227కోట్ల అనుచిత లబ్ధి పొందినట్లు తెలిపింది. అదనపుచార్జీలతో రూ. 213కోట్లు వసూలు చేశారని కాగ్ గుర్తించింది.గుత్తే దారునంచి బకాయిల వసూలుకు రాయితీ ఒప్పంద షరతులను నిబంధనలను అమలు చేయాలని సూచించింది.

**ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ అనాలోచిత నిర్ణయం..**

ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ అనాలోచితంగా విద్యుత్ సరఫరా చేసి నష్టాలను చవిచూసిందని కాగ్ వెల్లడించింది. సిర్పూర్ పేపర్ మిల్లుకు 2014నుంచి 2018 వరకు బకాయిలు చెల్లించకపోయినా విద్యుత్ సరఫరా చేసి రూ. 50.37కోట్ల నష్టం చవిచూసిందని గుర్తించింది.

గత ప్రభుత్వం అమలు చేసిన ఆసరా సామాజిక పింఛన్లలో అవినీతి జరిగిందని కాగ్ ఆక్షేపించింది. రెండు లక్షలమంది అనర్హులకు పెన్షన్లు ఇచ్చినట్లు తెలిపింది. దీంతో రూ. 1175కోట్ల నష్టం జరిగిందని, సమగ్ర కుటుంబ సర్వే నివేదికలో 19శాతం కుటుంబాల సమాచారం కనిపించడంలేదని పేర్కొంది. ఈ సర్వే ప్రకారం గమనిస్తేనే 16శాతం మంది అనర్హులకు పింఛన్లు అందినట్లు కాగ్ వెల్లడించింది. ఆసరా సాఫ్ట్ వేర్లఓ అనేక లోపాలను ఎత్తిచూపింది. ఆదాయ పరిమితికి మించిన వారికి కూడా పింఛన్లు అందించారిన వెల్లడించింది. 2018నుంచి 2021 వరకు సగటున నెలకు 2.30లక్షల మందికి పింఛన్లు అందలేదని పేర్కొంది. ఒకే కుటుంబంలో ఒకరికంటే ఎక్కువ మందికి పింఛన్లు ఇవ్వడంద్వారా రూ. 535కోట్ల అనుచిత చెల్లింపులు జరిగాయని పేర్కొంది. చనిపోయినవారికి పింఛన్లు రూ. 0.90కోట్లను చెల్లించినట్లు తేల్చింది. నాలుగుచక్రాల వాహనాలున్న అర్హలేని వ్యక్తులకు రూ. 51కోట్లు పింఛన్ చెల్లించారని ఆక్షేపించింది. అనర్హులను గుర్తించినా జాబితానుంచి తొలగించలేదని ఆగ్రహం వ్యక్తం చేసింది.

## 28న లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్?

**తొలివిడతలోనే తెలంగాణ పోలింగ్?**
**జోరుగా ఊహాగానాలు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** ఈనెల 28న పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్నట్లు తెలిసింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం సమాయత్త మవుతున్నట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. దేశవ్యాప్తంగా 6నుంచి 7 విడతల్లో లోక్‌సభకు పోలింగ్ జరిగే అవకాశాలున్నాయని సమాచారం. ఈ మేరకు రాజకీయవర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. అయితే తొలి దశలోనే తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అవకాశం ఉందని అంటున్నారు. ఈ నెల 28లోగా నోటిఫికేషన్ వెల్లడయ్యే అవకాశముందని అంచనా వేస్తున్నారు. అయితే ఇప్పటికే రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల వేడి మొదలైంది. నిర్ణీత గడువుకు ముందే నెల రోజులముందే ఎన్నికలు జరగనున్నాయనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు హడావుడి మొదలు పెట్టాయి. నియోజకవర్గాలవారీగా పార్టీలు ఇం.ఆర్జీలను నియమించాయి. కాంగ్రెస్ పార్టీ ఈ వరుసలో ముందంజలో నిల్చింది. తాజాగా బీఆర్ఎస్ కూడా పార్టీ ఓటమిపై సమీక్షించుకుని దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది. ఒకవైపు బీజేపీ, మరోవైపు బీఆర్ఎస్లఉ సత్తా చాటాలని ఉవ్విళ్లూరు తున్నాయి. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఇక ఎన్నికలపై పూర్తిస్థాయిలో దృష్టిపెట్టనున్నారని అంటు న్నారు. అభ్యర్థుల ఎంపికపై త్వరలో కీలక నిర్ణయం తీసుకోనుందని చెబుతున్నారు. అభ్యర్థుల ఎంపికను ముందుగానే చేసి ప్రచారంపై దృష్టిపెట్టాలని నిర్ణయించినట్లు తెలిసింది.

# ఎన్నికల బాండ్లలో బడాషేర్ బిజెపిదే!

**ఐదేళ్లకాలంలో 10,122కోట్లు- కాంగ్రెస్ పార్టీకి 1547 కోట్లు**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** ఎన్నికల బాండ్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తాజా తీర్పు అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీకి షాక్ ఇచ్చినట్లే అని చెప్పాలి. అన్ని రాజకీయ పార్టీలకు అందిన మొత్తం విరాళాల్లో 60శాతం విరాళాలు ఈ ఒక్కపార్టీకే అందాయి. 2016-22 మధ్యకాలంలో అందిన విరాళాలను పరిశీలిస్తే ఈ గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి. ఎన్నికలసంఘం గణాంకాలనుపరిశీలిస్తే గడచిన



ఐదేళ్లలో 28,030 ఎన్నికలబాండ్లను వివిధ పార్టీలు అందుకున్నాయి. ఈ విలువ మొత్తం 16,437 .63 కోట్లుగా ఉన్నట్లు తేలింది. బిజెపి ఒక్కపార్టీకే 10,122కోట్లరూపాయలు అందితే ప్రధాన కాంగ్రెస్ పార్టీకి రెండోస్థానంలో 1547 కోట్లు అందాయి. మొత్తం విరాళాల్లో పదిశాతం మాత్రమే అందాయి. ఇక బెంగాల్‌లోని టిఎంసి పార్టీకి 823 కోట్లు అందాయి. మొత్తం విరాళాల్లో టిఎంసి వాటా ఎనిమిది శాతం మాత్రమే. బిజెపికిఎక్కువగా ఎన్నికల బాండ్లరూపంలోనే వచ్చాయి. ఇతర 30 పార్టీలకు అందిన విరాళాల మొత్తంతోపోలిస్తే మూడురెట్లు ఎక్కువ అందాయి. ఇక ఇతరత్రా సీపిఎంపార్టీకి 367 కోట్లు, ఎన్సీపీకి 231 కోట్లు, బిఎస్పీకి 85 కోట్లు, సిపిఐకి 13 కోట్లు అందాయి. ఎన్నికల సంఘం డేటాప్రకారంచూస్తే 2017 నుంచి 2022వరకూ బిజెపికి కాంగ్రెస్ కంటే ఐదు రెట్లు ఎక్కువ మొత్తం బాండ్లు అందాయి. 2017 నుంచి 2023 వరకూ చూస్తే బిజెపికి మొత్తంగా 6566.12కోట్లు అందితే కాంగ్రెస్ పార్టీకి 1123.41 కోట్లుగా వచ్చాయి.

# సభలో ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోదం

**2024 25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కు ఆమోదముద్ర**
**సమావేశాల పొడిగింపు, శుక్రవారం కూడా సమావేశాలు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కు శాసనసభ ఆమోదం తెలిపింది. గురువారం శాసనసభలో కాగ్ నివేదికలతోపాటు ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై సాధారణ చర్చ కొనసాగింది. సభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై చర్చ ముగియగా డిప్యుటీ సీఎం భట్టి సమాధానమిచ్చారు. పొద్దుపోయే వరకు కొనసాగిన సభకు ద్రవ్య వినిమయ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది. గురువారం బీసీ కులగణన బిల్లును సభలో పెట్టాలని భావించగా, రాజ్యసభ సభ్యుల నామినేషన్, ఇతర కారణాలతో సమయం సరిపోలేదు. సమయాభావం కారణంగా శాసనసభ పనిదినాన్ని పొడిగించిన సర్కార్ సమావేశాలను శుక్రవారం కూడా నిర్వహించనున్నది. గురువారం బడ్జెట్‌పై సాధారణ చర్చ ముగిసిన అనంతరం 2024 25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కు, ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోదం తెలిపింది. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సభను శుక్రవారానికి వాయిదా వేశారు. గత శనివారం ఉభయ సభలో రూ. 2,75,891కోట్ల అంచనాలతో్ల ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై గురువారం చర్చలో భాగంగా సభ్యుల అనుమనాలకు డిప్యుటీ సీఎం భట్టి సమాధానమిచ్చరు. అనంతరం ద్రవ్య వినిమయ బిల్లుకు కూడా ఆమోదం తెలుపడంతో సభ వాయిదా పడింది.

కాగా గురువారం ఉదయం 10గంటలకు ప్రారంభమైన సభ తొలుత జీరో అవర్‌ను చేపట్టింది. ఈ జీరో అవర్‌ను పలువరు సభ్యులు సద్వినయోగం చేసుకున్నారు. కొత్తగా ఎన్నికైన సభ్యులు పలువురు తమతమ నియోజకవర్గాలకు చెందిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. తొలుత పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల ఉత్పత్తిదారులకు పరిహారం పెంచాలని కోరగా, చిట్టెం పరిణికారెడ్డి జీవో 69 విడుదల పట్ల హర్షం వ్యక్తం చేసూనత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. దానం నాగేందర్ తన నియోజకవర్గంలో చెత్త సమస్యను ప్రస్తావించగా, కాలేరు వెంకటేష్ ప్రోటోకాల్ ఇబ్బందులపై ప్రభుత్వానికి సూచన చేశారు.

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పిటిషన్‌పై ముగిసిన వాదనలు.. తీర్పు రిజర్వు

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** గవర్నర్ నామినేటెడ్ ఎమ్మెల్సీలుగా టిజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండ రాం, జర్నలిస్టు అమీర్ అలీఖాన్ నియామకాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై గురువారం హై కోర్టులో వాదనలు ముగిశాయి. ఉన్నత న్యాయస్థానం తీర్పును రిజర్వులో ఉంచింది.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నిట్ నం. DB/HD/e-procurement-NIT-06/2023-24, తేది: 14.02.2024 ప్రకారం వరంగల్ జిల్లాలో 04 పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫాం క్రింద ఆన్‌లైన్ టెండర్ కోరబడుతున్నది. టెండర్‌దారులు టెండర్ షెడ్యూల్స్‌ను ఇ-మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in నుండి 16.02.2024 మ.3.00గం. వద్ద డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేది: 23.02.2024న లేదా ముందు మ.3.30గం. వరకు. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. జిల్లా R&B అధికారి (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) వరంగల్ జిల్లా.
DIPR.No.2723-DP/CL/Advt/1/2023-24 తేదీ: 15.02.2024

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
"ఇ" ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన నం: 5/AEE/PA to EE/EE/2023-24, తేది: 07.02.2024. 3(మూడు) పనుల కొరకు టెండర్‌లు కోరబడుతున్నవి. ములుగు జిల్లాలో రీకాల్. టెండర్‌దారులు టెండర్ షెడ్యూల్స్‌ను www.eprocurement.gov.in నుండి 12.02.2024 సా.04.00గం. ఆపై డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ల యొక్క చివరి తేది: 15.02.2024 మ.3.30గం. వరకు. తదుపరి వివరాలు https://tender.telangana.gov.in/ వద్ద చూడవచ్చును.
సం/-. జిల్లా (R&B) అధికారి, (R&B) డివిజన్, ములుగు.
DIPR.No.2716-DP/CL/Advt/1/2023-24 తేదీ: 15.02.2024

నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
జోనల్ కార్యాలయం : # 3-6-666 బర్కాలే చాంబర్స్ స్ట్రీట్ నెం. 10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029, తెలంగాణ రాష్ట్రం, ఫోన్: 040-29701389, మొబైల్: 8885002445, 9177377174
టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన (ఇ-టెండర్)
హ్యాండ్లింగ్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్టర్ల నియామకం
M/s నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (NFL), ఒక ప్రధానమైన CPSU, NFL ఎరువులకు రెగ్యులర్ హ్యాండ్లింగ్ మరియు రవాణా కాంట్రాక్టర్ నియామకానికి ఈ క్రింద పేర్కొన్న రేక్ పాయింట్‌ల వద్ద 2 సంవత్సరాల కాలానికి ఉద్దేశ్యం కలిగి ఉంది. ప్రతి రేక్ పాయింట్‌కోసం టెండర్ వివరాలు వెబ్‌సైట్ www.nationalfertilizers.com మరియు URL : https://gem.gov.in/ నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

| రాష్ట్రం | రేక్ పాయింట్‌లు | చివరి తేది |
|---|---|---|
| ఆంధ్ర ప్రదేశ్ | కడప మరియు నంద్యాల, | 08.03.2024 |
| | రెడ్డిపాలెం మరియు తాడేపల్లిగూడెం | 16.03.2024 |
| తెలంగాణ | DPWM Logistics-Hyd. Rkpt (Erst-తిమ్మాపూర్ Rkpt) | 08.03.2024 |
| | సనత్‌నగర్ న్యూ గూడ్స్ మరియు నిజామాబాద్ | 16.03.2024 |

ఇ-టెండర్లు మాత్రమే అంగీకరించబడతాయి. ఈ టెండర్‌కు సంబంధించి ఏదైనా సవరణ/చేర్పులు పై వెబ్‌సైట్‌లలో మాత్రమే ప్రదర్శించబడతాయి. జోనల్ మేనేజర్

# ఓటిటిలోకి 'భామా కలాపం'

ఆహా స్టూడియోస్‌తో కలిసి బాపినీడు, సుధీర్ ఈదర అసోసియేషన్ డ్రీమ్ ఫార్మల్స్ భామా కలాపం2 నిర్మించారు. ప్రియమణి ప్రధానపాత్రలో నటించిన ఈచిత్రంలో సీరత్‌కపూర్, శరణ్య , రఘు ముఖర్జీ, బ్రహ్మాజీ నటిస్తున్నారు.. ఈచిత్రానికి అభిమన్యు తడిమేటి దర్శకత్వం వహిం చారు. ఈచిత్రం భామాకలాపం 2 . ఫిబ్రవరి 12న ఆహాలో స్ట్రీమింగ్ కానుంది.. ఈక్రమంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది... ప్రియమణి మాట్లాడుతూ, భామా కలాపం 2లో అన్ని డబుల్ ఉంటాయన్నారు.. ఎక్కువథ్రిల్స్ , ట్విస్టులు ఉంటాయన్నారు.. అంతేకాకుండా ఈ సారి



కస్తా డేంజరస్‌గా కూడ ఉంటుందన్నారు.. అదేంతో తెలుసుకోవాలంటే సినిమానుచూడాలన్నారు. మా దర్శకుడు అభిమన్యుతో రెండో సినిమా చేస్తున్నానని అన్నారు. ఆయన తక్కువగా మాట్లాడ తారన్నారు.. కానీ పనిని అద్భుతంగా చేస్తారన్నారు.. ప్రతి పాత్రకు ఇంపార్టెన్స్ ఉంటుందని తెలిపారు. దీపక్ మా అందరినీ బాగా చూపించారని, హౌస్‌వైఫ్ అంటే అన్ని బాధ్యతలను నిర్వర్తిస్తుందన్నారు. మహిళతలచుకుంటే ఏమైనా సాధించగలరు అని అనానన‌రు. ఫిబ్రవరి 16న ఆహాలో స్ట్రీమింగ్ కానుందని తెలిపారు. ప్రేక్షకులు మా చిత్రాన్ని చూసి ఆదరించాలని అన్నారు. దర్శకుడు అభిమన్యు మాట్లాడుతూ, టీజర్, ట్రైలర్‌కుమంచి స్పందన వచ్చిందన్నారు.. సినిమాను కూడా అలాగే ఆదరిస్తారని కోరుకుంటున్నానని తెలిపారు. కార్యక్రమంలో సీరత్‌కపూర్, నటి శరణ్య, ఆహా బిజినెస్ హెడ్ వాసు, ఎడిటర్ విప్లవ్, ఆర్ట్‌డైరెక్టర్ కిరణ్ తదితరులు మాట్లాడారు.

# సుధీర్‌బాబు 'హరోం హర'


హీరో సుధీర్‌బాబు పాన్‌ఇండియా చిత్రం హరోం హర.. విడుదలకు సిద్ధమైంది.. సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శ కత్వంలో ఎస్‌ఎస్‌సిబ్యానర్‌పై సుమంత్ జినాయుడు నిర్మిం చారు. ఈచిత్రం సుధీర్ బాబును మునుపెన్నడూ లేని ఇంటెన్స్ అవతార్‌లో ప్రజెంట్ చేస్తోం ది. ఇప్పటికే విడుదలైన టీజర్ ఆకట్టు కుంది.. మేకర్స్ ఇపుడు ఫస్ట్‌సింగిల్, హరోం హర విడుదల చేయటం ద్వారా మ్యూజిక్ ప్రమోషన్స్‌ను స్టార్ట్‌చేశారు.. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తు న్నారు. ఇది



ఓ ఫెరోషి యస్ హీరో అద్భుత కథ అని మేకర్స్‌తెలిపారు. కళ్యాణ్ చక్రవర్తి త్రిపురనేని ఈపాటను పవర్‌ఫుల్ లిరిక్స్ రాశారు. అనురాగ్‌కులకర్ణి డైనమిక్ వాయిస్ అందిం చారు.. చిత్తూరు జిల్లా కుప్పంలో 1989నాటి నేప థ్యంలో ఈచిత్రం ఉంటుం దని మేకర్స్ తెలిపారు.. కుప్పంయాసలో సుధీర్‌బాబు డైలాగులుచెప్పారు. . భారీ బడ్జెట్‌తో రూపొందుతోంది.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ సినిమాను విడుదల చేయనున్నారు.

# 'పద్మ వ్యూహంలో చక్రధారి' టైటిల్

ప్రవీణ్ రాజ్‌కుమార్ హీరోగా, శశి కాటిక్కో, అషురెడ్డి కీలకపాత్రల్లో సంజయ్‌రెడ్డి బంగారపు దర్శకత్వంలో ఓయూనిక్ ప్యూర్ లవ్ ఎమోషనల్ డ్రామా రూపొందుతోంది... కెఓ రామరాజు నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి పద్మవ్యూహంలో చక్రధారి' అనే టైటిల్ పెట్టారు. ఈసందర్భంగా టైటిల్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు.. ముఖ్యఅతిథి దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య మాట్లాడుతూ, పద్మవ్యూహంలో చక్రధారి టైటిల్ , పోస్టర్ చాలా ఆసక్తికరంగా ఉన్నాయన్నారు. ప్రవీణ్



రాజ్‌కుమార్, ఆషురెడ్డి, శశికా టిక్కో తదితరులు నటిస్తున్నారని తెలిపారు.. ఈసినిమా కచ్చితంగా మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, టైటిల్ యూనిక్‌గా ఉందన్నారు. కంటెంట్ కూడ భిన్నంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రవీణ్‌రాజ్‌కుమార్, చిత్ర దర్శకఉడు సంజయ్‌రఎనడ్డి, శశికా, ఆషురెడ్డి, దర్శకుడు వీరశంకర్, మధునందన్ తదితరులు మాట్లాడారు.



న్యూ ఫొటో లుక్: శ్రియాశరణ్

# సంపూర్ణేష్ బాబు 'బంగారు గుడ్డు'


బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్‌బాబు హీరోగా గోపీనాధ్ నారాయణమూర్తి దర్శకత్వంలో న్యూ నార్మల్ ఫిల్మ్ ఫ్యాక్టరీ , పీవిఎస్ గరుడవేగ లాంటి సూపర్‌హిట్ అందించిన జ్యోస్టార్ ఎంటర్‌ప్రైజెస్ బ్యానర్లపై కేఎం ఇలంచెజియన్, ఎం, కోటేశ్వరరాజు తెలుగు, తమిల, ద్విభాష చిత్రాన్ని నిర్మిస్తు న్నారు... హోల్సమ్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రానికి బంగారు గుడ్డు అనే క్యాచి టైటిల్‌పెట్టారు.. మంచి భావోద్వేగాలతో కూడిన వినోదంతో రూపొందుతున్న ఈచిత్రం ఫస్ట్‌లుక్, టైటిల్ పోస్టర్‌ను వాలంటెన్స్‌డే సందర్భంగా రిలీజ్ చేశారు.. ఫస్ట్‌లుక్ పోస్టర్‌చాలా క్యూరియాసిటీని



పెంచింది.. వాలంటైన్స్‌డే రోజున టైటిల్ లుక్‌ను ఎందుకు విడుదలచేశామో సినిమా చూసినపుడే ప్రేక్షకులకు అర్థమవుతుందని దర్శకుడు తెలపిఆరు. సంపూర్ణేష్‌బాబుతోపాటు కామెడీ కాదల్ రోబో శంక్, సురభి శుక్లా, మొట్టై రాజేందర్, చరణ్‌రాజ్, దువ్వాసి మోహన్, సురేఖవాణి కీలకపాత్రల్లో నటిస్తున్నారు. అలనాటి హీరోయిన్ కిరణ్, సంగీత దర్శకడు షమీర్ టాండన్ ట్యూన్‌చేసిన అద్భుతమైన డ్యాన్స్ నెంబర్‌తోరీఎంట్రీ ఇస్తున్నారు.

# శివకార్తికేయన్ చిత్రం ప్రారంభం

శివకార్తికేయన్ హీరోగా, ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో శ్రీలక్ష్మీ మూవీస్ పాన్‌ఇండియా స్థాయిలో భారీగా నిర్మిస్తున్న చిత్రం పూజా కార్యక్రమాలతో ప్రారంబమైంది.. తెలుగు, తమిళ్‌లో రూపొందు తోంది.. ఈచిత్రం షూటింగ్ ప్రారంభమైంది.. అనేక బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన ఏఆర్‌మురుగదాస్ దర్శకత్వంలో టాప్ లీడ్ యాక్టర్ శివకార్తికేయన్ హీరోగా రాబోయే యాక్షన్





చిత్రమిది..షూటింగ్‌ను ప్రారంభించినట్టు మేకర్స్ తెలిపారు. దర్శకుడు ఏఆర్ మురుగదాస్ తన పాపులర్ టెల్లింగ్ స్టయిల్‌లో యూనిక్ సెట్టింగ్‌తో ఈచిత్రాన్ని రూపొందించాలని ప్లాన్ చేస్తున్నారు. హీరో శివకార్తికేయన్ కెరీర్‌లో ఇది బిగ్గెస్ట్ మూవీ అని అన్నారు.. కన్నడ నటి రుక్మిణి వసంత్ ఈచిత్రంతో హీరోయిన్‌గా నటించనునానన‌రు. శ్రీలక్ష్మీ మూవీస్ సంస్థ పాన్‌ఇండియా స్థాయిలో భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.

# బెర్లిన్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ఇండియన్ సినిమా తరపున బన్నీ ప్రాతినిధ్యం

ఇటీవల పుష్ప మూవీలో ఉత్తమ నటనకు ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ జాతీయ పురస్కారంకు ఎంపికైన సంగతి తెలిసిందే.. భారతదేశంలో సినీ రంగంలో అత్యున్నత పురస్కారంగా భావించే ఈ ఉత్తమనటుడి పుర స్కారం అందుకున్న ఏకైక తెలుగు హీరో అల్లు అర్జున్.. అయితే తాజాగా ఐకాన్‌స్టార్ అరుదైన గౌరవం పొందారు.. అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఇండియన్ సినిమా తరపున ప్రాతినిధ్యం వహించే అవకాశం అల్లు అర్జున్‌కు దక్కింది.. ఈ సందర్భంగా ఆయన బెర్లిన్ 74వ ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు జర్మనీకి పయనమయ్యారు. పుష్ప చిత్రంతో ఆయన ప్రతిభ ప్రపంచమంతటా గురినతంచిన సంగతి తెలిసిందే.. ఆగస్టు 15న ఈచిత్రం విడుదల



# పుల్వామా అమరవీరులకు నివాళి

మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్ మోస్ట్ అవైటెడ్ ఎయిర్‌ఫోర్స్ యాక్షనర్ 'ఆపరేషన్ వాలెంటైన్'.. చిత్ర బృందం పుల్వామా స్మారక ప్రదేశాన్ని సందర్శించింది.. 2019 ఫిబ్రవరి 14న జమ్మూ,శ్రీనగర్ జాతీయ రహదారిపై భారత భద్రతా సిబ్బందిని తీసుకెళుతున్న వాహనాల కాన్వాయ్‌పై జరిగిన ఉగ్రదాడిలో 40 మంది సిఆర్పిఎఫ్ జవాన్లు అమరులయ్యారు.. ఉగ్రదాడిలో అమరులైన జవాన్లకు వరుణ్‌తేజ్, చిత్రయూనిట్ ఘనంగా నివాళులర్పించారు. ఆపరేషన్ వాలెంటైన్ భారతదేశం వైమానిక దళ ధైర్యసాహసాలు, త్యాగాల స్ఫూర్తితో నిజమైన సంఘటనల ప్రేరణతోరూపొందించారు. ఇది దేశభక్తి, ఎడ్జ్ ఆఫ్ ది సీట్ థ్రిల్లర్ అని మేకర్స్‌తెలిపారు.. మన వైమానిక దళ వీరుల అసమా



న్యమైన స్ఫూర్తిని,పోరాటాన్ని, భయంకరమైన వైమానిక దాడుల్లోఎదుర్కొన్న సవాళ్లను అద్భుతంగా రూపొందిస్తున్నారు. శక్తిప్రతాప్‌సింగ్ హడా దర్శకత్వం వహిస్తునానన‌రు. సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, సందీప్ ముద్దా రినైసన్స్ పిక్చర్స్ నిర్మించారు.. గాడ్‌బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్ (వకీల్ ఖాన్), నందకుమార్ అబ్బినేని సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం మార్చి 1న తెలుగు, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# సిద్ధు జొన్నలగడ్డ 'టిల్లు స్క్వేర్' ముచ్చట్లు

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ డీజే టిల్లు చిత్రంతో సంచలన బ్లాక్‌బస్టర్ అందుకున్నాడు.. అలాగే ఈసినిమాలో ఆయన పోషించిన టిల్లు పాత్ర యువతలో కల్ట్ ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది.. టిల్లుగా సిద్ధు జొన్నలగడ్డ పంచిన వినోదాన్ని ప్రేక్షకులు తేలికగా మర్చిపోలేరు.. టిల్లు మాటలు, చేష్టలుప్రేక్షకుల హృదయాల్లోచెరగని ముద్ర వేశాయి.. డీజే టిల్లులో సిద్ధు పలికిన అట్లుంటది మనతోని' వంటి పలు మాటలు, టిల్లు అభిమానులతోపాటు సామాన్యుల్లో రోజువారీ సంభాషణలుగానూ మారిపోయాయి.. ఇపుడు దీనికి సీక్వెల్‌ను రూపొందించాలని



యూనిట్ నిర్ణయించుకుంది. అదే టిల్లు స్క్వేర్... ఈసినిమా ప్రకటన వచ్చినప్పటి నుంచి టిల్లుని అతనిచేష్టలను తిరిగి వెండితెరపై చూడటం కోసంప్రేక్షకులు ఆస్తిగా ఎదురుచూస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో శ్రీరాములు థియేటర్‌లో టిల్లు స్క్వేర్ ట్రైలర్‌ను విడుదల చేశారు..ఇందులో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించింది.. ఈచిత్రంతో ఆమె పక్కింటి అమ్మాయిలా ఉంటుందనే తన ఆన్‌స్క్రీన్ ఇమేజ్‌ను మార్చుకోవాలనినిర్ణయించుకుంది.. అనుపమ పరమేశ్వరన్ లుక్స్‌తో పాటు ఆమె బాడీ లాంగ్వేజ్ , సిద్ధుతో ఆమె కెమిస్ట్రీ ఈ ట్రైలర్‌లో హైలెట్‌గానిలిచాయి.. మల్లిక్‌రామ్‌చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు... ఈచిత్రం మార్చి 29న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

## వాకిట ్ల వాలిన లేఖ..

చిన్న కబుం ఎనైనా.. గతంల ఉత్తం ం మోసుకొచ్చేది. దూం ంగా ఉన్న భాగస్వామి మాటలను వినాలన్నా.. వాకిట ్ల వాలిన లేఖ. మనసు తలుపులను తట్టేది. మదిల తీయని ప్రేమను నింపేది. దూం ం దగ్గం య్యే లాంటి అనుభూతినిచ్చేది. ప్రస్తుతం పెరిగిన సాంకేతికత, చెంతనే ఉన్నా.. మెసేజ్‌లతోనే మాట్లాడటం వంటివి దంపతుల మధ్య దూం ం పెంచుతున్నాయి. అలాకాకుండా ఉండాలంటే.. భాగస్వామికి ఓ



ప్రేమలేఖ రాసి చూడండి.

**తీయని జ్ఞాపకం..** పెళ్లిరోజు పుట్టినరోజున మనసుల ని మాటను ఉత్తర ంద్వారా చెప్పొచ్చు. వివాహమైనప్పుడు ఒకరికొకర ు ఊసులెలా చెప్పుకొన్నారో గుర ్తు చేయాలి. చేతిల చేయి వేసుకొని వేల అడుగులెలా వేసేవాళ్లమో గతాన్ని అక్షరాల ్ల నింపి కళ్లెదుట ఉంచాలి. అంతే భాగస్వామి మనసుల గడిచిన ఆ తీయని జ్ఞాపకాలన్నీ ఒక్కసారే ఉప్పెనలా ముంచేస్తాయి. ఆ అక్షరాలందించే అనుభూతికి ఆకాశమే హద్దు అవుతుంది. మీపై ప్రేమ వర దలా పొంగుతుంది.

**గుర ్తుకొస్తాయి...** సందర ్భంతో పని లేదు. వారానికోసారి ఉత్తర ం పోస్ట్ చేసి చూడండి. కష్టసమయాల ్ల భాగస్వామిగా తానందించిన చేయూత, దానివల్ల మీర ు దాటి వచ్చిన ఇబ్బందులు గుర ్తు చేసి తోడుగా ఉన్నందుకు కృతజ్ఞతలు ఉత్తర ంల మరోసారి చెప్పి చూడండి. వ్యక్తిగత, వృత్తిగతంగా ఎదురైన ఇబ్బందులను మీరిద్దర ూ కలిసి దాటిన సమయాలను కళ్లెదుట కదలాడుతున్నట్లు అనిపించేలా అక్షరాల ్ల నింపండి. అవి గతాన్ని మరోసారి గుర ్తుకు తెస్తాయి. భవిష్యత్తుకు సరిపడా ఉత్సా హాన్నీ.. నింపుతాయి. వారికి భరోసానూ అందిస్తాయి. ఇది చాలదూ. మీ దాంపత్య నావ సంతోషంగా సాగడానికి..

**కోపం వస్తే...** ఎదుట కనిపించేలా చిన్న లేఖ అంటించండి. తన పనితనాన్ని ప్రశంసించడం లేదా పిల్లల పెంపకంల తానందిస్తున్న చేయూత వంటివి అందుల నింపండి. భవిష్యత్తుపై ఆందోళన ఉన్నప్పుడు గత మధురానుభూతులను గుర ్తుకు తెచ్చుకుంటే ఏ సమస్య అయినా దూది పింజలా మార ుతుందని మానసిక నిపుణులూ చెబుతున్నార ు. అంతేనా.. కార ణమేదైనా .. ఎదుటివ్యక్తికి కోపం కలిగినప్పుడు గత ప్రేమానురాగాలను అక్షర ర ూపంల మది వాకిట అందిస్తే చాలు. తిరిగి అంతటి ప్రేమా.. పుట్టడానికి

## కనిపించే దైవం సూర్యభగవానుడు

సమగ్ర గతి కలిగిన కాలం సమస్త జగత్తుకు మూలాధాం ం కాలమే సృష్టి స్థితిలయలు అటువంటి కాలానికి అధిపతి సూం ్యడు సమస్త ప్రాణికోటికి చైతన్య ప్రధాత ప్రత్యక్ష దైవం అయినటువంటి సూం ్య జయంతి లేదా ం థసప్తమి అంటాము. ఈ ం థసప్తమి మాఘమాసంల శుద్ధ సప్తమి రోజున వస్తుంది సూం ్య భగవానుడికి ఎంతో ప్రీతికం ౖమైన మాసం

ఈ మాఘ మాసం అందుకే ం థసప్తమి రోజే కాకుండా ఈ మాసంల ప్రతి ఆదివాం ం సూం ్యడికి ఉదయాన్నే పూజ చేస్తే చాలా మంచిది హైయెస్ట్ సప్త చందాసి ఇంట నామాన్ని బ థవా సప్తయం జయంతి ం థమేక చక్రమే అశ్వంత్ సప్త నామః అని చెప్తుంది.

యుజుర్వేదం సూర ్యని ర థానికి ఒకే ఒక చక్రం ఉంటుంది సొత్త అనే పేర ు గల అశ్వం ఆ ర థాన్ని లాగుతుంది. సూర ్యకిర ణాలు అస్వర ూపాలు సూర ్య నుంచి ఉత్పన్నమయ్యే ఏడు కిర ణాలల ఏడవ కిర ణం సప్త అనే నామంతో ల కాన్ని ఉద్దీపన చేస్తుంది మిగిలిన ఆర ు కిర ణాలు ఆర ు ఋతువులుగా ఏర ్పడి కాలచక్రాన్ని ముందుకు నడిపిస్తున్నాయని

వేదాలు చెబుతున్నాయి నక్రియాత్మకమైనటువంటి కాలానికి అధినేత సూర ్య భాగవానుడు పాపపుణ్యాలతో నిమిత్తం లేకుండా అందరికీ ప్రత్యక్షంగా దర ్శనమిస్తాడు అంతటి మహోన్నతమైన సూర ్యభగవానుడు అనుగ్రహాన్ని భక్తులు పొందడానికి గొప్ప సుదినం ఈ ర థసప్తమి.

ఈ ర థసప్తమిని సూర ్య జయంతిని వైవాత్స మన్వంతర ం అని

కనపడుతున్నటువంటి కాంతి ఎప్పుడూ కూడా సూర ్యడు ర థం లేకుండా మనకి కనపడదు ఎందుకంటే 365 రోజులు 24 గంటలు ప్రతిక్షణం ర థంల ఉండి తిర ుగుతూనే ఉంటాడు.

సూర ్యని మనం ఎవ్వర ం సూటిగా చూడలేము ఆయన అందించే కిర ణాలను మాత్రం ఆస్వాదిస్తాం కానీ సూర ్యని కన్నా ముందు ఆయన ర థసార థి మనకు దర ్శనమిస్తాడు సూర ్యభగవానుడు ఎర్ర గా ఉండటానికి కార ణం ముందుగా అర ుణుడి కాంతి మనకి కనపడుతుంది ఉర ుములు మెర ుపులు లేనటువంటి ఎర్ర గా ఉండే కాంతి అది అందుకే దీనిని అర ుణోదయం అని చెప్తాం అర ుణోదయము అంటే సూర ్య ర థసార థి నుండి ముందుగా కనపడుతున్నటువంటి కాంతి ఎప్పుడూ కూడా సూర ్యడు ర థం లేకుండా మనకి కనపడదు ఎందుకంటే 365 రోజులు 24 గంటలు ప్రతిక్షణం ర థంల ఉండి తిర ుగుతూనే ఉంటాడు.

ఈ ర థసప్తమి రోజున సూర ్యకిర ణాలు దక్షిణం వైపు నుండి ఉత్తర ముఖానికి మార ుతాయకి ఈ ర థము అని చెప్పటానికి కూడా ఖగోళ శాస్త్ర దిద్భా కూడా నక్షత్రాలు ర థాకార ంల ఏర ్పడతాయి సూర ్యని యొక్క ర థాదార ం ఇలా రావడం వల్ల అప్పటినుండి అన్ని దేవాలయాలు ర థయాత్రలు మొదలైనాయి. దేవాలయాల



కూడా పిలుస్తార ు వైవస్య మానవంతర ం కూడా ఈ రోజే ప్రార ంభమైంది. మనమంతా ఉన్నది వైవచ్చా మన్మంతర ంల ని అంటే సూర ్యపుత్రుడైన టువంటి వైవత్వ మనువు తన పాలన ప్రార ంభించినటువంటి రోజు కనుక దీనిని వైవచ్చం నాన్వాడి ప్రార ంభమైన రోజుగా కూడా జర ుపు కునేవార ు కాలగర ్భంల ఇది కలిసిపోయింది అంటే సూర ్యడు అవతరించిన రోజుగా ఈ ర థసప్తమి గొప్ప వేడుకగా జర ుపుకుంటాయి.

భూ మండలంల ని సమస్త పదార్థాలకు మూలం సజీవ శక్తిదాయకుడు భాస్కర ుడు అందుకే ఆయన ల క బాంధవుడు అయ్యాడు అద్భుతమైన శక్తిగా అందర ూ ప్రశంసించేది ఈ ల క బాంధవున్నే ఎన్నో యుగాల నుంచి అందర ూ జర ుపుకుంటున్న ఆడిచ్చుని కర ుణాకటాక్షాలు అందరికీ ఈ రోజు పుష్కలంగా లభిస్తాయి అటువంటి సౌర శక్తి ముఖ్యంగా

జిల్లేడు రేగు చిక్కుడు చెట్లను పారే నీట్లను పుషనకలంగా ఉంటంది అందుకే ఈ రోజు చేసే పూజ ఎంతో శాస్త్రీయమైనది ఈ రోజు ఆకాశం అంతా ర థాకాలంల ఉంటుంది.

సూర ్యని మనం ఎవ్వర ం సూటిగా చూడలేము ఆయన అందించే కిర ణాలను మాత్రం ఆస్వాదిస్తాం కానీ సూర ్యని కన్నా ముందు ఆయన ర థసార థి మనకు దర ్శనమిస్తాడు సూర ్యభగవానుడు ఎర్ర గా ఉండటానికి కార ణం ముందుగా అర ుణుడి కాంతి మనకి కనపడుతుంది ఉర ుములు మెర ుపులు లేనటువంటి ఎర్ర గా ఉండే కాంతి అది అందుకే దీనిని అర ుణోదయం అని చెప్తాం అర ుణోదయము అంటే సూర ్య ర థసార థి నుండి ముందుగా

చుట్టూ కూడా ర థాన్ని తిప్పుతార ు సూర ్యగతి మార ుతుంది ఈ ప్రపంచానికి కొత్త మార ్పు సంభవించబ తుంది అని చెప్పడానికి గుర ్తుగా చాలాచోట్ల ర థోత్సవాలు కూడా చేస్తార ు.



ఈ ర థసప్తమి రోజున భక్తులు చేసే స్నానం జపతపాదులు ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి ఈ రోజు వేకువ జామునే లేచి తలస్నానం చేయాలి. సూర ్యనికి నమస్కార ం చేసి ఏడు జిల్లేడు ఆకులు 7 రేవుపళ్లు తలపై భుజాల మీద పెట్టుకొని స్నానం ఆచరించాలి. సూర ్యబింబంల ఉండేటువంటి ప్రాణశక్తిని పుచ్చుకొని జిల్లేడు ఆకులు బ్రహ్మాస్థానంల ఉండేటువంటి వేడిని తట్టుకునే శక్తిని ప్రసాదిస్తుంది. రేగుపండు

మనల ని చీడపీడలను తీస్తుంది. ఇలా చేస్తే మనల కొత్త తేజస్సు వస్తుంది. అలాగే సూర ్య మండలంల ని ఇతర దేవతలకు చిక్కుడు, రేగు, గరిక అక్షింతలు చందనం కుంకుమ పూలు కలిపిన జలంతో ఆరోగ్యం ఇవ్వాలి ఇలా చేయడం వల్ల మనకి తేజస్సు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయి పూజ చేయడానికి సూర ్యకిర ణాలు ఎక్కడైతే పడతాయో అంటే మన ఇంటి వెనుక గాని తులసి చెట్టు ముందు కానీ ఇలా సూర ్యకిర ణాలు పడే చోట పూజకి కూర్చోవాలి ఇలా కుదర ని వాళ్ళు ఇంటి ల పల దేవుడి మందిర ం ముందు కూర్చోని చేసుకోవచ్చు అవకాశం ఉంటే ఆవుపేడతో కానీ గోమూత్రంతో కానీ ఆ ప్రదేశంల శుద్ధి చేసుకుని ఒక పీట వేసి పసుపు రాసి కుంకుమ బియ్యపిండితో ముగ్గు వేయాలి ఆస్వాదిస్తూ ర థం ముగ్గు వేయాలి. ఇప్పుడు పీట మీద ప్లేటు పెట్టి ఆ ప్లేటుల ఏడు జిల్లేడు లేదా ఏడు చిక్కుడు ఆకులు గాని పేర్చి ఆకుల మీద చిక్కుడకాయలతో చేసిన ర థాన్ని పెట్టుకోవాలి. ర థంల సూర ్యభగవానుడి ప్రతిభ పెట్టుకోవాలి పక్కన ఒక పొయ్యి పెట్టి ఆవు పిడకలు వేసి వెలిగించి ఆవుపాలతో బెల్లం వేసి కొత్త బియ్యం కూడా వేసి పాయసం చేయాలి సూర ్య భగవానుడికి పళ్ళు ఉండమంటానే అందుకని ఈ పాయసంల డ్రై ఫ్రూట్స్ కానీ పప్పులు కానీ వేయకూడదు ఏ విధమైన విఘ్నాలు కలుగకుండా ఉండటానికి ముందుగా పసుపు గణపతిని చేసి పీట మీద పెట్టి పూలు అక్షతలు పసుపు కుంకుమ వస్త్రం సమర్పించాలి. సూర ్యభగవానికి 7 అనే సంఖ్య ఎంతో ప్రీతికర ం ఈ రోజు సూర ్యడు ఏడు గుర్రాల ఏక చక్ర వాహనుడై మన ఇంటికి వస్తాడని మన పెద్దలు చెబుతార ు అందుకే శ్రద్ధగా పూజ చేయాలి అలాగే సూర ్యడికి ఎర ుపు ర ంగు అంటే ఎంతో ప్రీతికర ం మనం కూడా ఎర ుపు ర ంగు వస్త్రాలు ధరించి పూజ చేసుకుంటే సకల శుభాలు కలుగుతాయి. ఎర ుపు ర ంగు పూలు అంటే కూడా ఎంతో ప్రీతికర ం పసుపు కుంకుమ అక్షతలు చందనం సమర్పించి మందార ం గులాబీ పూలతో పూజించాలి. వాటితో పాటు తెల్ల జిల్లేడు పూలతో పూజచేయాలి సూర ్య సమస్కారాలు చేస్తూ

- పింగళి భాగ్యలక్ష్మి

## మొటిమలు ఇబ్బంది పెడుతున్నాయా?



అందంగా కనిపించాలని ఎవరికి ఉండదు. అయితే కొందరికి మొటిమలు సమస్యగా ఉంటే, మేకప్ వేసుకునేటప్పుడు అది కాస్తా మరింత తీనం వమవుతుంది. అలాకాకుండా ఏం చేయాల చూసేద్దాం.

- జిడ్డు, మొటిమలు ఉండే చర ్మంపై మేకప్ వేసుకునే ముందు.. ప్రైమర్‌ను అప్లై చేయడం మంచిది. ఇది మేకప్‌ను ఎక్కువసేపు ఉంచడమే కాదు తెర ుచుకున్న ర ంధ్రాలను మూసివేస్తుంది.
- మేకప్ వేసుకునేటప్పుడు శుభ్రతను తప్పనిసరిగా పటించాలి. బ్రష్‌ను ఎప్పటికప్పుడు కడగాలి. ఒకర ు వాడిని బ్రష్ మరొకర ు వాడొద్దు. దానిల ఉండే బ్యాక్టీరియా ముఖంపై ఏర ్పడి చర ్మంపై మొటిమలతోపాటు మంట, దద్దుర ్లు వచ్చే ప్రమాదం ఉంది.
- మొటిమలు ముఖంపై ఎర్ర గా, మచ్చలుగా ఉండి చర ్మం ర ంగును పాలిపోయినట్లు చేస్తాయి. వీటిని దాచడానికి, ఫౌండషన్, కన్సీలర్‌లను ఉపయోగించే ముందు నర గీన్ కలర్ కరెక్టర్‌ని ఉపయోగించండి. ఇది మేకప్‌ను కనిపించకుండా చేస్తుంది. అవసర మైన దానికంటే ఎక్కువ ఫౌండేషన్ ముఖంపై ఉండకుండా తేలికైన అనుభూతిని అందిస్తుంది.
- చాలామంది మేకప్ వేసుకున్న తర్వాత దానితోనే నిద్రపోతార ు. అలా చేయడం వల్ల మొటిమలు మరింత తీవ్ర మవుతాయి.

## మన నిర ్ణయాలే మన

మనం తీసుకునే నిర ్ణయాలే మన భవిష్యత్తును నిర ్ణయిస్తాయి. కాబట్టి బంగాం ు భవితవ్యానికి ఈ సూనం తాలు పాటిద్దామా మరి?

- నిద్ర లేచిన వెంటనే వంటింట ్లకి పరిగెత్తొద్దు. ముందు ఇంటిని నడిపే మన ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాల్సిందే. వ్యాయామం, పది నిమిషాలు ప్రకృతిల గడపడం చేస్తే.. శారీర క, మానసికారోగ్యాలు మన సొంతమవ ుతాయి.
- ఇంట ్ల ఎక్కువగా సమయాన్ని గడిపే గది గోడపై ఒక విజన్ బ ర ్డు ఏర్పాటు చేసుకోండి. ఈ ఏడాదిల చూడాలనుకుంటున్న పర్యాటక ప్రాంతాలు, కెరియర్‌ల దాటాల్సి న మైలు రాళ్లు, వ్యక్తిగతంగా సాధించాల్సి న విషయాలు వంటివి దీనిపై రాసేయండి. అది లక్ష్యాలను గుర ్తు చేయడమే కాదు. సాధించాలన్న స్ఫూర్తినీ కలిగిస్తుంది.
- గడిచిన సంవత్సర ంల తీసుకొన్న ఫొటో లన్నింటినీ ఒక డిజిటల్ ఆల్బమ్‌గా ర ూపొందించాలి. గత ఏడాదిల ప్రతి సందర్భానికి సంబంధించిన ఫొటో లన్నింటికీ అందుల స్థానమివ్వాలి. ఇది ఇంటిల్లిపాదికీ జ్ఞాపకంగా నిలుస్తుంది. మనసు బాలేనప్పుడు వాటిని చూస్తే ఆ ఆ మధుర జ్ఞాప కాలన్నీ గుర్తొస్తాయి. మనసూ తేలిక పడుతుంది.
- పెళ్లయ్యి, పిల్లలొచ్చాక మన అభిర ుచులను పక్కన పెట్టేస్తాం. కానీ నేర ్చుకోవడం ఎప్పుడూ మనసును ఉత్సా హంగా ఉంచుతుంది. సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, ఇలా ఏదైనా నచ్చింది కొనసాగించండి.



అప్పుడుప్పుడూ అయినా బంధువులు, స్నేహితులను కలవడం, వారితో సమయాన్ని గడపడం చేయండి. బంధాలను బలపర చుకోవడం ఎలాగన్నది చేతుల ద్వారా పిల్లలకు నేర్పినవార ు అవుతార ు. అలాగే అందరితో కలిసినప్పుడు కలిగే ఆనందం మీల మరింత ఉత్సా హాన్ని నింపుతుంది.

- . సేవకు ప్రత్యేక సమయాన్ని కేటాయించాలి. పేదపిల్లలకు చదువు చెప్పడం, మూడు నాలుగు నెలలకొకసారి పాత దుస్తులను సేకరించి పిల్లలతో ఇప్పించడం, ఆహార పంపిణీ చేయండి. ఇలాంటిపనులతో పిల్లల ్ల సేవాగుణాన్ని పెంచొచ్చు. ▯



## ఎర్ర బియ్యంతో లాభాలు..

మనందరికీ మల్లెపూలను తలపించే తెల్లతెల్లటి అన్నమే ఇష్టం. కానీ ఎప్పుడూ కాకున్నా.. వర్షాకాలంల రెడ్‌రైస్‌తో వండిన అన్నం తినడం శ్రేష్ఠం అంటున్నార ు ఆహార నిపుణులు. అందుకు కార ణమూ ఉంది. మామూలు బియ్యంల కంటే వీటిల పదింతలు యాంటీఆక్సి డెంట్లు ఉంటాయి. కాపర్, ఐర న్, జింక్, సిబిఇ విటమిన్లు విస్తార ంగా ఉన్నాయి. అందువల్ల రెడ్ రైస్ అన్నం తింటే రోగనిరోధక శక్తి పెర ుగుతుంది. వర్షాల వల్ల వచ్చే సాధార ణ అనారోగ్యాలు దరిచేర వు. అంతేకాదు. ఈ అన్నంతో ర క్తపోటు తుగ్గుతుంది. ఎముకలు దృఢంగా ఉంటాయి. ఆర ్థ్రైటిస్ ,ఆస్టియోపొరాసిస్ లాంటి సమసనయలు తలెత్తతవు.

## గ్రీన్ టీ ఇలా చేద్దాం..

టీ ఇష్టపడని వాళ్లు చాలా తక్కువ. అందునా చలికాలంల మళ్లీ మళ్లీ తాగుతాం ు. అయితే మామూలు చాయ్ కంటే గ్రీన్ టీ మరీ మంచిది. దానికి అల్లం లాంటివి జ డించాం ంటే ం ుచికి ం ుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం.

- గ్రీన్ టీల కాస్త దాల్చినచెక్క వేస్తే.. మంచి వాసన, అదనపు ర ుచి వస్తుంది. రోగ నిరోధకశక్తి పెర ుగుతుంది. ర క్తంల చక్కెర స్థాయి క్రమబద్ధం అవుతుంది.
- తాజా అల్లం ముక్కలు లేదా శొంఠిపొడి చాయ్‌ల వేయడం వల్ల ఔషధంలా పనిచేస్తుంది. దీని వల్ల ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి. శ్వాస ఇబ్బందులు తలెత్తవు. వాంతులు, వికార ం లాంటివి తగ్గుతాయి.
- . గ్రీన్ టీల కాస్త పసుపు జ డిస్తే రోగనిరోధక శక్తి మరింత పెర ుగుతుంది. శరీర ంల చేరిన సూక్ష్మక్రిములు నశిస్తాయి.
- లవంగాలతో ఘాటైన ర ుచీ పరిమళాలు జతచేర తాయి. వీటిల ్లని యాంటీఆక్సి డెంట్లు, యాంటీ మైక్రోబియల్ గుణాలు దగ్గు, జలుబు లాంటి సాధార ణ అనారోగ్యా లను దూర ం చేస్తాయి.
- ఇలాచీ పొడి వేస్తే.. ఆ పరిమళం కొత్త ఉత్సా హాన్నిస్తుంది.



ఇమ్యూనిటీ పెర ుగుతుంది.

## భ జనం తర్వాత ఈ తప్పులొద్దు..

మనల చాలామంది భ జనం చేసి తర్వాత కొన్ని తప్పులు చేస్తుంటాం ు. అవన్నీ ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతాయి.

- కొంతమంది భ జనం చేసిన వెంటనే టీ లేదా కాఫీ తాగుతుంటార ు. ఇలా అస్సలు చేయకూడదంటు న్నార ు నిపుణులు. ఎందుకంటే వాటి వల్ల జీర ్ణక్రియకు ఆటంకం కలుగుతుంది.

మరికొంతమందికి భ జనం చేసిన వెంటనే స్నానం చేసే అలవాటు ఉంటుంది. దీని వల్ల జీర ్ణ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. చాలా అవసర ం కానీ భ జనం సమయంల ఎక్కువ నీళ్లు తాగడం మానుకోవాలి. ఇది జీర ్ణ స్రావాలను పలుచన చేయడం వల్ల ఆహార ం జీర ్ణమయ్యేందుకు చాలా సమయం పడుతుంది.



అంతేకాదు, శరీర ంల టాక్సి న్లు విపరీతంగా పెర ుగుతాయి. అందుకే భ జనానికి గంట ముందూ లేదా తిన్నాక గంట తర వాత నీటిని తాగితే మంచిది. కొంత మంది భ జనం సమయంల పండ్లు తింటుంటార ు. ఈ రెండూ జీర ్ణం కాకపోవచ్చు. అందుకే వాటిని దూర ం పెడితే మంచిది.

- ఆఫీసు నుంచి ఆలస్యంగా వచ్చామనో ఏదో ఒక కార ణంతో తిన్నవెంటనే నిద్రపోతుంటార ు. ఇలా చేయడం వల్ల కొవ్వులు నిల్వ అయి బర ువు పెర ుగుతుంటార ు. భ జనం చేసిన తర్వాత కనీసం అర గంట పాటు నడవాలి. ▯

## కిచెన్‌ల పని ఈజీగా అవ్వాలంటే..

ఎంత చేసినా కిచెన్‌ల పని ఓ పట్టాన పూం ్తవదు. అలాగని ఇతం పనులు వదులుకొని ఎక్కువ సమయం వంటగదిల నే ఉండిపోలేం. అయితే కొన్ని చిన్న చిన్న వస్తువులు/ యాక్సె సరీస్‌ని అందుబాటుల ఉంచుకుంటే కిచెన్‌ల పని చకచకా పూం ్తవుతుందంటు న్నాం ు నిపుణులు. తద్వారా సమయమూ ఆదా అవుతుంది. అలాంటి కిచెన్ టూల్సే ఇవి.



- పదార్థాలు అమర్చిన కవర ్లను ప్యాక్ చేయ డానికి లేదా సీల్ చేయ డానికి చాలామంది ర బ్బర ్లను ఉపయోగి స్తుంటార ు. అయితే పెద్ద పెద్ద ప్యాకింగ్‌ల కోసం ఇవి సరిపోకపోవచ్చు. కాబట్టి వాటికి బదులుగా కొన్ని సీలింగ్ క్లిప్స్‌ని హ్యాండీగా ఉంచుకుంటే పని సులువవుతుంది. వీటితో పాటు ప్యాకెట్‌ని పూర్తిగా సీల్ చేయడానికి ఓ 'మానీ బ్యాగ్ సీలర్' కూడా ఉపయోగపడుతుంది.
- కొలతల స్పూన్లు, మిక్సి ంగ్ బౌల్స్‌ని అందుబాటుల ఉంచుకుంటే అవసర మన్నప్పుడు వెంటనే వాడుకోవచ్చు. తద్వారా కొలత సరిగ్గా సరిపోతుంది. తక్కువ పదార్థాల కోసం పెద్ద బౌల్స్‌ని వాడి పని పెంచుకోకుండా జాగ్రత్తపడచ్చు.



- ఉడికించిన కాయగూర లు/పాస్తా నూడుల్స్ వంటివి వడకట్టుకోవడానికి, చింత పండు ర సం నుంచి గుజ్జును వేర ు చేయడానికి.. చిన్ని చిన్న ర ంధ్రాలున్న ఓ జల్లెడ లాంటి బౌల్‌ని అందుబాటుల ఉంచుకుంటే సరి. అయితే అది కూడా ప్లాస్టిక్ కంటే స్టీల్‌ది ఎంచుకోవడం మంచిది.
- చిన్న చిన్న సీసాల దగ్గర ్నుంచి పెద్ద క్యాన్ల దాకా సీల్ చేసిన మూత ఓపెన్ చేయాలంటే కాస్త కష్ట పడాల్సి ందే! అదే ఓ క్యాన్ ఓ వైపర్ చేతికి అనువుగా ఉంచుకున్నార ంటే పని సులువవుతుంది. ప్రస్తుతం అన్నీ ర కాల మూతల్ని తెర వడానికి మల్టీ-ఫంక్షన్ క్యాన్ ఓపెనర ్ల' మార్కెట ్ల అందుబాటుల ఉన్నాయి.
- వాడుతున్న కొద్దీ కిచెన్ కత్తులు పదును కోల ్పతాయి. అలాగని పదే పదే కత్తులు/కత్తెర లు పదును పెట్టే వాళ్ల దగ్గరికి వాటిని తీసుకెళ్లలేం. అదే ఇంట ్లనే ఓ నైఫ్ షార్ప్‌నర్ ఉంటే ఎప్పుడంటే అప్పుడు దాన్ని ఉపయోగించుకోవచ్చు.
- . కాయగూర లు, ఉల్లిపాయలు కట్ చేయడం పెద్ద పని. అదే ఓ వెజిటబుల్ చాప్ ఉంటే ఎంత సన్నగా కావాలనుకుంటే అంత సన్నగా వాటిని తర ుక్కోవచ్చు. అంతేనా.. టొమాట ప్యూరీ వంటివి కూడా ఇదే చాపర్‌ల తయార ుచేసుకోవచ్చు.
- కొన్ని ర కాల పదార్థాలు కలుపుకోవడానికి మిస్క్/బీటర్‌ని ఉపయోగించడం మనకు అలవాటే ! అయితే దీనివల్ల పని సులువే అయినా ఆ పిండి మిశ్రాన్ని వదిలించడం మాత్రం కాస్త కష్టమే అని చెప్పచ్చు. అలాంటప్పుడు దాన్ని ఉపయోగించడానికి



# ఖతార్ ఓపెన్‌నుంచి రఫెల్ నాదల్ ఔట్!



**దోహా:** ఖతార్ ఓపెన్ 2024 టోర్నీనుంచి టెన్నిస్ స్టార్ రఫెల్‌నాదల్ వైదొలిగాడు. తొడకండరాల గాయాలు తిరగబెట్టడంతో స్వదేశంలో చికిత్స తీసుకుంటున్న నాదల్ ఖతార్ ఓపెన్‌నుంచి వైదొలుగుతున్నట్లు వెల్లడించాడు. ఈ స్పెయిన్ టెన్నిస్ బుల్ ఈ ఏడాది జరిగే ప్యారిస్ ఒలింపిక్స్, ఫ్రెంచ్ ఓపెన్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. కార్లోస్ అల్కరాజ్‌తోజరిగే ఎగ్జిబిషన్ మ్యాచ్‌తోనే నాదల్ కోర్టులోకి వస్తాడని అంచనా. ఇండియన్ వెల్స్, కాలిఫోర్నియాలోజరిగే 1000 టోర్నమెంట్‌లోనూ రఫా ఆడే ఛాన్స్ ఉంది. లాస్‌వెగాస్‌లోజరిగే ఎగ్జిబిషన్ మ్యాచ్‌కోసం ప్రాక్టీస్ చేస్తున్నా.

ఆ తర్వాత ఇండియన్ వెల్స్ టోర్నీలోనూ పాల్గొంటా. తన ఫోకస్‌మొత్తం రొలాండ్‌గరోస్ మీదే ఉందని, ప్యారిస్ ఒలింపిక్స్‌లోనూ ఆడతానని అన్నాడు. దోహాలో ఖతార్‌ఓపెన్ ఈనెల 19నుంచి ప్రారంభం అవుతున్నది. కాగా ఈ టోర్నీనుంచి తప్పుకుంటున్నట్లు నాదల్ ప్రకటించడంతో ఫ్యాన్స్‌కు నిరాశకలిగింది.

ఆట



# తొలిరోజు రాణించిన భారత్ బ్యాటర్లు

## ఐదు వికెట్ల నష్టానికి 326 పరుగులతో టీమిండియా

**రాజ్‌కోట్:** ఇంగ్లండ్‌తో సొంతగడ్డపై జరుగుతున్న ఐదు టెస్టులసిరీస్‌లో భాగంగా మూడో టెస్టులో టీమిండియా బ్యాటర్లు రాణించారు. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ కెప్టెన్ రోహిత్‌శర్మ 131, రవీంద్రజడేజా 110 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచారు. డెబ్యూ ప్లేయర్‌సర్ఫరాజ్‌ఖాన్ 66 బంతుల్లో 62 పరుగులతోరాణించారు. దీనితో తొలిరోజు ఆటముగిసే సమయానికి భారత్‌ఐదు వికెట్లనష్టానికి 326 పరుగులుచేసింది. తొలి ఇన్నింగ్స్‌లో మెరుగైన స్థితిలో నిలిచింది. టాస్‌గెలిచిన భారత్ 33 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఈ సిరీస్‌లో పరుగుల వేటలో వెనకబడినరోహిత్‌మూడో టెస్టులో విజృంభించాడు. ఆల్‌రౌండర్‌రవీంద్రజడేజా బ్యాటింగ్ ఆర్డరులో ముందు కొచ్చాడు. ఈ నరకమంలో రోహిత్ జడేజాలు జట్టును ఆదుకున్నారు. నాలుగో వికెట్‌కు 204 పరుగులుజోడించారు. 131వద్ద రోహిత్‌ఔట్ కావడంతో జంట వీడింది. ఈదశలో రవీంద్రజడేజాకు జతకలిసి డెబ్యూప్లేయర్ సరనపరాజ్‌ఖాన్‌ధాటిగాచేసాడు. బజ్‌బాల్ టీమ్‌పై బజ్‌బాల్ తరహాలోనే బ్యాటింగ్‌చేసాడు. వంద స్ట్రైక్‌రేటుతో పరుగులు రాబట్టాడు. రాకరాక వచ్చిన అవకాశం సద్వినియోగంచేసుకుంటూ అర్ధసెంచరీపూరినతచేసాడు. ఈ క్రమంలోసమన్వయలోపంతో 62 పరుగులుచేసిన అనంతరం రనౌట్ అయ్యాడు. ముఖ్యంగా సర్ఫరాజ్‌ఖాన్ ఇంగ్లండ్ బౌలర్లపై ఎదురుదాడిచేసాడు. వన్డే తరహాలోనే పరుగులు సాధించాడు. జడేజాతోకలిసి ఐదో వికెట్‌కు 77పరుగుల భాగస్వామ్యం నిరినమంచాడు. ఈక్రమంలో రోహిత్ తీవ్ర లసహనంతో డగౌట్‌లో తన క్యాప్‌ఇు విసిరికొట్టిన దృశ్యాలువ ఐరల్ అయ్యాయి. రెండో టెస్టులో డబుల్‌సెంచరీచేసిన యశస్విజైస్వాల్ పదిపరుగులేచేసాడు. దూకుడుగానే ఇన్నింగ్స్‌ప్రారంభించినా మార్క్‌వుడ్ పేస్‌కు స్లిప్‌లో దొరికిపోయాడు. తర్వాత వచ్చిన గిల్ వికెట్‌కీపర్‌కు క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. రజత్‌పటీదార్ కూడా ఐదుపరుగులే చేసి క్రీజులో నిలవలేకపోయాడు. టామ్ హార్ట్లీ వేసిన బంతిని అంచనావేయడంలో విఫలం అయి మిడాఫ్‌లో డకౌట్‌అయ్యాడు. కాగా ఈటెస్టుల రవీంద్రజడేజా 3వేల పరుగులుపూరినతచేసాడు. సొంతమైదానంర ఆజ్‌కోట్‌లో జడేజా ఫస్ట్‌క్లాస్‌నరకికెట్‌లో మొత్తం 12 మానయచ్‌ల్లో 1564 పరుగులుచేసాడు. వీటిలో ఆరు సెంచరీలున్నాయి. అరంగేట్రం టెస్టులోనే శరవేగంగా అర్ధశతకం సాధించిన మూడో భారత బ్యాటర్ సర్ఫరాజ్‌ఖాన్. ఆతడు 48 బంతుల్లోనే సాధించాడు. యువరాజ్ హార్ధిక్ పాండ్యాలు ఖాన్‌కుముందున్నారు.

# హ్యారిస్‌రవూఫ్‌పై పీసీబీ వేటు!



**కరాచి:** పాకిస్థాన్ స్టార్‌పేసర్ హ్యారిస్ రవూఫ్‌పై ఆదేశ క్రికెట్‌బోర్డు పీసీబీ కఠిన చర్యలు తీసుకుంది. ఆతని సెంట్రల్ కాంట్రాక్టును రద్దుచేసింది. గత ఏడాది ఆసీస్ పర్యటననుంచి ఉద్దేశపూర్వకంగా తప్పుకోవడంతో ఈచర్యలు తీసుకుంది. ఆసీస్ పర్యటననుంచి చివరినిమిషంలో రవూఫ్ తప్పుకున్నాడు. ఎలాంటి ఫిట్‌నెస్‌సమస్యలు లేకపోయినా ఉద్దేశ్యపూర్వకంగానే ఆసీస్ పర్యటనకు వెళ్లలేదు. ఆ సమయంలో పాకిస్థాన్ క్రికెట్‌బోర్డు మెడికల్‌టీమ్ హ్యారిస్‌రవూఫ్ పూర్తి ఫిట్‌గా ఉన్నట్లు బోర్డుకు నివేదికిచ్చింది. అయితేరవూఫ్ ఇచ్చిన వివరణపై సంతృప్తిచెందని పీసీబి రవూఫ్ కాంట్రాక్టునురద్దుచేయడంతోపాటు జూన్ 30 వరకూ ఎలాంటి విదేశీ టి20 లీగ్స్ ఆడకుండా నిషేధం విధించింది. పాకిస్థాన్ జట్టు తరపున ఆడటమే ఎలాంటి క్రికెటర్‌కయినా గౌరవం. పాకిస్థాన్ టెస్ట్ టీమ్‌నుంచి ఉద్దేశ్యపూర్వకంగా తప్పుకోవడంతోపాటు సరైన వివరణ ఇవ్వకపోవడం సెంట్రల్‌కాంట్రాక్ట నిబంధనలకు విరుద్ధం. ఆసీస్‌రనయటనలో పాకిస్థాన్ దారుణంగా విఫలం అయింది. మూడు టెస్టుల సిరీస్‌లో 0-3తో ఛ్రియిన పాకిస్తాన్ టి20 సిరీస్‌ను 1-4తో కోల్పోయింది. పాకిస్థాన్ టీమ్ డైరెక్టర్‌మాజీనరకికెటర్ మహ్మద్ హాఫీజ్‌ను నియమించింది. ఇన్నాళ్లు డైరెక్టర్‌గా సేవలందించిన మిక్కీ ఆర్థర్ స్థానాన్ని మహ్మద్ హాఫీజ్‌తో భర్తీచేసింది.

# సర్ఫరాజ్‌ఖాన్ అర్ధసెంచరీకి తండ్రి సంబరం!

**రాజ్‌కోట్:** టీమిండియా యువబ్యాటర్ సర్ఫరాజ్‌ఖాన్ కొత్త రికార్డుసాధించాడు. అరంగేట్రమ్యాచ్‌లోనే అత్యంత వేగంగా అర్ధసెంచరీ నమోదుచేసిన తొలి భారత బ్యాటర్‌గా చరిత్రకెక్కాడు. ఇంగ్లండ్‌తోరాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి వచ్చిన సర్ఫరాజ్‌ఖాన్ 48 బంతుల్లోనే అర్ధసెంచరీ సాధించాడు. టెస్టుల్లో భారత్‌తరపున 48 బంతుల్లో పాండ్యా అర్ధసెంచరీసాధించగా ఆతని రికార్డును సర్ఫరాజ్‌ఖాన్‌సమంచేసాడు. టీమ్ హర్ట్లీ బౌలింగ్‌లోసిక్స్‌తోపాటు సింగిల్‌తీసి అర్ధసెంచరీ అందుకున్న సర్ఫరాజ్‌ఖాన్ తన తండ్రివైపుచూస్తూ సంబరాలుచేసుకున్నాడు. మ్యాచ్‌కు సర్ఫరాజ్ తండ్రితోపాటు ఆతని సతీమణి హాజరయింది. సర్ఫరాజ్ అర్ధశతకంతో ఈ ఇద్దరూ ఎగిరి గంతేసారు. భారత ఆటగాళ్లు సైతం స్టాండింగ్ ఒవేషన్ ఇస్తూ సర్ఫరాజ్‌ను అభినందించారు. స్వేచ్ఛగా షాట్లు ఆడిన సర్ఫరాజ్‌ఖాన్‌సెంచరీ దిశగా సాగాడు. రవీంద్రజడేజా తప్పిదం కారణంగా సర్ఫరాజ్‌ఖాన్ రనౌట్ అయ్యాడు. ఆతని శతకంకోసం తన వికెట్‌ను త్యాగంచేసాడు. సర్ఫరాజ్ ఔట్ కావడంపై ఆతడి తండ్రితోపాటు కెప్టెన్ రోహిత్‌శర్మలు తీవ్ర కలవరం వ్యక్తంచేసారు. రోహిత్ అయితే తన క్యాప్‌నునేలకేసి కొట్టాడు.





# ముకేష్, సిరాజ్‌లను రిలీజ్‌చేసిన బిసిసిఐ

**రాజ్‌కోట్:** టీమిండియానుంచి యువ ఫాస్ట్‌బౌలర్‌ముకేశ్‌కుమార్‌ను భారత జట్టునుంచి విడుదలచేస్తున్నట్లు బిసిసిఐ వెల్లడించింది. రాజ్‌కోట్ వేదికగా భారత్ వర్సెస్ ఇంగ్లండ్ మ్యాచ్ టాస్‌పడిన కాసేపటికే ఈనిర్ణయాన్ని ప్రకటించింది. రంజీట్రోఫీలో ఆతడు బెంగాల్ జట్టు తరపున బరిలోకి దిగుతున్నట్లు వెల్లడించింది. అయితే 23నుంచి రాంచీలో జరిగే నాలుగో టెస్టుకు ముకేష్ టీమిండియాతో చేరతాడని వెల్లడించింది. రంజీట్రోఫీలో బెంగాల్ జట్టుకు ఆతడు అందుబాటులో ఉంటాడని తర్వాత జరిగే రాంచీ టెస్టుకు ఆతడు తిరిగి టీమిండియాలోచేరతాడని బిసిసిఐ ట్వీట్‌చేసింది. రెండో టెస్టుపడిన కాసేపటికే మహ్మద్ సిరాజ్‌ను కూడా జట్టునుంచి విడుదలచేస్తున్నట్లు బిసిసిఐ వెల్లడించింది. సిరాజ్ పరంగా పనిభారం తగ్గించి విశ్రాంతి ఇచ్చినట్లు తెలిపింది. కానీ ముకేష్‌కుమార్‌ను రంజీలో పాల్గొనాలని విడుదలచేసింది. వైజాగ్ టెస్టులో ఆడినమ ఉకేష్ ఒక్క వికెట్ తీసాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఏడు ఓవర్లువేసిన ఆతడు 44 పరుగులు ఇచ్చి నిరాశపరిచాడు. కానీ రెండో ఇన్నింగ్స్‌లో ఐదు ఓ వర్లలో 26 పరుగులిచ్చి ఒక వికెట్‌తీసి పర్వాలేదనిపించాడు.

# గుండెపోటుతో పాక్ టెన్నిస్‌స్టార్‌మృతి



**కరాచి:** పాకిస్థాన్ టెన్నిస్ సంచలనం జైనబ్ ఆలీ నఖ్వీ గుండెపోటుతో మృతిచెందింది. ఆమె తన సొంత ఇంట్లోనే మరణించిందని వైదునయలు తెలిపారు. 23 ఏళ్ల జైనబ్ ఇటీవలే ఐటిఎఫ్‌టోర్నమెంట్‌కోసం ఇస్లామాబాద్‌లోన తన ఇంటివద్దనే సిద్ధం అవుతోంది. ప్రాక్టీస్ అనంతరం స్నానంచేయడానికి బాత్‌రూమ్‌కి వెళ్లింది. అక్కడే జైనబ్‌కు ఛాతీలో నొప్పి రావడంతో ఆమె అక్కడికక్కడే కుప్పకూలింది. వెంటనే ఆమెకుటుంబసభ్యులు ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లారు. కానీ అప్పటికే జైనబ్ గుండెపోటుతోమృతిచెందినట్లు వైదునయలు తెలిపారు. దాంతో టెన్నిస్‌లో ఉన్నతశిఖరాలు అధిరోహించాలనుకున్న జైనబ్‌జీవితం విషాదంగా ముగిసిపోయింది. బంధువులు స్నేహితులతోపాటు క్రీడాభిమానులను ఆమె మరణం కలవరపరిచింది. పాక్ టెన్నిస్‌సమాఖ్య తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేసింది. ఇస్లామాబాద్‌లోజరిగే ఐటిఎఫ్ 30 టోర్నమెంట్‌కు జైనబ్‌పేరుపెట్టాలనినిర్ణయించింది. తండ్రినిచూసి పెరిగినజైనబ్ ఆరేళ్ల వయసులోనే రాకెట్‌పట్టింది. హార్ట్‌కోర్టులో ఆడటమంటే ఆమెకు ఎంతో ఇష్టం జూనియర్‌స్థాయిలో జైనబ్ ఎకునకవగా సింగిల్స్‌మాత్రమే ఆడింది. పలు జాతీయ అంతర్జాతీయ టోర్నీల్లో ఆమె పాల్గొంది. ఎటిఎఫ్ అండ్14, సూపర్‌సిరీస్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో గెలిచింది.

# వాణిజ్యం

# మార్చి 2 ఎన్ఎస్ఇలో స్పెషల్ ట్రేడింగ్..

**ముంబై, ఫిబ్రవరి 15:** మారుతున్న కాలానికి అనుగుణంగా స్టాక్ మార్కెట్లలో పెట్టుబడి పెట్టేవారి సంఖ్య యేటా పెరుగుతూ వస్తోంది. అందుకు తగినవిధంగా సెబి సహా ఎక్ఛేంజీలు పలు నిర్ణయాలు తీసుకుంటూ ఉంటాయి. తాజాగా నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ కీలక డెసిషన్ తీసుకుంది. మార్చి 2న ప్రత్యేక లైవ్ ట్రేడింగ్ సెషన్‌ను నిర్వహిస్తున్నట్లు నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ (ఎన్ఎస్ఇ) ప్రకటించింది. మార్కెట్ మౌలిక సదుపాయాలను తనిఖీ చేయడం, బలోపేతం చేయడం లక్ష్యంగా దీనిని చేపడుతున్నట్లు పేర్కొంది. మొదటి ట్రేడింగ్ సెషన్ ఉదయం 9:15 నుంచి 10 గంటల వరకు, రెండవ సెషన్ ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు కొనసాగనున్నట్లు తెలిపింది. 'ఈక్విటీ, ఈక్విటీ డెరివేటివ్స్ సెగ్మెంట్లలో మార్చి 2, 2024 శనివారం నాడు ట్రేడింగ్ జరపబడుతుంది. ప్రైమరీ సైట్ నుంచి డిజాస్టర్ రికవరీ సైట్‌కి ఎక్ఛేంజ్ ఇంట్రాడే స్విచ్ ఓవర్‌తో ప్రత్యేక లైవ్ ట్రేడింగ్ సెషన్‌ను నిర్వహిస్తున్నాం. సభ్యులందరూ దీనిని గమనించవలసిందిగా కోరుతున్నాం' అని ఎన్ఎస్ఇ తన సర్క్యులర్‌లో పేర్కొంది. అన్ని




సెక్యూరిటీలు గరిష్టంగా 5శాతం బ్యాండ్‌ను కలిగి ఉంటాయని ఎక్ఛేంజ్ తెలిపింది. క్లోజ్-ఎండ్ మ్యూచువల్ ఫండ్స్ 5 శాతం ధర బ్యాండ్‌ను కలిగి ఉండగా, అన్ని ఫ్యూచర్స్ కాంట్రాక్టులు 5శాతం రోజువారీ నిర్వహణ పరిధితో పనిచేస్తాయని వెల్లడించింది. ఆ రోజున సెక్యూరిటీలు లేదా ఫ్యూచర్స్ కాంట్రాక్టుల ఫ్లెక్సింగ్ వర్తించదని స్పష్టం చేసింది. జనవరి 20న ఎన్ఎస్ఇ, బిఎస్ఇ ప్రత్యేక ట్రేడింగ్ సెషన్‌ను ప్రకటించాయి. అయితే రెండురోజుల తర్వాత రామ మందిర ప్రతిష్ఠాపన సందర్భంగా జనవరి 22న స్టాక్ ఎక్ఛేంజీలకు సెలవు దినంగా ప్రకటించబడడంతో అది కాస్తా పూర్తి ట్రేడింగ్ సెషన్‌గా మారింది. ఏదైనా ఊహించని సంఘటన ఎదురైతే మార్కెట్ మౌలిక సదుపాయాల సంస్థల సంసిద్ధతను అంచనా వేయడం ఈ సెషన్ ఉద్దేశమని ఎన్ఎస్ఇ తెలిపింది.

# జర్మనీ కంటే దిగజారిన జపాన్ జిడిపి

**టోక్యో, ఫిబ్రవరి 15:** ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో జపాన్ నాలుగో స్థానానికి పడిపోయింది. గురువారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం, ఆ దేశ జిడిపి 2023లో జర్మనీ కంటే తక్కువగా ఉంది. గత యేడాది జపాన్ నామమాత్రపు జిడిపి 4.2 లక్షల కోట్ల డాలర్లుగా నమోదైంది. అదే సమయంలో జర్మనీది 4.4 లక్షల కోట్ల డాలర్లుగా ఉంది. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో జపాన్ వాస్తవిక జిడిపి వృద్ధిలో వార్షిక ప్రాతిపదికన 0.4 శాతం క్షీణత నమోదైంది. త్రైమాసికం వారీగా చూస్తే 0.1శాతం కుంగింది. నామమాత్రపు జిడిపిని ప్రస్తుత ధరల వద్ద, వాస్తవిక జిడిపిని స్థిర ధరల ఆధారంగా లెక్కిస్తారు. దేశంలో వృద్ధుల సంఖ్య పెరగడం, పిల్లల సంఖ్య తగ్గడం వల్ల జపాన్ ఆర్థిక వ్యవస్థ క్రమంగా దాని పోటీతత్వాన్ని, ఉత్పాదకతను ఎలా కోల్పోతుందో తాజా గణాంకాలు సూచిస్తున్నాయని విశ్లేషకులు తెలిపారు. 2010లో జపాన్ తన రెండో స్థానాన్ని చైనాకు సమర్పించుకుంది. జపాన్, జర్మనీ రెండూ గణనీయమైన ఉత్పాదకతతో బలమైన చిన్న,మధ్యతరహా వ్యాపారాల ద్వారా



తమ ఆర్థిక వ్యవస్థలను నిర్మించుకున్నాయి. యూరో, ద్రవ్యోల్బణం నేపథ్యంలో జపాన్‌తో పోలిస్తే జర్మనీ పటిష్ట ఆర్థిక పునాదులను వేసుకుంది. బలహీనమైన 'యెన్' కూడా టోక్యోకు ప్రతికూలంగా మారింది. బలహీనపడుతున్న ఆ దేశ స్థితిని, ప్రపంచంలో కోల్పోతున్న ఉనికిని తాజా గణాంకాలు తెలియచేస్తున్నాయని టోక్యో విశ్వవిద్యాలయ అర్థశాస్త్ర ప్రొఫెసర్ టెత్సుజీ ఒకజాకీ అన్నారు. ఇటీవలి వరకు తమ దేశ వాహన తయారీ రంగం శక్తిమంతంగా ఉండేదన్నారు. విద్యుత్తు వాహనాల రాకతో అదీ ప్రశ్నార్థకంగామారిందన్నారు. వర్ధమాన, అభివృద్ధి చెందిన దేశాల మధ్య అంతరం తగ్గుతోందని ఒకజాకీ అభిప్రాయపడ్డారు. కొన్నేళ్లలో జిడిపి పరంగా జపాన్‌ను భారత్ దాటేయడం నిశ్చయమన్నారు. దేశ శ్రామిక శక్తి కొరతను అధిగమించడానికి వలస విధానం ఒక మార్గమని సూచించారు. కానీ తమ దేశం మాత్రం విదేశీ కార్మికులను అనుమతించడం లేదన్నారు. దీంతో వైవిధ్యంలేని, వివక్షాపూరిత దేశంగా విమర్శలు ఎదుర్కొంటోందని తెలిపారు. రోబోలను పెద్దఎత్తున రంగంలోకి దించడం మరో మార్గమన్నారు. కానీ ఇప్పటి వరకు ఆ దిశగా చేసిన ప్రయత్నాలు సంపూర్ణ ఫలితాలివ్వలేదని వివరించారు.

# పేటిఎంపై ఇడి దర్యాప్తు షురూ!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** పేటిఎంకు చెందిన పలువురు సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గురువారం విచారించినట్లు తెలిసింది. ఆర్‌బిఐ ఆంక్షల నేపథ్యంలో వారి నుంచి కొన్ని పత్రాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న అధికారి ఒకరు వెల్లడించారు. ఇటీవలి ఆర్‌బిఐ ఆంక్షల నేపథ్యంలో కంపెనీపై విచారణ ప్రారంభించాలా, వద్దా అనే అంశాన్ని ఈ పత్రాలను పరిశీలించి ఇడి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఫెమా చట్టంలోని నిబంధనలను ఏమైనా ఉల్లంఘించారేమో అని ఆరా తీస్తున్నట్లు చెప్పారు. ప్రశ్నిస్తున్న సమయంలోనే పేటిఎం అధికారుల నుంచి కొన్ని పత్రాలను తీసుకున్న ఇడి, మరికొంత సమాచారాన్ని అడిగినట్లు సదరు వర్గాలు వెల్లడించాయి. ఇప్పటి వరకైతే ఎలాంటి అవకతవకలను గుర్తించలేదని తెలిపారు. ఒకవేళ ఏమైనా కనుగొంటే మాత్రం వెంటనే కేసు నమోదు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. మరోవైపు ఆంక్షలకు సంబంధించిన నివేదికను ఇవ్వాల్సిందిగా ఆర్‌బిఐని ఇడి, ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ గత వారం కోరిన విషయం విదితమే. పేటిఎం పేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్‌పై ఆర్‌బిఐ ఆంక్షలు విధించిన విషయం విదితమే. 2024 ఫిబ్రవరి 29 నుంచి డిపాజిట్లను స్వీకరించొద్దని ఆదేశించింది. వినియోగదార్ల ఖాతాలు, ప్రీ పెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్‌లు, వాలెట్‌లు, ఫాస్ట్‌ట్యాగ్‌లు, నేషనల్





కామన్ మొబిలిటీ కార్డులు తదితరాల్లో క్రెడిట్ లావాదేవీలు లేదా టాప్‌అప్‌లు కూడా చేయొద్దని తెలిపింది.

# 4వేల మందికి సిస్కో ఝలక్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:** టెక్ సంస్థల్లో ఉద్యోగ కోతలు కొనసాగుతున్నాయి. గతేడాది మాంద్యం భయాలతో వేలాది మంది ఉద్యోగులను తొలగించిన ఆయా సంస్థలు, ఇప్పుడు ఏఐని అందిపుచ్చుకునే క్రమంలో ఉద్వాసనలు మొదలుపెట్టాయి. కొత్త యేడాదిలో ఇప్పటికే అనేక కంపెనీలు లేఆఫ్‌లు ప్రకటించాయి. ఈ జాబితాలో అమెరికాకు చెందిన ప్రముఖ నెట్‌వర్కింగ్ సంస్థ సిస్కో సిస్టమ్స్ కూడా చేరింది. కంప్యూటర్ నెట్‌వర్కింగ్ ఎక్విప్‌మెంట్‌లను తయారుచేసే ఈ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 4వేల మందిని తొలగించాలని నిర్ణయించింది. 2023 నాటికి సిస్కోలో 85వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇందులో 5శాతం ఉద్యోగులను తొలగించాలని కంపెనీ తాజాగా నిర్ణయించింది. టెల్కో, కేబుల్ సర్వీస్ ప్రొవైడర్ల నుంచి ఆశించిన స్థాయి డిమాండ్ లేకపోవడంతో కంపెనీ ఈ నిర్ణయం తీసుకుంది. మరోవైపు వార్షిక ఆదాయ వృద్ధి అంచనాలను గతంలో 53.8-55 బిలియన్ డాలర్ల నుంచి 51.5-52.5 బిలియన్ డాలర్లకు తగ్గించింది. దీంతో వ్యయ నియంత్రణ చర్యలు మొదలుపెట్టింది. ఓ వైపు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై దృష్టిసారించిన ఈ కంపెనీ, ఎన్‌విడియాతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ క్రమంలో ఉదోగుల సంఖ్యను తగ్గించుకోవాలని కంపెనీ నిర్ణయానికి రావడం విశేషం.

# మూడోరోజూ లాభాలే..


**ముంబై, ఫిబ్రవరి 15:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం కూడా లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 72,061.47 పాయింట్ల లాభాల్లో ప్రారంభమై, చివరికి 227.55 పాయింట్లు పెరిగి 72,050.38 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 70.70 పాయింట్లు పెరిగి 21,910.75 పాయింట్ల వద్ద నిలిచింది. మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.



యాక్సిస్ బ్యాంకు, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.04గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 81.24 వద్ద కొనసాగింది. ఔన్సు బంగారం ధర 2007.90 వద్ద ట్రేడవుతోంది. పేటిఎం షేర్లలో అమ్మకాలు కొనసాగాయి. గురువారం కూడా కంపెనీ షేర్లు మరో 5శాతం క్షీణించి 325.05 రూపాయల వద్ద నిలిచింది.

# ఉద్యోగులకు షాకిచ్చిన హెచ్‌సిఎల్..

**ముంబై, ఫిబ్రవరి 15:** సాఫ్ట్‌వేర్ సేవల సంస్థ హెచ్‌సిఎల్‌టెక్ ఉద్యోగులను వారానికి మూడు రోజులు కార్యాలయానికి రిపోర్టు చేయాలని స్పష్టం చేసింది. ఒకవేళ ఆఫీస్‌కు వెళ్లకుంటే ఫిబ్రవరి 19 నుంచి క్రమశిక్షణా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఇప్పటికే టిసిఎస్, ఇన్ఫోసిస్ కూడా తన ఉద్యోగులను కార్యాలయాలకు రావాలని ఆదేశించింది. ఇప్పుడు ఈ జాబితాలో భారతదేశంలోని మూడవ అతిపెద్ద ఐటి కంపెనీ హెచ్‌సిఎల్ టెక్ చేరింది. వారానికి మూడు రోజులు ఆఫీసు నుంచి పని చేయాలని ఆదేశించింది. 'అందరు డిఎఫ్ఎస్ ఉద్యోగులు, వారి బ్యాండ్‌తో సంబంధం లేకుండా వారానికి కనీసం మూడు రోజులు వారు పనిచేస్తున్న హెచ్‌సిఎల్ టెక్ కార్యాలయాలకు వెళ్లి పని చేయాల్సి ఉంటుంది' హెచ్‌సిఎల్‌టెక్ వికాస్ శర్మ, గ్లోబల్ హెడ్-పీపుల్ ఫంక్షన్ డిఎఫ్ఎస్ ఫిబ్రవరి 14 నాటి ఇ-మెయిల్‌లో చెప్పినట్లు తెలుస్తోంది. కంపెనీ హైబ్రిడ్ వర్క్ మోడల్‌ను అనుసరిస్తుందన్నారు. ఇందులో ఉద్యోగులు వారంలో మూడురోజులు ఆఫీసునుంచి పనిచేయాల్సి ఉంటుందని హెచ్‌సిఎల్ టెక్ ప్రతినిధి తెలిపారు. 'హెచ్‌ఆర్ సమావేశాలలో ఉద్యోగులు వారానికి మూడు రోజులు ఆఫీసుకు రిపోర్ట్‌చేయకపోతే జీతం




లేకుండా సెలవు ఇస్తామని మేనేజ్‌మెంట్ హెచ్చరిస్తోంది' తెలిపారు. ఉత్పాకదకతను నిశితంగా పరిశీలిస్తున్నామని, కనీసం ఎనిమిది గంటల ల్యాప్‌టాప్ యాక్టివిటీని నిర్వహించాలని ఉద్యోగులను కోరినట్లు తెలుస్తోంది. హెచ్‌సిఎల్‌టెక్ సీనియర్ మేనేజర్లు, నాయకత్వ బృందం ఇప్పటికే హైబ్రిట్ మోడ్‌కు మారిందని, వారానికి కనీసం మూడు రోజులుకార్యాలయానికి వస్తున్నారని మెయిల్‌లో వివరించారు.

## వాణిజ్యలోటు 17.49 బిలియన్ డాలర్లు

**ముంబై, ఫిబ్రవరి 15:** వాణిజ్య ఎగుమతులు, దిగుమతుల్లో తేడాలను పరిశీలించిన కేంద్ర వాణిజ్యశాఖ జనవరి నెల వాణిజ్యలోటు 17.49 బిలియన్ డాలర్లుగా ప్రకటించింది. ఏప్రిల్ జనవరి మధ్య కాలంలో ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఎగుమతులు 4.89శాతం దిగజారి 353.92 బిలియన్ డాలర్లకు చేరాయి. దిగుమతులు కూడా 6.71శాతం క్షీణించి 561.12 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. వాణిజ్యశాఖ కార్యదర్శి సునీల్ బర్త్‌వాల్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో నెలకొన్న అనిశ్చితి పరిస్థితులవల్లనే కొంతమేర ఎగుమతి దిగుమతుల్లో హెచ్చుతగ్గులున్నాయని, అయినాకూడా సానుకూలమైన వృద్ధిని సాధించామని చెప్పారు. జనవరిలో ఎగుమతులపరంగా చూస్తే ఒక్కనెలలోనే 3.12శాతంపెరిగి 36.92 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అలాగే దిగుమతులు కూడా జనవరి నెలలో 3శాతం క్షీణించి 54.41 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు వెల్లడి అయింది. ఎర్ర సముద్రం సంక్షోభం, పైరేట్ల దాడులు, అగ్రరాజ్యాల్లో ఆర్థిక సంక్షోభం, వివిధ ఉత్పత్తుల్లో ధరలు పడిపోవడం కూడా ఇందుకు కారణం అయింది. ఎగ్జిమ్ బ్యాంకు, ఇసిజిసి సంస్థలు తమతమ బీమా రేట్లను పెంచవద్దని, ప్రీమియమ్‌లు కూడా పెంచవద్దని సూచించి నట్లు సునీల్ తెలిపారు. ఎర్రసముద్రం సంక్షోభం ఎగుమతిదారులపై ఉండకూడదనే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## హెచ్‌డిఎఫ్‌సిలో వాటాలు పెంచిన ఫండ్స్!

**ముంబై, ఫిబ్రవరి 15:** హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో ఫండ్స్ సంస్థలు పెట్టుబడులు పెంచాయి. మొత్తం 13,850 కోట్ల విలువైన వాటాలను కొనుగోలు చేసాయి. డిసెంబరు త్రైమాసికంలో సుమారు 1.53 కోట్ల షేర్లను విక్రయించిన తర్వాత ఈ నిధులతో జనవరిలో 8.83 కోట్ల హెచ్‌డిఎఫ్‌సీ మ్యూచువల్ ఫండ్ 16.2 కోట్ల షేర్లు అంటే 23,686కోట్లు, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్‌ఫండ్ 13.69 కోట్ల షేర్లతో 19,990 కోట్లతో తర్వాత స్థానాల్లో ఉన్నాయి. ఇతర ప్రధాన హోల్డర్లలో యుటిఐ మ్యూచువల్‌ఫండ్ నిప్పన్ ఇండియా మ్యూచువల్ ఫండ్, కోటక్ మహీంద్ర మ్యూచువల్‌ఫండ్, మిరే అసెట్ మ్యూచువల్‌ఫండ్ సంస్థలు పెట్టుబడులు పెట్టాయి. జనవరి 2024 నాటికి మ్యూచువల్ ఫండ్స్ దాదాపు 136.26కోట్ల హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్లుకలిగి ఉన్నాయి. ఇది డిసెంబరు 2023లో 127.44 కోట్లుగా ఉండేది. ఈ కాలంలో ఈషేర్ల విలువ రూ.218 లక్షల కోట్ల నుంచి 1.99 లక్షల కోట్లకు తగ్గిందని ప్రైమ్‌డే బేస్ డేటా వెల్లడించింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.